



ఆంధ్ర సచిత్ర వారపత్రిక
40 పైసలు




తీపి అయిన మిల్క్‌మెయిడ్ గడ్డ పాలు మీ చంటిపాపకు ఎంతో మంచివి. ప్రత్యేకంగా యివి చంటిపాపకు మొదటి 3 నెలలూ అత్యుత్తమ మయినవి. మిల్క్‌మెయిడ్ శుద్ధ మయినవి, తేలికగా జీర్ణమయేవి, ఎంతో పోషకవంతమయినవి. ఇవి వుండలు కట్టకుండా ఒకేమాదిరిగా వుంటాయి. శుద్ధి చేయబడిన పంచదారతో తీపి చేయబడిన మిల్క్‌మెయిడ్ మీ పాపకు తప్పకుండా నచ్చును. పాపకే కాకుండా, మీ కుటుంబములో అందరికీ మిల్క్‌మేయిడ్ నచ్చుతుంది. ఈ రోజే 2 డబ్బాలు కొనండి! వీటిని మీరు ఎన్నో విధములలో వాడవచ్చును. మిల్క్‌మెయిడ్ అంటే శుద్ధమయిన, తాజా అయిన మరియు రుచి అయిన పాలు!

NPM-7400



తీపి వస్తువులను చేయుటకు చాల బాగుంటాయి



పండ్లతోను, 'పుడ్డింగ్' తోను తినుటకు దివ్యంగా వుంటాయి



కాఫీ, టీలకు మంచి రుచినిస్తాయి

ఇప్పుడు
విరివిగా
లభిస్తున్నాయి

తీపి అయిన మిల్క్‌మెయిడ్ గడ్డ పాలు

—ఇవి ఉత్కృష్టమైనవని మీకు తెలియును — ఎందు చేతనంటే ఇవి నెస్లే వారి తయారు!


తప్పక చూడండి!
SVS
యస్.వి.యస్.ఫిలిమ్స్
కలిసొచ్చిన అదృష్టం
నిర్మాత: యం.జగన్నాథరావు
దర్శకత్వం: కె.విశ్వనాథ్
ఆంధ్ర: జ్యోతి పిక్చర్స్
నైజాం: ఉషా ఫిలిమ్స్
సీడెడ్: నవభారత్ ఫిలిమ్స్
మైసూర్: శివశంకర ఫిలిమ్స్

తెలుగు సాహితి

గతంలో చెప్పినట్లు పేరులోనే పేమి పెన్నిధి గలదని ఉద్దేశంతో పేరు పెట్టుకోకుండా గత ఆరేళ్ళ పాటుగా 22 సాహిత్య సమావేశాలను రాజధానీ నగరంలో సాహితీప్రియులు నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో సాహిత్యాభిమానులు ఈ సమావేశాలకు హాజరు అవుతూ, తమ రచనలను విని పిస్తూ, శ్రోతల విమర్శలకు చిడిముడిపాటు లేకుండా ఆనందంగా స్వీకరించే సత్సంప్రదాయాని నెలకొల్పి నారు. ఇంత పెద్ద సంస్థకు పేరు లేకపోవడం బాగా లేదని, 21—7—68 వ తేదీ ఆదివారం నాడు జరిగిన 23 వ సమావేశంలో "తెలుగు సాహితి" అని నామకరణం చేసి, రిజిస్టరు చేసుకున్నారు. శ్రీ డి. సంజీవయ్యగారిని అధ్యక్షులు గానూ, ప్రొఫెసరు గంటి జోగి సోమయాజులు గారిని ఉపాధ్యక్షులుగానూ, డాక్టర్ మహీధర నళిని మోహన్ గారిని కార్యదర్శిగానూ, శ్రీ క్రొవ్విడి లక్ష్మన్నగారిని సహ కార్యదర్శిగానూ, శ్రీ వేమూరి ఆంజనేయ శర్మగారిని కోశాధికారిగానూ ఎన్ను కున్నారు.

సుప్రసిద్ధ రచయిత శ్రీ జలసూత్రం రుక్మిణీ నాథశాస్త్రిగారి అకాల మరణానికి సంతాప సూచకంగా ఒక నిమిషం మౌనం వహించారు.

ప్రొఫెసర్ సోమయాజులుగారు, శ్రీ మున్ని

ఉత్తరాలు

మిల్లి రామకృష్ణారావుగారూ తమ కవితలనూ, శ్రీ రెండ్ల వెంకటరెడ్డిగారు 'రాయల వర్ణనా వైచిత్ర్యం' అనే వ్యాసాన్ని చదివేను.

వక్కాని కాకపిరి సాహిత్య సభలను జరుపుకొనా అని కోర్తులుంచారు.

మహీధర నళినీమోహన్ (న్యూఢిల్లీ).

సినిమా

మీరు సచిత్ర వారపత్రికలో ప్రకటిస్తున్న "నాకు తెలుసు" సినిమా నటీనటుల గూర్చి వ్రాస్తూ యున్నారు. అందులో నటుడు భోజనము 6 గంటలకే తింటాడని, ఇంకొకటికి చేపల కూరలంటే ఇష్టమని, ఇంకొకరికి చల్లని నీళ్లలో స్నానము చేయుటను సరదా అని వ్రాస్తూ యున్నారు. అది సాధారణ విషయములు. ఇందులో చెప్పుకోదగ్గ గొప్పతనము లేదు. ఇందులో ఇంకొకరు సెయిని విషయాలు ఉంటే తెలియు పరిచితే సంతో షిస్తాము.

మాధవరావు, (జగిత్యాల్).

* * *

2—8—68 వ తేదీ సంచికలో కొత్త శీర్షిక పాతబొమ్మలు— కొత్త కబుర్లు—ప్రవేశపెట్టినందుకు—చాలా సంతోషము.

జి. రూపవతిదేవి, (ఆలూరు).

* * *

మీరు సినిమా శీర్షికలో క్రొత్తగా ప్రవేశ పెట్టిన "పాతబొమ్మలు— కొత్త కబుర్లు" నాకు అమితంగా నచ్చింది. పాత చిత్రాల్లోని విశేషాలు తెలుసుకోవాలనే నాబోటివారికి ఈ శీర్షిక ఎంతయినా నచ్చుతుంది. ఈ శీర్షిక ప్రవేశపెట్టినందుకు మీకు నా ధన్యవాదాలు.

యస్. వి. సుబ్బయ్య, (హైదరాబాదు).

* * *

ఈ వారం (2—8—68) సంచికలో కొత్త శీర్షిక "పాతబొమ్మలు— కొత్త కబుర్లు" చాలా బాగున్నది. ఈ శీర్షిక యిలాగే కొంతకాలం నడ వాలని నా కోరిక—

వి. వి. ఆర్. అన్నపూర్ణ, (గుంటకల్).

ఒకవారం విపరీతం

దుర్గా బెనర్జీ అనే విమాన చోదకురాలి గురించి — 'ఒకవారం విపరీతం'లో వేయడంలో ఉద్దేశ మేమిటి?

మహిళ విమానం నడపడం విపరీతమా? 'ఒక వారం విశేషం' అన్న వేరొక శీర్షిక ఏర్పాటు చేస్తే బాగుంటుందేమో—అలాంటివాటికి!

పాలగుమ్మి సుబ్బులక్ష్మి, (కర్నూల్).

తెలుగు లిపిలో మార్పులు

డా. మహీధర నళినీ మోహన్‌గారు రాసిన వ్యాసం చదివిన తర్వాత ఈ కింది సూచనలు చేస్తున్నాను:

1. అచ్చుదీర్ఘాలకి ఇప్పుడు a, e, i, o, u, అక్షరాల మీద చిన్న అడ్డగీతలు వేసి రాసే అలవాటు కొందరికి ఉంది.

2. డా. సునీతికుమార్ చటర్జీగారు దీర్ఘం సూచించటానికి వీటి తర్వాత సెమికోలన్ వెయ్య వచ్చునన్నారు.

3. కొన్ని రకాల శబ్దాలని a e మొదలయిన గుర్తులతో సూచించవచ్చు.

4. ప్రభుత్వంవారు స్థాపించిన ఒక వార్తా సంస్థవారు ఆ, ఈ, ఊ లని aa, ee, oo లతో సూచించ తలచారని వినికిడి.

5. తెలుగుని టెలిప్రింటర్ల మీద కొట్టే వారు చలామంది దీర్ఘాన్ని a తో సూచిస్తున్నారు. ఉదాహరణకి 'ఏ' ని ea లతో సూచిస్తున్నారు.

6. ఇక హల్లులని చాలా తేలికగా సూచించ వచ్చు. ఉదాహరణకి క: ka, ఖ: kha వగయిరా. 'చ' ని మాత్రం ... గా రాసే అలవాటు చాలా మందికి ఉంది. 'శ'ని s కింద చుక్కతో సూచి స్తున్నారు. 'ట' 'డ' లకి t, d ల కింద చుక్కలతో.)

7. వీటన్నిటి విషయమై పేరుపొందిన గ్రంథ కర్తలు, ప్రకాశకులు ఏ ఇబ్బందీ లేకుండా కొన్ని పద్ధతులని అనుసరిస్తున్నారు. (భవన్స్, ఆక్స్ ఫర్డ్ యూనివర్శిటీ, లాంగ్‌మన్స్, అల్లెన్ ఎండ్ అన్విన్ మొదలయిన సంస్థలవారు) జర్మన్‌ని రోమన్ లిపిలో రాసినప్పుడు కొన్ని చుక్కలు, ఫ్రెంచికి కొన్ని గుర్తులు వాడుతున్నారు. కాబట్టి వీటికోసం తయారుచేసే టైప్‌రైటర్‌లు ఏవయినా తెలుగు, సంస్కృతం మొదలైన వాటికి సరిపో తాయి. పెద్ద మార్పులు, సంస్కరణలు అనవ సరం

అదీకాక, తెలుగు లిపిని కొద్దిగా మార్చి వాడటం మంచిది. కన్నడం లిపి వత్తులు మొదలైన వాటి విషయంలో తెలుగుకన్న సౌకర్యంగా ఉందని నా అభిప్రాయం— అయితే, అక్షరాలలోని వంక రలు ఎక్కువ! అచ్చు పోతలు, ముద్రణలో ఇవి విరిగిపోవటం అందరం చూస్తూనే ఉన్నాము.

ఏది ఏలా ఉన్నా భారతదేశపు అధికార భాష సమస్య తేలేవరకూ పెద్ద మార్పులు తీసుకురావటం మంచిది కాదని నా నమ్మకం. తీసుకు రావాలని ప్రయత్నించేవారు వెగ్గరని కూడా నా నమ్మకం.

ఎస్. కమలాకరరావు, (మద్రాసు).

ప్రొఫెసర్లు

మీరు తే 2—8—68 దీ, వారపత్రికలో ప్రచురించిన "ప్రొఫెసర్ల కోపతాపాలకు గురి అవుతూ.." అన్న వ్యాసము యం. సత్యవతిగారు చక్కగా వ్రాసారు. ఈ చదువుకొన్న, సంస్కార మున్న వారివలె వెలామణి అవుతున్న ప్రొఫెసర్ల


సబ్బులన్నియు శుభ్రపరచును కాని...
...నిష్కళంకమైన చర్మసౌందర్యం నిమిత్తం
జి-11తో గూడియున్న సింథాల్
మీకు కావలెను.
సింథాల్ యందు గల జి-11 (హెక్సాక్లోరోఫిన్) చర్మ రోగములు గలిగించే హానికరమైన క్రిములను చంపుతుంది. ఆహ్లాదకరంగా పరిమళ మొనర్చబడినటువంటి జి-11 తోగూడియున్న సింథాల్ మీ చర్మమును మృదువుగాను, ప్రకాశమానంగాను వుంచుతుంది.
ద్విగుణ చర్యగల సింథాల్ సబ్బు క్రిమినిరోధకం మరియు శరీర దుర్గంధ నిర్మూలనం కూడ!
Godrej
CINTHOL

వారి ద్వారా కోపాలు, వారి విద్యార్థి దశలో పొందిన కష్టనష్టాలను ప్రస్తుతము తమ వద్ద చదువు తున్న వారిపై చూపుదురేమో! ఇది అరికట్ట డానికి ఏ మార్గము లేదు అనిపిస్తుంది. ఈ విషయ ములో కొంతమంది విద్యార్థుల అభిప్రాయాలను వారి యొక్క అనుభవాలను ప్రచురించిన బాగుండు ననిపిస్తుంది. కాని అవి వారు విద్యార్థి దశలో మాత్రము వ్రాయలేరు. సత్యవతిగారు తెల్పినట్లు పరిష్కారమున్న చల్లని చేతులెన్నో ఉన్నాయి. కాని ఆ చల్లని చేతులు ఏమియు చేయలేకపోతు న్నాయి. చేయగలిగినదంతా ఒక్కటే మనలాగి సానుభూతి తెల్పడమే బాహాటంగా కాదులెండి.

పి. ఎ. ప్రసాదరావు, విశాఖపట్నం

* * *

యం. సత్యవతిగారి "ప్రొఫెసర్ల కోపతాపాలకు గురి అవుతూ" అన్న వ్యాసం చదివేను. అందులో వ్రాసినట్లుగా ఎగ్జామినరుగా వచ్చిన ప్రొఫెసర్లు అంత కఠినంగా ఉండరేమో అనిపిస్తుంది. 'ఎగ్జా మినర్సు' విద్యార్థికి సబ్జెక్టు వచ్చిందో లేదో తెలుసు కుంటారు తప్ప మిగతా వ్యక్తిగత విషయాలు పట్టించుకోరు. ప్రొఫెసరు వేసిన ప్రశ్న విద్యార్థి సరిగా అవగాహన చేసికొనక సరియైన సమా ధానము చెప్పలేకపోయినా కూడా ఏలాగైనా వారికి ఆ ప్రశ్న అర్థమయేలా చెప్పి వారిచేత ఆ జవాబు రాబట్టాలని ప్రయత్నం చేస్తారు. సత్యవతిగారు వ్రాసినట్లు ప్రొఫెసరును చూడగానే భయపడే విద్యార్థులకు వాళ్ళను 'కన్‌ఫ్యూజ్' చేయకుండా ముందు చిన్న చిన్న ప్రశ్నలు వేసి తరువాత లోతుగా సబ్జెక్టులో అడుగుతారు. అంతేకాని ఒక పాయింటు చెప్పలేకపోయినంత మాత్రాన ఫెయిలు చేసేయరు.

అదీకాక 'మెడిసన్'లో చేరిన విద్యార్థులకు కాలిగోరు దగ్గర నుంచి, తలవెంట్రుక వరకు పుస్తకంలో ఒకటవ పేజీ మొదలు చిట్టచివరి పేజీ వరకు అన్ని విషయాలు తెలిసి వుండవలసినదే. ఎందుచేత అంటే వాళ్ళు చదివేది ప్రొఫెసర్ల కోసం కాదు గదా! మన భవిష్యత్తు కోసమే మనం బాగా చదవాలి. సాధారణంగా మెడిసన్ లో చేరిన వాళ్ళు ప్రొఫెసరుగారి మీద అలిగి పారిపోరు. ఎందుకంటే అందులో చేరడమంటే ఎంత కష్టమో అందరికీ తెలుసు. అటువంటిది వచ్చిన అవకాశమును ఎవరూ జార విడుచుకోరు.

సత్యవతిగారు వ్రాసినట్లు ప్రొఫెసర్లు వ్యక్తి గత విషయాల మీద ఆధారపడి విద్యార్థులను ఫెయిలు చేయడం చాలా అరుదు. ఎందుకంటే నా స్వానుభవం మీద చెప్పగలుగుతున్నాను గాబట్టి.

డాక్టరు ఎం. రామమూర్తి, విజయవాడ

* * *

గతవారం యం. సత్యవతి గారు వ్రాసిన అభి ప్రాయాలను చదివిన తర్వాత ఇది వ్రాయాలని పించింది. ప్రొఫెసర్లు కక్షలలో పగబట్టి వైద్య విద్యార్థుల్ని పరీక్షల్లో ఫెయిలు చేస్తున్నారని తవయ్యాక ఆలోచించారు. ఇది సమంజసం కాదు,

ఉత్తరాలు

ఏ ఒక్కరో చేసిన తప్పును తీసుకుని సామాన్యంగా ఇదే జరుగుతుందని వ్రాయడం పొరపాటు.

ఫెయిలయిన విద్యార్థుల్ని, చదవడానికి ఓపిక లేక పరీక్ష వదిలిన విద్యార్థుల్ని కొన్ని ప్రశ్నలడిగి వాటి జవాబుల ఆధారంతో ఎగ్జామినర్స్‌పై ఆరోపిస్తూ పత్రికా ముఖంగా వ్రాశారు. ఇదే విషయం గురించి కనీసం ఒక వందమంది వైద్య విద్యార్థులతో గాని, డాక్టర్లతోగాని ఇంటర్వ్యూ జరిపిన తర్వాత సత్యవతిగారు తమ అభిప్రాయాల్ని వ్రాస్తే మెచ్చుకో తగినట్టుగా ఉండేది.

యూనివర్శిటీ వైద్య పరీక్షా విధానాల్లో ఈ మధ్య జరిగిన మార్పులు సత్యవతిగార్కి తెలియ వనుకుంటాను. ప్రతి సబ్జెక్టుకు నాలుగు నుండి ఆరు వరకు ఎగ్జామినర్స్ ఉండి ప్రతి విద్యార్థినీ థియరీలో, ప్రాక్టికల్స్ ఇంకా ఓరల్స్ (సత్యవతి గారు ఇంటర్వ్యూ అన్నారే—అది) లో పరీక్షిస్తారు. అందుకని ఒక మెడికల్ స్టూడెంట్ పరీక్ష పాసవ డానికి గాని, ఫెయిలవడానికి గాని అందరూ బాధ్యులే. వీరిలో ఏ ఒక్కరు విద్యార్థి మీద పగ (సత్యవతి గారి భాషలో) పట్టినా దానికంత ప్రాముఖ్యత ఉంటుందనుకోను.

ఇక సత్యవతిగారు ప్రాక్టికల్స్‌లో విద్యార్థుల పొరపాట్లను ప్రొఫెసర్లు క్షమించాలన్నారు. ఇది సాధ్యంకాని పని. ప్రతి విద్యార్థి నుండి నీరు పరి పూర్ణతను ఆశిస్తారు. కష్టపడి విద్యార్థులకు బోధించి, స్వతంత్రంగా వేలమంది ప్రాణుల రక్షణ కొరకు సంఘంలోకి ప్రవేశించనున్న విద్యార్థి భవిష్యత్తులో పొరపాట్లు చేయకుండా ఉండటం కోసమే వీరింత కఠినంగా ప్రవర్తిస్తారు.

మెడికల్ స్టూడెంటుగా ఉన్నప్పుడు నేను గమ నించిన వాటిని బట్టి చాల మట్టుకు తప్పు అభ్యర్థు లదే. ఓరల్స్‌లోగాని, ప్రాక్టికల్స్‌లోగాని ఎగ్జా మినర్స్ అడిగిన వాటికి జవాబు అసలు చెప్ప కుండా ఉండటమో, తప్పు సమాధానాలు చెప్ప డమో జరుగుతుంది. అప్పటికీ ఎగ్జామినర్స్ వీరికి సహాయపడుతూ పరియైన సమాధానాలు రాబట్టుకుంటారు. అప్పటివరకే వారి ముందుకు వచ్చిన థియరీ, ప్రాక్టికల్స్ మార్కులను బట్టి, ఓరల్స్ మార్కులను బట్టి పరీక్షా ఫలితాలుం టాయి.

మెడిసిన్‌లో ఒక తప్పు చెబితే రెండు తప్పులవు తాయి. ట్రీట్‌మెంట్‌లో తప్పు జరిగితే పేషంటు దక్కడు. ఇది చదవడానికి కష్టపడే ఓపికా, చదివే శక్తి చాల అవసరం. ఇవి లేని వారు ఈ వృత్తికి రాకపోవడం ఉత్తమం.

ఈ వృత్తి విద్యను ఉన్నతస్థాయిలో ఉంచాలని మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు చేస్తున్న ప్రయత్నా లను సత్యవతిగారిలా విమర్శించటం బాగులేదు.

డా. డి. మధుసూదన్, ఆదిలాబాదు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

స్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 23—8—'68
కీలకనామ సం॥ శ్రావణ మాసం అమావాస్య
సంపుటము : 60 సంచిక : 50

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక


రష్యాతో నాకు నిశ్చయమై వుండొచ్చు! నిన్ను గాఢంగా ప్రేమిస్తున్నాను
మార్క్సిజం అంటే ఏమిటి?
గురువుకు బోధించే శిష్యుడు
భారీ మనిషి
తమిళనాడు ప.యస్.పి. కోరికలు మిన్ను ముడుతున్నాయి.
మన మిద్దరమూ స్నేహంగానే వుండాలనినా అభిలాష
రష్యా

భారత ప్రజల వైఖరిలో మార్పులు తక్కువ

అమెరికా వ్యతిరేకత మునుపటికంటే ఎంతో ఫాషన్‌గా ఉంది. హిమాలయా ప్రాంతాలలో అమెరికా రక్షణశాఖ పరిశోధన ప్రాజెక్టు లని కొనసాగిస్తున్నదని ఒక కాలిఫోర్నియా ప్రొఫెసర్ అన్నాడు; దానిని గురించి లోక్ సభలో చర్చ జరిగింది విద్యాభ్యాసంలో అమెరికన్ ప్రభావాన్ని గురించి తీవ్రప్రచారం జరుగుతోంది.

చర్చకి స్వేచ్ఛ

ఇక్కడ కొన్ని ప్రశ్నలు వెయ్యవలసి వస్తుంది– 1. భారత దేశంలో సి. ఐ. ఏ. కార్యక్రమాలని బయట పెట్టినదెవరు? (న్యూయార్క్ టయిమ్స్ పత్రికలని వేరే చెప్పనక్కర లేదు.) 2. పయిన చెప్పిన హిమాలయ ప్రాంతం గురించి సమాచారం మొట్టమొదటగా చెప్పిన దెవరు? (ఒక అమెరికన్ ప్రొఫెసరు) ఈ ప్రశ్నలకి లభించే సమాధానాలనిపట్టి అమెరికాలో దాపరికాలు లేవనీ, అన్నిటినీ బహిరంగంగా చర్చించే పత్రికలూ, ఇతర ప్రచార సంస్థలూ ఉన్న వనీ గ్రహించవచ్చు. అయితే భారతదేశంలో రష్యా చేసే పనులని ఏ రష్యన్ విమర్శించాడు. భారతదేశంలో రష్యా ధనం లేదనటం హాస్యా స్పదం. అమెరికా పి. ఎల్. 480 ధనానికి సంబంధించిన రికార్డులు ఉన్నాయి. సోవియట్ ధనానికి సంబంధించిన రికార్డులు ఏవి?

ప్రస్తుతం విద్యాభ్యాసం గురించి అమెరికాకి ప్రతికూలంగా జరుగుతున్న ప్రచారం రష్యా చేస్తున్న పనులని పయికిరాకుండా దాచటానికేనేమో. రష్యా అవలంబిస్తున్న ఉపాయాలు అమెరికా ఉపాయాలకన్నా బాగా పనిచేస్తున్నాయి. భారతదేశంలోని పారిశ్రామిక ప్రాంతాలలోనూ, యూనివర్సిటీల లోనూ రష్యా ప్రభావం క్రమంగా అధికం అవుతోంది. దుర్గాపూర్, రాంచి, భిలాయి, బొకారో ప్రాంతాలలో రష్యన్లు తర్ఫీదు కార్యక్రమాలని ప్రారంభించారు.

తర్క సిద్ధాంతం - కష్టాలు

ఇందులో అమెరికన్లు తప్పుకూడా లేక పోలేదు. భారతదేశంలోకి లెక్కలేనంత డబ్బు పోశారు; తిండి కొరత వచ్చినప్పుడు ఆహార ధాన్యాలు పంపారు; చెయినా దురాక్రమణ సమయంలో ఆయుధ సహాయం చేశారు; కాని, అమెరికన్లనే అందరూ తిడతారు. అటువంటప్పుడు వారి సహాయాన్ని ఎందుకిలా దండగ చేస్తారు అమెరికన్లు? జీవిత ప్రమాణాలు పెరిగిన కొద్దీ కమ్యూనిస్టు ప్రతికూలాభిప్రాయాలు పెరుగుతాయని అమెరికన్లు అంటారు. ఇది మిధ్య. (చెకొస్లొవాకియాలో జీవిత ప్రమాణాలు పెరిగిన కొద్దీ రష్యా ద్వేషం పెరిగిందని వీరు వాదిస్తారు. ఈ వాదం ఎందుకు సరి కాదో కింద చెప్తాను.) ఎందుకంటే, భారతీయుల తర్క విచారణకీ పాశ్చాత్యుల తర్క విచారణకీ ఎంతో తేడా ఉంది. బాధలు పడుతున్న భారతీయులు, 'ఇదంతా పోయిన జన్మలో చేసిన పాపానికి పరిష్కారం' అని సరిపుచ్చుకుంటారు.

వంగదేశంలో క్షామం తీసుకోండి. సుమారు 15 లక్షలమంది జనం తిండి లేకుండా పోయారు. కాని, ఒక్క అల్లరి జరిగిందా? క్షామకాలంలో రసగుల్లాలు అమ్ముతున్న అంగళ్ళని ఎవరయినా పట్టించుకున్నారా? ఈ ఉదాసీనతే భారతదేశ చరిత్రలో ఎన్నో దారుణాలని సహించింది.

మార్పు తక్కువ

కాంగ్రెసు విధానంలో మతం ప్రధానం కాదు. కాంగ్రెసు విధానం లౌకిక విధానం. అయినప్పటికీ ప్రజా బాహుళ్యం వాలకంలో మార్పులు రాలేదు వీరు 1947 ముందు ఎలా ఆలోచించారో ఇప్పుడూ అలాగే ఆలోచిస్తున్నారు. వారికి ఏవో విశేషాలనిగురించి ఎవరో విదేశీయులు చెప్తే ఎందుకు నమ్ముతారు? కేరళలోని గుడిసెలలో వెలిగే దీపాల విద్యుచ్ఛక్తి అమెరికా సహాయంతో ఉత్పత్తి అయిందని ఆ గుడిసెలలో నివసించే వారికి ఎవరు చెప్తారు? గ్రామనాయకులు చెప్పేదానినే నమ్ముతారు.

ప్రపంచ యుద్ధం— కమ్యూనిస్టుల ధోరణి

భారత కమ్యూనిస్టు నాయకులని గురించి ఒక మాట: 1939-45 యుద్ధంలో రష్యా పాల్గొననంతకాలమూ వారు 'యుద్ధం తప్పు' అనే కాంగ్రెసు వాదాన్ని బలపరిచారు. హిట్లరు రష్యామీద దాడి చెయ్యగానే వారి ధోరణి మారింది — బ్రిటిషు ప్రభుత్వాన్ని బలపరచటం ప్రారంభించారు, కాంగ్రెసుని ఖండించటం ప్రారంభించారు. ప్రస్తుతం అమెరికా, రష్యాలు 'ఆశయాల' విషయంలో ఘర్షణ పడుతున్నారు ఈ ఘర్షణ తగ్గి అమెరికా. రష్యాలు స్నేహితులు కాగానే వీరు అమెరికాని బలపరిస్తారనటంలో సందేహంలేదు. బాంక్ ఉద్యోగులకి అప్పులుకావచ్చు

కమ్యూనిస్టు ఉపాయాలలో కొత్తదనం ఏదీ లేదు. ముందు అయోమయ పరిస్థితి ఏర్పరిచి తర్వాత అధికారాన్ని స్వీకరించటం. నేడు కేంద్ర పారిశ్రామికమంత్రి శ్రీ జయసుఖ్‌లాల్ హాథీ, కాంగ్రెసు పోషణ ఉన్న ఐ. ఎన్. టి. యు. సి. కార్మిక నాయకులు ఎన్ని గొప్పలు చెప్పకున్నా కార్మిక వర్గం కమ్యూనిస్టుల చెప్పచేతల్లో ఉందని గట్టిగా చెప్పవచ్చు. కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె బెదిరింపులు చేసేది కమ్యూనిస్టు నాయకులేనని అందరికీ తెలుసు. బాంకింగ్ బిల్లులోని కొన్ని అంశాలని ఎదిరించి కమ్యూనిస్టులు బాంక్ ఉద్యోగులకి అప్తులవుతున్నారనీ అందరికీ తెలుసు.

ఇక కేరళ, తెలంగాణాలలో విప్లవ ప్రయత్నాలు జరుగుతున్నాయని వార్తలు వెలువడుతున్నాయి. ఈ రకం ప్రయత్నాలని వదులుకున్నట్లు కమ్యూనిస్టులు కొంత కాలంకింద అన్నారు. ఈ ఏడు వంటల్లో

బాగున్నాయట, ఆర్థిక పరిస్థితి మెరుగుగా ఉందిట. ఇప్పుడా విప్లవం?

అమెరికన్ నిపుణులు కొందరు భారతదేశపు పరిస్థితిని పరిశీలించి ఇలా చెప్తున్నారు.


భారతదేశంలోని ఆర్థిక, సాంఘికాభివృద్ధి విచక్షణకల కొందరు రష్యన్ వ్యాఖ్యాతలకి అర్థం కావటం లేదు. 'రాజకీయ వైరుధ్యాలకి సంబంధించిన సిద్ధాంతాలకీ, కంటికి కనిపించే పరిస్థితులకీ ఎలా పొసగుతుందో వారికి తెలియటం లేదు. ఇటీవలే మనదేశానికి వచ్చి వెళ్లిన 'ప్రావ్దా' విలేఖరి ప్యోటర్ కుటోస్చిన్ ఇలా రాశారు, 'భారత ప్రజల ఆశయాలకీ, ఎన్నో పార్టీలు వెలువరించిన లక్ష్యాలకి ఎదురుగా వెడుతోంది భారతదేశం.'

భారత కమ్యూనిస్టు వర్గాలలో చీలిక రారాదని రష్యా ఆదేశం. అందుకనే మాస్కోపక్షం వారు పీకింగ్ పక్షం వారిని బహిరంగంగా ఖండించటానికి సందేహించేవారు. కుటోస్చిన్ నివేదికలో ఈ సందేహం కొంత సడలిందని ఊహించవచ్చు. 'తోటి కమ్యూనిస్టుపార్టీవారు భా. క. పా. శ్రేయస్సుకి భంగకరంగా' కృషిచేస్తున్నారని శ్రీ కుటోస్చిన్ ఫిర్యాదు చేశారు.

ముందు భా. క. పా. చీలింది. తర్వాత 'వామ' భా. క. పా. లో ఇంకొక చీలిక ఒకటి ఏర్పడింది. పార్లమెంటుద్వారా అధికారంలోకి రానక్కర లేదు. విప్లవం కర్షకవర్గాలలోనే రావాలి అనే వాదాలు చైనా ప్రతిపాదించినవి ఎడమ కమ్యూనిస్టులలో తీవ్రవాదులు వీటిని బలపరుస్తున్నారు. చైనా భారతదేశానికి శత్రువు. మరి ఈ రకం వాదం ఎలా ప్రజాభిమానాన్ని చూరగొనగలదు? ఇదీ కొందరు కమ్యూనిస్టు నాయకులని వేధించే ప్రశ్న. మే 1967 లో నక్సల్‌బారీ జిల్లాలో అల్లరులు బయలుదేరాయి. వీటిని పీకింగ్ బలపరిచింది. అందువల్ల కొందరు తీవ్రవాదులని పార్టీలోనుంచి బహిష్కరించారు. వీరిలో కొందరుకారాగృహంలో ఉన్నారు; మరికొందరు అండర్ గ్రవుండ్‌లోకి వెళ్లారు. కాని వారి పార్టీపత్రిక 'లిబరేషన్' మాత్రం 'విప్లవాగ్నులు' దేశం మొత్తం వ్యాపించాయని రాస్తోంది.

శ్రీకాకుళం ప్రాంతంలో జరిగే అడవిజాతివారి తిరుగుబాటుని చైనా బలపరిచింది. దానిని అస్సాంనుంచి వచ్చిన ప్రతినిధి ఖండించాడు—బర్ద్వాన్‌లో ఇటీవల జరిగిన కమ్యూనిస్టు వామపక్షంవారి సమావేశంలో. అంతేకాక, ఆంధ్ర ప్రతినిధి బృందంవారు రష్యా రివిషనిస్టు సిద్ధాంతాలని ఖండించారు. వీరిని ఎందరో బలపరిచారు. పార్టీ కార్యదర్శి శ్రీ సుందరయ్య వోటింగులో తీవ్రవాదులు నెగ్గకుండా చూశారు. కాని, పార్టీ కదిలిపోయింది. ఏప్రిల్ 21 తేదీ 'లింక్' పత్రిక ఎడమ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సంఖ్యలని ప్రచురించింది. సభ్యత్వం 1967 లో 96000 మంది నుంచి 1968 కి 52000 కి పడిపోయిందిట. (ఎడమపార్టీ వారు 172,000 అని చెప్పుకున్నారు.) బర్ద్వాన్ కి వచ్చిన 207 మందిలో ముగ్గురే కార్మికులు ఉన్నారు. ఆంధ్ర నుంచి వచ్చిన సంపన్నుడయిన రయితుని మినహాయిస్తే కర్షకులే లేరు. పరిశీలకురాలితో సహా నలుగురు వనితలుమాత్రమే వచ్చారు. వయసు మళ్లినవారి సంఖ్య 15 మాత్రమే...

ఇదంతా పాత చింతకాయపచ్చడి. కాని, రష్యా, చైనా, అమెరికాలు భారతదేశంలోని పరిణామాలని ఎంత జాగ్రత్తగా పరిశీలిస్తున్నారో గ్రహించవచ్చు. ●



'ఏదైనా ఒక విషయాన్ని' అంటూ చూడామణి చంద్రశ్రావుత్ యేదో చెబుతున్నాడు చిదంబరం వెళ్ళేసరికి.

"ఏదైనా ఒకవిషయాన్ని మనం యితరులకు చెప్పేటప్పుడు కొన్ని నియమాలను పాటించవలసి ఉంది. అతివ్యాప్తి, అవ్యాప్తి, అసంభవం' అనే మూడు దోషాలు లేకుండా మనం మాట్లాడాలి."

'ఉదాహరణకు—ఆవు యొక్క లక్షణం యేమిటో చెప్పవలసి ఉంది. ఆవు కొమ్ములు కలిగి ఉంటుంది అని చెప్పావనుకో. దానికి అతివ్యాప్తి అనేదోషం పడుతుంది. ఎందుచేతనంటే ఆవు కేకాకుండా మేక లు, గేదెలు మొదలైన వాటికి కూడా కొమ్ములు ఉంటాయి.

'తెలుపు రంగును కలిగి ఉండడం ఆవుయొక్క లక్షణం అని చెప్పావనుకో దానికి అవ్యాప్తి అనే దోషం పడుతుంది. ఎందుచేతనంటే తెలుపురంగు ఆవులే కాకుండా ఎరుపురంగు, నలుపురంగు ఆవులు కూడా ఉంటాయి'.

'అలాగే ఆవుకు డెక్కలు చీలి ఉండవు. అని చెబితే దానికి అసంభవం అనే దోషం పడుతుంది. దానికి కారణం యేమిటంటే అన్ని ఆవులకు డెక్కలు చీలి ఉంటాయి'.

అందుచేతమనం ఆవు యొక్క లక్షణం చెప్ప వలసి వచ్చినప్పుడు ఆవులకు మాత్రం ఉండేటటు వంటిన్నీ, మరియు [illegible] [illegible] ఉండునటు వంటి లక్షణాన్ని ఆవుకు గుర్తుగా చెప్పవలసిఉంది. గంగడోలు కలిగి ఉండడం ఆవుకు లక్షణంగా తర్క శాస్త్రంలో చెప్పబడింది.

'ఇదివరకు మనం మాట్లాడుకొన్న 'స్థల మహాత్యం'లో నేను నెహ్రూగురించి కొన్ని విష యాలను చెప్పాను. అవి కొంతమందికి సమం జసంగా కన్పించలేదు. నెహ్రూ గొప్ప ప్రజాస్వామ్య వాది అనీ, పెద్ద రాజకీయ వేత్త అనీ కొంతమంది అభిప్రాయం. వారి అభిప్రాయమే సరియైనది అని యితరులు ఒప్పుకోవాలంటే వారు కొన్ని విష యాలను రుజువు చేయవలసి ఉంది.'

'నెహ్రూకు ప్రధాన మంత్రి పదవి యెన్ని కలో మెజారిటీ ఓట్లు రాలేదు. పటేల్‌కు మెజారిటీ వచ్చింది. అయిన గాంధి యొక్క ఆశ్రిత పక్షపాతం వలన నెహ్రూ ప్రధానమంత్రి అయ్యాడు. అది ప్రజాస్వామ్య విరుద్ధం' అని నేను యిదివరకు చెప్పాను.'

'నెహ్రూ గొప్ప ప్రజా స్వామ్యవాది అనిచెప్పే వాళ్ళంతా యిప్పుడు చేయవలసిందేమిటంటే నెహ్రూకు మెజారిటీ వోట్లు వచ్చాయనైనా రుజువు చేయాలి లేదా యెన్నికలలో మెజారిటీ రాకపోయినా, యేదో ఒకవిధంగా పదవిని చేజి క్కించుకోవడమే ప్రజాస్వామ్యమనైనా చెప్పాలి. అంతేగాని యీ రెంటింటిలో యేదీ చేయకుండా నెహ్రూ గొప్ప ప్రజాస్వామ్యవాది అని ఉద్ఘాటించి నంతమాత్రాన ప్రయోజనం లేదు.'

'అలాగే చైనా మనమీద దండయాత్ర చేయడం నెహ్రూ రాజనీతికీ, నెహ్రూవిధానాలకు పరాజయం అని నేను యిదివరకు చెప్పాను. నెహ్రూ పెద్ద రాజనీతిజ్ఞుడనీ, మనం యింకా నెహ్రూవిధానాలనే అనుసరించాలనీ వాదించేవారంతా యిప్పుడు రెండు వాదాలను చేయవచ్చును'.

'ఒకటి చైనా మనమీద దండ యాత్ర చేసి మన భూభాగాన్ని ఆక్రమించుకోలేదు. అనైనా ఋజువు చేయాలి. లేదా చైనా మనమీద దండ యాత్ర చేయడమే నెహ్రూ రాజనీతికి విజయ మనైనా చెప్పాలి. ఈ రెండింటిలో యేదీ చేయ కుండా నెహ్రూ పెద్ద రాజనీతిజ్ఞుడని పొగడ డంలో అర్థంలేదు' అని చూడామణి అనగానే చంద్ర శ్రావు చెప్పడం ప్రారంభించాడు.

'నువ్వు చెప్పిందంతా మామూలు మనుష్యులకు వర్తించే విషయం. అంతేగాని రాజకీయనాయ కులకు, కొంతమంది వ్యాపారులకు యిటువంటి నియమాలు వర్తించవు'

'కొన్నాళ్ళక్రిందట ఒక కంపెనీవారు తమ సరు కులకు ఆర్డర్లు బుక్ చేయడానికి ఒక సేల్సు మన్‌ను టూరు పంపించారు.

రెండురోజులకే ఆ సేల్సుమన్ ఆకస్మికంగా తిరిగి వచ్చి వేశాడు. అతను వరాసరి జనరల్ మేనేజరు రూములోనికి వెళ్ళియిలాగ అన్నాడు.

'ఈ అవమానాన్ని నేను భరించలేను. ఎక్కడికి వెళ్ళినా అందరూ మన సరుకులను తిడుతున్నారు. ఇందుచేత నాకు యీ సేల్స్‌మన్ ఉద్యోగం వద్దు. మరొకపని యేదైనా యివ్వండి. లేకపోతే నేను ఉద్యోగానికి రాజీనామా యిచ్చివేస్తాను''.

'అప్పుడు జనరల్ మేనేజరు ఆ సేల్స్‌మన్‌ని కూర్చోమని చెప్పి కూల్‌డ్రింక్ తెప్పించి యిచ్చాడు. జరిగిందేమిటో చెప్పవలసినదిగా తరువాత జనరల్ మేనేజరు సేల్స్‌మన్‌ను సావకాశంగా అడిగాడు'.

'జరగడం యేమిటిసార్! యీ అవమానాన్ని నేను భరించలేను. ఖాతాదారుల దగ్గరకు వెళ్లి నేను ఫలానా అని చెప్పి ఆర్డర్లకోసం శాంపిల్సుగా మన సరుకులను చూపించాను. అప్పుడు వాళ్లు మన శాంపిల్సును రోడ్డు మీదకు విసిరివేసి మన కంపెనీని తిట్టడం ప్రారంభించారు' అని సేల్స్‌మన్ అన్నాడు.

'ఓస్! అంతేనా? నేను యిదివరకు యిరవై సంవత్సరాలపాటు సేల్స్‌మన్‌గా పని చేశాను. ఒక్కొక్కసారి ఖాతాదారులు నా ముఖం మీద ఉమ్మి వేసేవారు. నా బట్టలను చించివేసేవారు. ఒకసారి నన్ను రోడ్డుమీద వేసి యీడ్చారు. యెన్నోసార్లు శాంపిలు సరుకులను మురికి కాలవల్లో పారవేసేవారు. అయినా నాకు ఒక్కసారి కూడ అవమానం అనేది జరగలేదు' అని జనరల్ మేనేజరు సమాధానం యిచ్చారు.

'అలాగే మనం 'హిందీ చీనీభాయ్,భాయ్' అంటూ కేకలు వేశాం. చైనాకు మిత్రరాజ్యసమితిలో స్థానం యివ్వాలని వాదించాం. అయినా చైనా మనదేశంమీద దండయాత్ర చేసింది. మనదేశంలో వేలాది మైళ్ళ భూభాగాన్ని ఆక్రమించుకొంది.

'అయినా, మన విదేశాంగ విధానం విఫలమయిపోయిందా? ఆ విధానాన్నే అవలంబించాలని నాయకులు ఉద్ఘాటనలు చేయలేదా? దానికి ప్రజలు చప్పట్లు కొట్టలేదా?

భారతదేశంలో చేరిన కాశ్మీరుమీద పాకిస్తాన్ దండయాత్ర చేసి రమారమి మూడవవంతు ప్రాంతాన్ని ఆక్రమించుకొంది. పాకిస్తానులోని హిందువులు యెన్నో బాధలు పొంది యిక్కడకు వలస వస్తున్నారు. పాకిస్తాన్ మన కచ్ ప్రాంతంలో యుద్ధం చేసి కొంతప్రాంతాన్ని ఆక్రమించుకొంది. మనకు యివ్వవలసిన కోట్లకొద్దీ రూపాయల బాకీలను ఇంతవరకు పాకిస్తాన్ చెల్లించలేదు. ప్రతి విషయంలోను పాకిస్తాన్ కయ్యానికి కాలు దువ్వుతూనే ఉంది'.

'అయినా, మన విదేశాంగ విధానం విఫలమయిపోయిందా?

'భారతదేశానికి సంబంధించిన కచతీవు ద్వీపం తనకు చెందుతుందని సింహళం వాదిస్తూ ఉంది. [illegible] ద్వీపంమీద [illegible] అది తమదే అన్న అభిప్రాయాన్ని కల్గించింది'.

'అయినా, మన విదేశాంగ విధానం విఫలమయిపోయిందా? కేంద్రం యిదివరకటికంటే యిప్పుడు చాలా బలంగా ఉందని యిందిరా, నెహ్రూగాంధీ ప్రకటనలు చేయడం లేదా?'

'మనదేశపు మంత్రి ఒకరు కెన్యా వెడితే ఆ దేశపు అధ్యక్షుడు మన మంత్రిని చూడడానికి నిరాకరించాడు.''

'అయినా మనదేశానికి అవమానం జరిగిందా మనవిదేశాంగ విధానం వ్యర్థమై పోయిందా? మనకు నెహ్రూ విధానాలే శరణ్యమని, నాయకులు ప్రకటనలు చేయడం లేదా?'

'అలాగే మనం 'హిందూ రూసీభాయ్ భాయ్' అంటూ కేకలు వేశాం. ప్రపంచంలో రష్యా ఒక్కటే మనకు నిజమైన మిత్రుడు అంటూ రాత్రింబవళ్ళు ఉద్ఘాటనలు చేశారు మన నాయకులు.'

'అటువంటి రష్యా మన దేశంమీద కయ్యానికి కాలుదువ్వుతున్న పాకిస్తాన్‌కు ఆయుధాలను సరఫరా చేస్తుంది. ఈ ఆయుధాలను, పాకిస్తాన్ ఎవరిమీద ఉపయోగిస్తుంది?'

'పాకిస్థాన్‌కు చైనాకు స్నేహం బాగా ఉందన్న విషయం అందరకు తెలిసిందే. పాకిస్తానుకు ఆఫ్గనిస్థానుకు ఉండే సంబంధం యిదివరకటికంటె బాగా ఉంటుంది. ఇరానుకు పాకిస్థానుకు కూడా సన్నిహితమైన సంబంధం ఉంది. ఇకపోతే పాకిస్తాన్ పొరుగున భారతదేశమే ఉంది. భారతదేశం యెడల తమకు గల శత్రుభావాన్ని పాకిస్తాన్ పరిపాలకులు యెన్నడూ దాచలేదు. అటువంటి పాకిస్తాన్‌కు రష్యా ఆయుధాలను సరఫరా చేసి ఇండియా రష్యాల మైత్రికి భంగం యేమీ కలగదని రష్యా మనకు చెబుతుంది.'

'అయినా మన విదేశాంగ విధానం విఫలమయి పోయిందా? రష్యా చేసే సహాయమూల మర్చిపోండి, రష్యా చెప్పే మాటలను మాత్రం నమ్మండి' అని మన నాయకులు ప్రజలకు బోధించడం లేదా?'

'అంతేకాదు మనదేశానికి చెందిన అక్సాయిచిన్, నేఫా ప్రాంతాలను చైనా భూభాగాలుగా చూపిస్తూ రష్యా కొన్ని మేపులను ప్రచురించింది. ఈ తప్పులను సరిదిద్దవలసినదిగా అప్పటి మన విదేశాంగమంత్రి స్వరణ్‌సింగ్ రష్యాను కోరాడు. దానికి రష్యా సమాధానం ఏమీ యివ్వలేదు. మళ్ళీ యీ మధ్యను రష్యా ప్రపంచ అట్లాసును ప్రకటించింది. అందులో కూడా నేఫా, అక్సాయిచిన్ ప్రాంతాలు చైనా భూభాగాలుగానే చూపించబడ్డాయి. మనవాళ్లు మామూలుగా తమ అసమ్మతినో, ఆక్షేపణనో, రష్యాకు తెలియజేస్తారు.'

'అయినా, మన విదేశాంగ విధానం విఫలమయిపోయిందా? రష్యా ఒక్కటే మనకుమిత్రదేశమని మననాయకులు అహర్నిశలు ప్రజలకు నూరిపోయడం లేదా? మన విదేశాంగ విధానాన్ని యెంత మాత్రం మార్చకూడదని యీ నాయకులు ఉద్ఘాటనలు చేయడం లేదా? చంద్రరావు ప్రశ్నించాడు.'

'ఒకవేళ రష్యా యిచ్చిన ఆయుధాలతో పాకిస్తాన్ మనమీద దండయాత్ర చేస్తే అప్పుడు మన నాయకులు యిలాగ చెప్పే అవకాశం ఉంది 'మన సైనికులకు మామూలు కవాతు తప్ప యుద్ధంలో అనుభవం లేదు. అందుచేత మనసైనికులకు యుద్ధంలో అనుభవాన్ని కల్గించడానికే పాకిస్తాన్ మనమీద దండయాత్రచేసింది కాని మన విదేశాంగ విధానం విఫలమయిపోలేదు. అది చెక్కుచెదరకుండా నిలిచి ఉంది సుమా దాన్నే అనుసరించాలి' అని అన్నాడు చిదంబరం.

ఇప్పటికే చాలా ఆలస్యమయిందంటూ మూడా మణి లేవగానే మిగిలిన యిద్దరూ అతన్ని అనుసరించారు. ●

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరింపబడని తమ వ్రాత ప్రతులని తిప్పిపంపకోరే రచయితలు వ్రాత ప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన, స్వంత చిరునామాకల కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాతప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజికల కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరింపబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు

ప్రచురణకి స్వీకరింపబడని నవలల వ్రాతప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. వ్రాతప్రతులతో స్వంత చిరునామాకల, తగు మాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంప నవసరం లేదు. 100 అరఠావు పేజీల పరిమితి ఉన్న వ్రాతప్రతులే నవలలకింద పరిశీలింప బడుతాయి.

కార్టూన్‌లు

ప్రచురణకి స్వీకరింపబడని కార్టూన్‌లు తిప్పి పంపకోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతి కించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

గమనిక: వ్రాతప్రతులని, కార్టూన్లని వీలయి నంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయములో ఎటు వంటి బాధ్యతని స్వీకరించలేము. ఈ షరతు [illegible] రచయితలు తమ కథలు, కార్టూన్‌లు పంపాలి.

సంపాదకుడు
ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక

వంటలు:

సెనగపిండి-గుడ్లు

ఒక చిన్నగిన్నెడు, సెనగపిండి జల్లించుకొని, తగినంత వుప్పువేసి, గరిటె జారుగా కలుపుకోవాలి. ఒక పెద్దవుల్లిపాయ, ఎనిమిది పచ్చిమిరపకాయలు సన్నగా తరిగి, పిండిలో వేయాలి. కొద్ది కొత్తిమీరకూడా సన్నగా తరిగివేయాలి. ఓ స్పూన్ అల్లం రసం పోయాలి. వేరే ఒక గిన్నెలో రెండుగుడ్లు కొటి వేసి, బాగా ఫోర్కుతో గిలక్కొటి, ఆపైన యీ సెనగపిండి వేసి, గరిటతో బాగా కలిపి వుంచాలి. కుంపటిమీద కళాయిపెటి. ఒక రెండు స్పూన్ల నూనెవేసి. కాగాక, ఓ గరిటెడు పిండి అందులో పోసి, ఎర్రగాకాలిన తర్వాత, తిరగేసి, బాగా కాలనిచ్చి తీయాలి. యీ అట్లు భోజనంలో సాయంత్రం వేళ టీతో పాటు, టిఫెన్‌గాను, తినడానికి బాగుంటాయి.

ఆమ్లెట్

నాలుగుకోడిగుడ్లు కొటి, ఒక గిన్నెలో పోసి ఫోర్కుతో, బాగా గిలక్కొటాలి. తర్వాత 8 పచ్చి మిరపకాయలు, పెద్దసైజు వుల్లిపాయ, అల్లం మెత్తగా నూరి ఆముద్దను కోడిగుడ్లలో వేసి తగినంత వుప్పు, పసుపువేసి, అన్ని బాగా కలిసేలా, మరోసారి గిలక్కొటి వుంచుకోవాలి. కుంపటిమీద పెనంపెటి, బాగా కాలనిచ్చి, కాస్త నూనెవేసి, కలిపివుంచుకున్న గుడ్లలో, సగంపెనంమీదవేసి, వెంటనే, గుడ్డతో పెనమును పట్టుకుని, ఆమ్లెట్ పల్చగా పరుచుకునేలా, గుండ్రంగా రెండుసార్లు త్రిప్పి, కుంపటిమీద పెటాలి. అలాచేస్తే, ఆమ్లెట్ పల్చగా, దోసెమాదిరి వస్తుంది. ఆమ్లెట్‌ని తిరగవేసి, ఎర్రగా వేగాక, మధ్యకు మడిచి ప్లేట్ లోకి తీసుకోవాలి.

ఉల్లిగుడ్డు అట్టు

రెండుగుడ్లు ఓగిన్నెలో కొటి పోసి, ఫోర్కుతో బాగా కలిపి, తగినంతవుప్పు, పసుపు వేయాలి. ఒక పెద్ద వుల్లిపాయ, నాలుగు పచ్చిమిరపకాయలు సన్నగాతరిగి, గుడ్లలో వేయాలి. ఓస్పూన్‌అల్లం రసం కూడా వేయాలి. కుంపటిమీద పెనంపెటి, రెండుస్పూన్లు నూనెవేసి కాగాక, సగం గుడ్డును పెనంపై పోయాలి. కాస్తకాలాక అటును తిరగేసి, ఎర్రగా వేగాక, పళ్లెంలోకి తీసుకోవాలి. ఇది కూడా చాలా రుచిగా వుంటుంది.

బుల్స్ ఐ

ఇదిచేయడం చాలా సులభం. శ్రమ [illegible] కుంపటిమీద పెనంవేసి, ఓ స్పూన్ నూనెవేసి, అది కాగేలోపల కాస్త మిరియాలు, వుప్పు [illegible] వుంచాలి. గుడ్డును చిదుకకొటి, [illegible] మిరియాలపొడి చల్లాలి. కుంపటి క్రింద సన్నసెగ వుండాలి. కాసేపు అయ్యాక, యీ అటు చక్కగా, కాలుతుంది. దీనిని రెండవ వైపు కాల్చ నవసరం లేదు. యీ అటు చూటానికి చాలా అందంగా వుంటుంది. చుటూ తెలుపుగాను, మధ్యన చందమామ, పసుపుపచ్చగాను వుంటుంది. తింటే చాలా రుచిగా వుంటుంది. ఇది వుదయం టిఫిన్‌తో ప్రతిరోజూ రెండు అట్లు తీసుకుంటే, శరీరానికి ఎంతో బలం చేకూరుతుంది. యీ రకం రుచికి రుచి, బలానికి బలం, చూటానికి అందంగాను వుంటుంది. "హాఫ్‌బాయిల్" యిష్టంలేనివారు, రెండవవైపుకూడా కాల్చుకోవచ్చు.

కాలిఫ్లవర్-గుడ్లు

కాలిఫ్లవర్ సన్నని గుత్తులమాదిరిగా త్రుంచి నీళ్ళలో కడిగి, వుంచుకోవాలి. ఒకపెద్ద వుల్లిపాయ, నాలుగు పచ్చిమిరపకాయలు సన్నగా తరిగి వుంచాలి. కుంపటిమీద కళాయిపెటి, తగిననూనెవేసి కాగాక, వుల్లి, పచ్చిమిర్చివేసి, దోరగా వేగాక, కాలీఫ్లవర్ గుత్తులు సరిపడ్డ వుప్పు, పసుపువేసి, మూతపెటి అయిదు నిమిషాలు మగ్గనిచ్చి, తాజా గుడ్లురెండు కొటి, యీకాలీఫ్లవర్ కూరలోవేసి, ఒక స్పూన్ కారంకూడా వేసి, సన్నని సెగని కలుపుతూ వుండాలి. దించేముందు గరమ్‌మసాలా పొడి, కొత్తిమీర త్రుంచి వేసి దించాలి. ఇదేవిధంగా క్యాబేజీతో కూడా చేసుకోవచ్చు. ఇదికూడా చాలా రుచిగా వుంటుంది.

కట్‌లెట్

$\frac{1}{4}$ కిలో బంగాళదుంపలు వుడికించి, తొక్కవల్చి, మెత్తగా పిసికి, వుంచాలి ఓ వుల్లిపాయ నాలుగు పచ్చిమిరపకాయలు సన్నగా తరిగి, పచ్చి బఠాణీగింజలు యీ మూడు కలిపి, కొంచెం నూనెలో దోరగా వేయించి, తీసుకోవాలి. పిసికి వుంచిన బంగాళదుంపలు, వేయించిన వుల్లి, పచ్చిమిర్చి, బఠాణీగింజలు సరిపడ్డ వుప్పు, పసుపు, కాస్త కొత్తిమీర అన్నీ బాగా కలిపి, వడలమాదిరిగా చేయాలి. రెండుగుడ్లు కొట్టి ఫోర్కుతో బాగా గిలక్కొట్టి, తయారుచేసుకున్న వడలు ఒక్కొక్కటిగా యీ సొనలోముంచి కాగే నూనెలో వేసి, దోరగా వేగాక, తీసుకోవాలి. ఇవికూడా చాలా రుచిగా వుంటాయి.

కస్టర్డ్


ఒక గిన్నెలో గుడ్డును పగలకొటి పోసి, ఫోర్కుతో బాగా గిలక్కొటి, ఒక కప్పు పాలు, సరిపడ్డ పంచదార కొద్ది యాలుకులపొడి వేసి కలిపి, గిన్నెకి సరిపడ్డ మూతపెటి, వేరే పెద్ద పాత్రలో నీళ్ళు పోసి, దానిలో యీగిన్నెనుంచి, కుంపటి మీద పెటాలి. పది నిమిషాలకి, జున్నుమాదిరి తయారవుతుంది. ఇది బలమైన ఆహారం.

—కె. విజయలక్ష్మి.


7-రోజుల పాండ్స్ సౌందర్య
చర్య యొక్క చమత్కారము
తరువాత మెత్తటి టిష్యూ పేపరుతో గాని, గుడ్డతో గాని క్రీమును తుడిచి వేశాను.
Pond's
COLD CREAM
పాండ్స్
కోల్డ్ క్రీమ్
ఇది ప్రపంచములో అత్యధికంగా అమ్ముడయ్యే
చర్మమును శుభ్రపరిచే క్రీమ్

ఒక వారం విపరీతం

పౌలాక్షుడు



సంవత్సరంలో 47 సార్లు బదిలీ

లక్నోలో జరిగిన ఓ మీటింగులో అఖిలభారత ప్రయివేటు స్కూలు ఉపాధ్యాయుల ఫెడరేషను ప్రెసిడెంటు హీరాలాల్ పట్వారీ మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ లో ఒక ఉపాధ్యాయుణ్ణి ఒక సంవత్సరం నలభై ఎనిమిది సార్లు బదిలీ చేశారని—అయినా వగటున వారివికోసారి బదిలీచేసినట్టని—అది దారుణమని అన్నారుట—నిజంగా దారుణమే!

* * *

మద్రాసుదగ్గర ఉన్న గ్రామానికి చెందిన దేవన్న అనే వ్యక్తికి పట్టిన అదృష్టం వింటే గబ్బున ఒళ్లు పుల్లరిపోతుంది. సింగపూరులో గుర్రప్పందాలు జరుగుతున్నాయి. పోయిన శనివారం జరిగిన పందెంలో ఎవ్వరికీ రాలేదట. ఆ డబ్బుమొత్తం ఆదివారం 21వ తారీఖు పందానికి కలిపారట. దేవన్న ఆదివారం నలభై రూపాయలు పెట్టి నాలుగు టిక్కెట్లు కొంటే, అందులో ఒక టిక్కెట్టు ద్వారా (జాక్ పాట్) అతనికి ఐదు లక్షల పదిహేను వేల ఏడు వందలరూపాయలు వచ్చిందట. బాబోయ్ అని గుండెమీద చెయ్యేసుకుంటే మధ్య మన గుండె ఆగిపోగలదు జాగ్రత్త.




రెండులక్షలయాభై వేల ఫ్రాంకులతో, ఒక కారుతో అంట్వెర్ప్‌లో దొంగతనం చేసి, ఆ డబ్బుతో, కారుతో పెళ్ళాం బిడ్డలతో ప్రపంచ యాత్రకు బయలుదేరి స్పెయిన్, మొరాకో, ఇటలీ, స్విట్జర్లాండ్, ఇండియా మొదలైన వంటి దేశాలు చూసి అనుమానం వచ్చిన చోటల్లా తాను కొత్త పెట్టుబడి సంస్థకు జనరల్ మేనేజర్‌నని చెప్తూ, డయినర్స్ క్లబ్ కార్డులుచూపిస్తూ (ఆకార్డు చూపిస్తే హోటళ్ళలో డబ్బు పుచ్చుకోకుండా వసతులు ఇస్తారు) హాయిగా తిరిగాడట. స్పెయిన్‌లో ఒక కారు అద్దెకు తీసుకుని అదే కారును తొమ్మిదిమందికి అమ్మజూపి, డబ్బు గుంజేసి, చక్కా పోయాడట. చివరికి బ్రజెల్స్—పారిస్ రైలులో ప్రయాణం చేస్తుండగా అతన్ని పట్టుకున్నారట. ఎనిమిది దేశాలకు పెద్దమనిషిగా ఇంతవ్యక్తి కోసం గాలించాయట. ఈ 23 సంవత్సరాల యువకుణ్ణి, అంట్వెర్ప్ కోర్టులో హాజరు పరచి, మతిస్థిమితం కోల్పోయాడు పాపం అని మెంటల్ ఆసుపత్రి (పిచ్చాసుపత్రి)కి పంపాలని అంటే, "ఛత్—నీకు పిచ్చా——మాకుపిచ్చా—నేను మహా మేధావిని.... మహామేధావిని" అన్నాడతను నిబ్బరంగా.

ప్రాణాలతో చెలగాటం!

మధుర సమీపంలో వున్న తూత్తుకుడి అనే గ్రామంలో నిండుప్రాణాలతో ముగ్గురు ఆడపిల్లలు చెలగాటం ఆడి, ఇద్దరు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఒక ఇంటిపెరట్లో వుండి పాతదానికి గొయ్యి తవ్వితే అరటివేరు (తెలుగులో ఏమంటారు?) దొరికిందట. వసంత అనే ఆమె ఆవేరును తన ఇద్దరి స్నేహితురాళ్ళకు చూపి, "ఇది అరగదీసిన నీళ్లు తాగి చూద్దామా" అనడిగిందట. "బాబోయ్ విషం" అని వాళ్ళంటే, "పిచ్చివాళ్ళం ఈ నీళ్లు తాగి, అరటి పళ్ళు తింటే విషం పని చెయ్యదని అంటారుగా. అసలు చూద్దాం" అందట. సరేనంటే సరే అని ముగ్గురు ఆ వేరు అరగదీసిన నీళ్లు తాగి, పళ్లు తిన్నారట. కానీ పళ్లు అనుకున్నట్టు పనిచేయలేదు. ఇద్దరు వెంటనే చనిపోయారు. ఒకామె చావు తప్పించుకుందట ఆస్పత్రిలో. ఈముగ్గురికీ వాళ్లవాళ్ళు పై నెలలో పెళ్ళిచేయాలని ముహూర్తాలు కూడా పెట్టించుకున్నారట—!

* * *

మూడు రూపాయలు అప్పుయిచ్చిన అతను "డబ్బేది" అనడిగాడట తీసుకున్న అతన్ని. దాంతో మాటా మాటా పెరిగి కొట్టుకున్నరట. అప్పన్న సతను ఒకస్నేహితుణ్ణి, మరో పోలీసును తీసుకుని ఆ జయకుమార్ ఇంటికి వెళ్ళి, అతన్ని లేపి, చావ



బాది పడేశారట. ముష్టి మూడు రూపాయలకు ఇంత అవమానం చేస్తారా అని మదనపడి తెల్లారే సరికి పెరట్లోవున్న చెట్టుకు ఉరేసుకు చనిపోయాడట. ఇది మంజపట్టు అనే గ్రామంలో జరిగింది.

తాగిన మైకంలో చెవి కొరికిన వ్యక్తి

తాగిన మైకంలో కుప్పుస్వామి అనే అతను అర్ధరాత్రి రోడ్డుమీద గలాటా చేస్తుంటే నలభై యేళ్ళ నీలకంఠన్ అనే అతను వారించబోయేసరికి కుప్పుస్వామి అతనిమీద పడి, ఎడమచెవి కొరికి పూడలాగి ముక్క పుమ్మేశాడట. చెవి విడి భాగాన్ని, నీలకంఠాన్ని ఆసుపత్రిలో చేర్చారట— ఇది వృద్ధాచలంలోనే జరిగింది.

* * *

విందుభోజనంలో విషం

తిహార్‌లోని మాంఫ్రిక్ పద్ద వున్న సుదుర్‌ఖాన్ అన్న గ్రామంలో అక్తమూత్ అనే ముస్లిమ్ ఇంట్లో జరిగిన విందు ముగిసేలోగా ఆ ప్రదేశం భయంకరంగా తయారయ్యిందట. ఈ విందులో మొదటి పంక్తిలో పిల్లలు, ఆడవాళ్ళు తిని, లేచారట. రెండో పంక్తి నడుస్తున్న జరిగిందట. ఆలోగా మొదటి పంక్తిలో భోజనం చేసినవారు వాంతులు చేసుకుని దూస్తుండగానే స్పృహ తప్పిపోయారట. ఆ తర వాత రెండో పంక్తివారూ పడిపోయారట. అంబు లెన్సులలోను, టాక్సీలలోనూ అందర్నీ ఆసుపత్రికి పంపారట. వూళ్ళో డాక్టర్లు చాలక జబల్‌పూర్ నుంచి డాక్టర్లను రప్పించారట. ఆసుపత్రిలో లేతికావు మందులన్నీ అయిపోయి వూళ్ళోంచి, పొరుగూళ్ళ నుంచి కూడా మందులు తెప్పించారట. ఇంత జరిగినా యాభై రెండు మంది చని



పోయారట. ఆ ఎంగిలాకులు తిన్న కుక్కలు బోలెడు రోడ్లమీద పడి చనిపోయాయట. ఆహార పదార్థంలో విషం కలపబడిందని తేలింది. ఆక్రముల్ 'బద్ధ విరోధి' ఒకతను ఆ క్రితం రోజు జైల్లోంచి విడుదలయ్యాడనీ, ఒక వేళ యీ పని అతను చేసి వుండచ్చునీ అనుకుంటున్నారు.

క్రమశిక్షణ

మొన్న ఒకటో తేదీన మద్రాసులో జరిగిన కాంగ్రెసు మీటింగు కారణం లేకుండానే అల్లకల్లోలం అయిపోయింది. పోలీసులు విరివిగా వచ్చి లాటీలతో ఉక్కి కొట్టి అందర్నీ తన్నారు. పోలీసులు, తమ లారీల్లోనే రాళ్ళు, సోడాబుడ్లు తెచ్చుకున్నారనీ, అవి మీటింగుకొచ్చిన జనంమీద వాళ్ళు విసిరారనీ ఒక వార్త! ఒక మోటారు సైకిలు పెట్రోలు టాంకు మూతతీసి నిప్పు వెలిగించి అందులో పడేసి, అది కాలి బూడిదయ్యేదాకా కాపలా కాసిన పోలీసు ఆఫీసరు ఒకాయన— తన మోటారు సైకిలును కాల్చింది ఎవరో పోకిరీ అని వక్కాణించారుట. మాజీ మంత్రి కక్కన్ని పట్టుకుని వితర్కాలకు అన్నారు. [illegible] కుతే జాతివారు మాత్రం ఏం జరిగిందో తెలియదు అంటున్నారు. [illegible] కాంగ్రెసు ప్రముఖులు— శ్రీ కామరాజు, శ్రీ భక్తవత్సలం వంటి వారు రేవ తేదీన నిశ్శబ్దోత్సవాన్ని జరిపారు. అంటే — సుమారు యాభై వేల మంది మద్రాసు నగర రోడ్లమీద ఏ అరుపులూ లేకుండా, మాటలూ లేకుండా నడిచారు. అయితే యీ రకమైన వూరేగింపుల వల్ల కాంగ్రెసు సాధించిన దేమిటా అని కొందరు ఆశ్చర్యపోతున్నారు. ఈ ఉత్సవాన్ని చూస్తున్న ఒక మహిళ, ''యాభై వేలమంది యింత నిశ్శబ్దంగా, క్రమ శిక్షణతో నడుస్తుంటే— నడవగలుగుతుంటే— భారతదేశంలో క్రమశిక్షణలేదు, లేదన్న దెవడు!'' అని ఆశ్చర్యపోయిందట.

* * *

మద్రాసులోని వివిధ భాగాల్లోంచి 30 సైకిళ్ళను దొంగతనం చేసిన వేరాసిటి మధుసూధన్ అనే 38 ఏళ్ళ వ్యక్తికి ఆరు సంవత్సరాలు శిక్ష విధింపబడిందట— అనగా అయిదేసి సైకిళ్ళకు ఒక ఏడాది శిక్ష అన్నమాట!

పాట చిత్రీకరణకి పది లక్షలు

హిందీనటుడు, నిర్మాత అయిన రాజకపూర్ తను తీస్తున్న మేరా నామ్ జోకర్ అనే సినిమాలో ఒక పాట చిత్రీకరణకు పది లక్షలు ఖర్చుపెట్టాడట. ఈరకంగా ఒకే పాటకు యింత మొత్తం ఖర్చుపెట్టడం దేశంలో యిదే మొదలన్నారు. సామాన్యంగా నాలుగైదు లక్షలుంటే మనవాళ్ళు వో సినిమా సునాయాసంగా లాగి పారేస్తారు....

* * *

వెక్కుంది (ధర్మపురి) గ్రామానికి చెందిన మునుస్వామి అనే అతని భార్య మంగమ్మాళ్‌కు, అదే వూరుకు చెందిన నరసింహన్‌కూ అక్రమ సంబంధం వుందట. అది చాలా కాలంగా సాగాక, భర్తకు తెలుస్తుందేమోనని భయపడి, మంగమ్మాళ్ ప్రియుణ్ణి కలుసుకోడం మానేసిందట. దాంతో నరసింహన్‌కి కోపంవచ్చి పెరుమాళ్ళు అనే ఒకతని సహాయంతో మునుస్వామికి కల్లులో కలిపిన పిండా యిచ్చి చంపారట. అసలు కారిద్దర్నీ పోలీసులు పిలుచుకెళ్ళారట— జయిల్లో తోయడానికి.

తల్లిని చంపిన తండ్రికి తోడ్పడిన కొడుకు

వెళ్ళచ్చి అమ్మాళ్ అనే ఆమె సాధ్యమైనంతా గొడవ చేసి, పరువు నడిబజారులో పెడుతోందని ఆమె భర్త చిన్నస్వామి ఆమెను చేతులతో కొట్టి, కాళ్ళతో తన్ని నిలువునా చంపేశాడట. ఈ పనిలో అతని కొడుకు పెరుమాళ్ళు కూడా పాల్గొని, తండ్రికి సాయం చేసి, అక్కడ ఆ కాస్త సహాయంలో భాగం కావడం [illegible] గ్రామంలో జరిగింది.

* * *

సెట్టుపట్టు గ్రామానికి చెందిన మురుగేశ నాయకర్ కూతురు సరోజకు 3 నెలల క్రితం వివాహం అయ్యిందట. 25 సంవత్సరాల యీ సరోజ అత్తారిల్లంటే భయపడి, శోకవాళి సినిమాలల్లోలా అత్తగారు కాల్చుకుని తనని తింటుందని నమ్మకం పెట్టుకుని, అసలు అత్తారింటికి వెళ్ళనని పట్టుపట్టిందట. తల్లిదండ్రులు ఒప్పచెప్పి, ప్రయాణానికి అన్ని ఏర్పాట్లూ చేసేసరికి ఆమె ఉరిపోసుకుని చనిపోయిందట— అలాగే.....

* * *

రాబర్ట్ కెనెడీ హత్య సందర్భంలో సిర్హాన్ తరఫున వాదించడానికి బాల్‌రాజ్ తిరికా అనే న్యాయవాది ఢిల్లీనుంచి అమెరికా వెళ్తున్నారట. ఢిల్లీ బారు అయితే యీ బాల్‌రాజును సిర్హాన్ తరఫువారు తీసుకున్నట్టు వార్త!

* * *



కల్పకోట మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతున్న ఒక రోగికి ఉన్నట్టుండి వో చిన్న కోర్కె పుట్టిందట. అర్ధరాత్రి లేచి బయలు దేరాడట. ఎదురు వచ్చిన వో నర్సును, వో రోగినీ కత్తితో పొడిచి, తిన్నగా ఆడవాళ్ళ వార్డుకెళ్ళి, ఒక అమ్మాయిని ఎంచుకుని, పొడవబోయేసరికి సిబ్బంది వచ్చి పట్టుకున్నారు.

హత్యా నిపుణులు



రాబర్ట్ కెన్నెడి.

రాబర్ట్ కెన్నెడీ హత్యమీద రష్యా పత్రికలలో తీవ్రవిమర్శ చాలా జరుగుతోంది. ఈ హత్య అక్కడి (అంటే అమెరికాలోని) సమాజంలో పాతుకుపోయిన హింసా గుణానికి ప్రతీక నిదర్శనం అనే ధోరణిలో రాస్తున్నారు.

ఇది హృదయపూర్వకంగా చేసే విమర్శ కాదు. పోలికలదాకా వస్తే వాళ్లే అంత మంచి పరిస్థితిలో లేరు. అమెరికాలో గత అయిదేళ్లలో అయిదు, ఆరు రాజకీయ హత్యలు జరిగాయి. అక్కడ ఒక అతి చిన్న 'నాజీ' పార్టీ ఉంది. దాని నాయకుడిని అతని అనుచరుడే ఒకడు చంపాడు. నీగ్రో అతివాదులలో ఒకరినికూడా అతని అనుచరుడే హత్యచేశాడు. కెన్నెడీ సోదరులలో ఒకరిని కాస్ట్రో భక్తుడూ, రెండవ వారిని ఒక వెర్రివానర భక్తుడూ చంపాడు. మార్టిన్ లూథర్‌కింగ్‌ని ఒక అమెరికా—తుపాకి — మనిషి చంపినట్లు ఊహించవచ్చు.

పాశ్చాత్యదేశాల, అమెరికన్ స్థాయిలని బట్టి చూస్తే ఇది [illegible] జాబితాయే. అమెరికన్లు దానిని చూసి సిగ్గుపడుతున్నారు. కాని, రష్యాతో సరి తూగాలంటే వారు ఇంకా కొన్ని లక్షల మందిని, దొంగ విచారణల సహాయంతో, చంపవలసి వస్తుంది; వేరుగా వే కొన్ని డజన్లమందిని హత్య చెయ్యవలసివస్తుంది; ప్రభుత్వం సహాయంతో మరికొందరు డజన్లమందిని హతమార్చవలసి వస్తుంది. నేటి రష్యానాయకులు ఎందరో ఈ హత్యాకాండలో ఏదో ఒకవిధంగా పాల్గొన్నవారే.

1930 ప్రాంతాలలో రూజ్వెల్ట్‌ని హత్య చెయ్యపోయిన ఉదంతం గురించి 'ప్రావ్దా' రాసింది! రేడియో మాస్కో కూడా హిట్లరు పేరుని ఈ వాదంలోకి ఈడ్చింది.

1930 ప్రాంతం! ఈ కాలంలో స్టాలిన్‌చేత ఎందరు బలికాలేదు ?

పొలిట్ బ్యూరోలో సగం మందీ, సెంట్రల్ కమిటీలో 70 శాతం, పార్టీ కాంగ్రెసులో 80 శాతం నశించారు.

రూస్‌వెల్ట్‌మీద హత్యా ప్రయత్నం, ఒక పది హత్యలూ పయిలెక్కలతో సరి తూగలేవుకదా ?

మరణదండన : రివాల్వరు

అమెరికా సమాజ జీవనంలో 'రివాల్వర్ కాల్పులు' అతిసామాన్యం అయిపోయాయని ఇజ్వెస్టియా విమర్శించింది. సోవియట్ రష్యాలో కొంతకాలంముందు పార్టీలోపల వారిమధ్య వివాదాలనికూడా రివాల్వరు కాల్పులతో పరిష్కరించారు. మాజీప్రధాన మంత్రులనుంచి పార్టీ సెక్రటరీలదాకా ఇజ్వెస్టియా సంపాదకుడిని మినహాయించకుండా—ఈ విధంగా చంపివేశారు.......

ఇవన్నీ చట్టబద్ధమయిన హత్యలే. కాని కెన్నెడీలని ఎఫ్. బి. అయి. వారు పట్టుకుని హింసపెట్టి, దొంగ విచారణ జరిపి మరణశిక్షతో దండిస్తేమాత్రం ఏమి మెరుగు? ఇదీ హత్యకిందే లెక్కకదా?

1934 లో స్టాలిన్ సెర్జాయి కిరోవ్ హత్యద్వారా అధికారంలోకి వచ్చాడు. (ఈ హత్య స్టాలిన్ తన పోలీసుశాఖ మంత్రి శ్రీ యగోడా ద్వారా చేయించాడు.) కిరోవ్ రక్షకభటుడు బోరిసోవ్‌ని అతను ట్రక్‌లో ప్రయాణం చేస్తూ ఉండగా చంపించారు; ఆర్మేనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఖాండ్జియాన్‌ని బెరియా అతని ఆఫీసులో చంపాడు—ఇదంతా అధికారయుతంగా వెలువరించిన సమాచారం......



శ్రీ కోసిగిన్.

యుద్ధ విరమణ తర్వాత కాటిన్ అనే ఊరులో 5000 పోలిష్ సైనికులకు అసలు దొంగ విచారణకూడా ఇప్పించలేదు!

ఇదంతా ఊహాగానం కాదు. అధికార వర్గాలు చెప్పిన వివరాలమీద ఆధారపడినది. బెరియాని కొందరు పార్టీ నాయకులే చంపారని క్రుశ్చేవ్ స్వయంగా అన్నారు కదా?

నేటి నాయకులు బ్రెజ్నేవ్, కోసిగిన్‌లు కూడా అన్ని హత్యాకాండలలో పాల్గొన్నవారే. 'ద్రోహాలను ఖండించక పోవటం' కూడా ద్రోహమే అన్న సిద్ధాంతం అమలులోఉన్న కాలంలో వీరు పెద్దగా వచ్చారు.

ఈ మధ్య అధికారం పోయిన నాయకులని చంపటం లేదు నిజమే; కాని, నాయకులు ఒకరినొకరు హంతకులుగా ఖండించుకుని ఊరుకుంటున్నారు. మాలెన్కోవ్,

(64 వ పేజీ చూడండి)

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

జి. ఎమ్. ఆర్, ములుగు

బాంధవ్యంకన్న మిత్రత్వమే గొప్పదంటారు కొందరు ఎందుకని ?

మిత్రత్వంలో ఒకరి వ్యక్తిత్వాల్ని ఒకరు గౌరవిస్తూ సన్నిహితులవడం జరుగుతుంది. బాంధవ్యంలో సాధారణంగా ఒకరి లోపాలు ఒకరికి బాగా తెలిసి లోకువ చేసుకోవడమే జరుగుతుంది—అందుకని.

జి. వి. ఆర్, కాకినాడ

సుఖాలు కోరుకోడం తప్పా ?

కాదు కాని 'తుచ్ఛ సుఖముల్ మీపాలిట్నైతేనియల్' అన్నారు పెద్దనగారు

ఎమ్. ఎస్. ఎమ్, బరంపురం

కొందరు చాలా హాస్యంగా ఉత్తరాలు రాస్తారు అదెలా వస్తుందో ?

అందరికీ అబ్బే విద్యకాదది బ్రదర్. వెనకటికి విక్టర్ హ్యూగో తన పుస్తకం అమ్మకం ఎలా సాగుతుందోనని ప్రచురణ కర్తకి ఉత్తరం రాశాట్ట. '?' అని. ఆ ప్రచురణకర్త మాటకు తక్కువ తిన్నాడా '!' అని బదులిచ్చాట్ట అంత అందంగా ఉంటాయి కొందరు రాస్తే.

టి. ఎస్. ఆర్, ఆముదాల వలస

నాకు పెళ్లిచేసుకోవాలని ఉంది. కాని అడవిలో కాపరాని కెవరొప్పుకుంటా రక్కయ్యా ?

భార్యంటూ ఉంటే అడివైనా పట్నం అయిపోతుంది తమ్ముడూ, ఎవరో ఒకరు ఒప్పుకోక పోతారా?

కె. కె. వరంగల్లు

మేం ఇద్దరం ఎంతో అన్యోన్యంగా ఉంటాం...

బాగుంది—'వలపు సమంబగుట జన్మవాసన తెలియా' అదృష్టవంతురాలివి

పి. హెచ్. వి. ఆర్, రాజమండ్రి

మీరు కొన్ని ప్రశ్నలు సమాధానం యివ్వకుండా వదిలేస్తారా ?

అవును. బాగా తెలిస్తే విషయం గురించి మాట్లాడ్డం ఉత్తమం. లేకుంటే మౌనం ఉత్తమం— అని నా నమ్మకం బ్రదర్.

జి. వి. ఆర్, భువనేశ్వర్

నాకు మాట్లాడుతూండగానే కోపం వచ్చేస్తుంది. ఎదుటివారిని లెక్కచెయ్యకుండా వాలుగా అనేస్తాను...

నీ ఉత్తరం చదివాను. ఇలా అయితే స్నేహితులు సంగతి దేవుడెరుగు పలకరించడానికి మనిషి కూడా కరువవుతాడు —జాగ్రత్త. విసుగూ కోపం వస్తున్న సూచనలు కన్పించగానే మాట్లాడ్డం మానేయడమే మందు. అలవాటు చేసుకో తమ్ముడూ.

పి. వి. ఆర్, విశాఖపట్నం

మెయిన్‌రోడ్డుకి దారేటు ?

ముందు ఎడంకి మళ్లి తిన్నగా వెడితే కొంత సేపటికి అదే వస్తుంది—అడ్డంగా అన్నాట్ట— వెనకట కో పెద్దమనిషి. అలానే చేసి చూడు బ్రదర్.

జె. ఎస్. డి, పిండిప్రోలు

కొందరు తమ రోగాలని ఎంతగా వర్ణిస్తారో వింటే ఆశ్చర్యం వేస్తుంది...

అంతేమరి. తన జబ్బు గురించి మాట్లాడుతున్నప్పుడు వినిపించే వక్తృత్వధోరణి మరెక్కడా కనిపించదు.

డి. పి, నెల్లూరు

మీ పేరుతో ప్రచురింపడిన కథలు మీ స్వంతం కావనీ మీవారు వ్రాసిన కథలకు మీ పేరుతో ప్రచురిస్తారనీ వ్రాశారని మా స్నేహితురాలంటోంది నిజమా? కాదా ?

అలా రాసిన మాట నిజమే. లేకుంటే ఏం చెయ్యాలి? ఈ కథ మీవారు రాశారా మీరు రాశారా! అంటే నేనే రాశానంటే నమ్మని వారికెలా బదులు చెప్పడం? బదులు చెప్పి తలబద్దలు కొట్టుకునే కంటే లేదంటే పోతుందిగా సోదరీ, నిజం తెలిసినవాళ్లకి ఎలాగా నిజం తెలుసు. నమ్మదలచని వాళ్లని ఎలాగా నమ్మించలేం. అందుకే అలా వేళాకోళంగా జవాబిచ్చాను.

వి. ఏ. డి, హైదరాబాదు

పి. యు. సి. పాసయ్యాను. ఇంట్లోనే ఉండి చేసేపని ఏదైనా చేయాలని ఉంది...

నీ లేఖ చదివాను సోదరీ. నీలాంటి అవస్థలలో ఉన్న సోదరీమణుల కోసమేనా సంఘసేవా సంస్థలు పార్ట్‌టైము ఉద్యోగాలు చూపిస్తే బాగుండును.

ఎస్. ఎస్. ఎన్, పిఠాపురం

ఏమండీ రామలక్ష్మిగారూ మీ ప్రశ్నలకు జవాబు లివ్వడానికి మీరు మీ శ్రీవారి సలహాలు అడుగుతారటగా ? నిజమేనా ?

టగాగమాలకి జవాబులు చెప్పడం తెలీక పోతేగా, మీ కెవరు చెప్పారటా?

కె. ఆర్, కామారెడ్డి

అవసరమయంలో స్నేహితులూ శ్రేయోభిలాషులూ ఆదుకుంటారుగాని దగ్గరబంధువులు మనలను కన్నెత్తి చూడరని అనుకుంటాను మీరు నామాటతో ఏకీభవిస్తారా?

నువ్వన్నది నిజం నిజం. స్నేహితులకీ శ్రేయోభిలాషులకీ నీవు ప్రస్తుతం తేరుకోవడం కావాలి. చుట్టాలకి భూతభవిష్యత్‌లలో నీ వనుభవించిన దాని ఫలితం ఏమిటో కావాలి. మరి వీరి దృక్పథానికి వారి దృక్పథానికి తేడా ఉండడం సహజమే కదా?

మాలతీ చందూర్ మీకేమవుతారు ?

ఒకటే కులం! పత్రికా కులం!! కాక స్నేహితులం.

యస్. వి. ఎమ్. కె, అనంతపురం

నేనొక అమ్మాయిని ప్రేమించాను. ఆ అమ్మాయినే పెండ్లి చేసుకోవలయును అనుకొంటిని. కాని అమ్మాయి ఇంటిలో వాళ్ళు మా యింట్లోవాళ్ళు ఈ పెండ్లికి ఒప్పుకొనడంలేదెందుకు! నన్నేం చెయ్యమంటారు ?

ఇదెంతవరకూ నిజమో నాకు తెలియదు. ఆంధ్రదేశపు తల్లితండ్రులకి ప్రేమవివాహాలు గిట్టవేమో అనిపిస్తుంది. ఇలాంటి లేఖలు చూస్తే' వయస్సుండి ఆర్థికంగా ఒక వ్యక్తిని పోషించ కల సామర్థ్యం ఉండి, ఇద్దరికీ నచ్చితే.. పెద్దల సమ్మతి ఒప్పుకోవడమే.. ఒకవేళ వారు ఒప్పుకోకపోయినా 'వారి కోసం కట్నంతే' అంటూ అమ్మాయికి తిలోదకాలివ్వక ధైర్యంగా పెళ్లి చేసుకోవాలి.—ఏం చెయ్యాలన్న మీ ప్రశ్నకి జవాబు ఇది.

ఎ. కె. ఎస్, నాగార్జున సాగర్

నిదానమే ప్రధానం అంటారు కొందరు ఆలస్యం అమృతంవిషం అంటారు కొందరు వీటిలోని అంతర్యం ఏమిటి ?

పిడుక్కీ బియ్యానికీ ఒకటే మంత్రంలా— కాదు వీటి అర్థం. ఆయా సమయాలను బట్టి అంటారు. కొన్ని పనులు ఆలస్యం చేస్తే చెడతాయి. కొన్ని ఆలోచించకపోతే చెడతాయి —అంతే.

జి. ఎస్. ఆర్, హైద్రాబాదు

పేరున్న రచయితల చెత్త కథల్ని సహితం ఎన్నికచేస్తున్న సంపాదకులు కొత్త వారి మంచి రచనలనికూడా ఖాతరు చెయ్యడంలేదు. అవునంటారా ?

ఏం మీ కథ తిరిగి వచ్చిందా?! సంపాదకులు కొత్త రచయితలని ఖాతరు చేయకపోతే—ఇంత మందెలా వస్తారు మహాశయా?



([illegible] సంచిక [illegible])

[illegible] శ్యామల [illegible] ... [illegible] ... [illegible] కురుస్తున్నాయి. [illegible] వర్షం పెద్దదయింది. [illegible] బిందువులన్నీ కలిసిపోయి ధారలుగా పడుతున్నాయి.

"నువ్వు నా మాటలు వినటం లేదు శ్యామూ!" అంతవరకూ దూరంగా కూర్చుని [illegible] మాట్లాడుతున్న జగన్నాథం ఆగి అన్నాడు.

"వింటున్నాను. చెప్పు".

జగన్నాథం లేచి దగ్గరగా వచ్చి ఆమె భుజం చుట్టూ చేతులుంచి తన వైపుకి త్రిప్పుకున్నాడు. "ఏదో ఆలోచిస్తున్నావు"

"ఇవాళ వాని పుట్టిన రోజు." అతని భుజం మీద తల వాల్చుకుని మెల్లిగా అంది.

ఆమెను దగ్గరగా లాక్కున్నా దతను [illegible] [illegible].

"వర్షం తగ్గిపోని వెళ్దాం." అని [illegible] తన ముఖం [illegible] [illegible].

"ఎక్కడికి?"

"నువ్వు వెళ్ళి చూడాలనుకుంటున్న చోటికి." జగన్నాథంకి ఎప్పటికప్పుడు ఆమె హృదయంలో [illegible], [illegible] కోరిక అర్థమవు[illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

"నిజంగానా?" ఒక క్షణం ఆమె ముఖం ప్రకా[illegible]. మరుక్షణం కనులు నీరవంగా [illegible] [illegible]. "[illegible] [illegible] [illegible]."

"[illegible] [illegible]. [illegible]."

"[illegible] [illegible] [illegible]." శ్యామల [illegible] అంది. "[illegible] వెళ్ళాను. ఒక్క [illegible] నిముషాలు...... [illegible] [illegible] [illegible] వెంటనే [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]."

[illegible] [illegible] [illegible] [illegible]. "[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]."

"[illegible] [illegible] [illegible]?" జగన్నాథం [illegible].

ఆమె [illegible]. "[illegible] [illegible] ఒక్క [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]."

"నువ్వు ఆ పని చేయకుండా [illegible] [illegible] [illegible] [illegible]."

శ్యామల ఒక క్షణం అతని కళ్ళలోకి [illegible] [illegible] వాల్చేసింది.

"నువ్వు బట్టలు మార్చుకునిరా. ఈలోగా వర్షం తగ్గుతుంది" జగన్నాథం మరేమి అనకుండా ఆమెను లోపలికి పంపేశాడు.

[illegible] [illegible] మధ్య కారు [illegible]. ఆమె మనసులో ఏముందో ముందే తెలుసునన్నట్లు నవ్వి చూశాడు. ఒక క్షణం సిగ్గుపడి చూసి చివరికి కారు దిగింది శ్యామల. జగన్నాథం వెనకాల దిగి [illegible]. [illegible] [illegible] బొమ్మలు బట్టలు, [illegible] [illegible] కొంది. [illegible] [illegible] [illegible] [illegible] కారులో [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

"నాకు నచ్చినవి యింకా చాలా ఉండిపోయాయి" శ్యామల అతన్ని చూసి చిరునవ్వు నవ్వింది.

"అబ్బ! ఎన్ని రోజులకి నీ ముఖాన సహజమయిన నవ్వు చూసాను." జగన్నాథం కూడా నవ్వి కారు స్టార్టు చేసాడు.

తరువాత దారిలో యిద్దరూ మౌనంగానే ఉండిపోయారు. జగన్నాథంకి ఆమె ఆలోచనలని భంగం చేయడం యిష్టం లేకపోయింది.

కాని యింటి ముందు ఆగిన తరువాత ఒక్క చూపులో ఆమె ముఖం తెల్లగా పాలిపోయింది. యింట్లో ఎవరో క్రొత్తవాళ్లు కనపడుతున్నారు. రమణమూర్తిది కాకుండా వేరేవరిదో నేమ్‌ప్లేట్ ఉంది బయట.

కారు ఆగడం చూసి యింట్లో నుండి ఎవరో బయటకి వచ్చారు.

"త్వరగా పోనీ. యిక్కడ యింక ఉండద్దు." శ్యామల అంది.

వీధి చివర ఆపి జగన్నాథం క్రిందికి దిగాడు. "నేనిప్పుడే వస్తాను కూర్చో.' అని.

"వద్దు. వెళ్లద్దు." శ్యామల అతని ఉద్దేశ్యం గ్రహించింది.

జగన్నాథం విననట్లు వెళ్లిపోయి అయిదు నిముషాల తరువాత తిరిగి వచ్చాడు. శ్యామల ఆత్రతగా చూసింది కాని అతను ఏమీ చెప్పలేదు.

యింటికి మళ్లా వెనక్కి వచ్చిన తరువాత చెప్పాడు. "అద్దె కిచ్చాడుట. అతను ఎక్కడుంటాడో వాళ్లకి తెలియదు. డబ్బు అతని ఎకౌంటుకి బేంక్‌లో కడుతున్నారు. ఎడ్రసు యివ్వలేదు."

శ్యామల చాలా అర్థం చేసుకుంది.

"నాకేదయినా ఉద్యోగం చూసిపెట్టు. కాలక్షేపంగా ఉంటుంది."

"ఏం చేద్దామని ఉంది?"

"బి.ఇడి. చదువుతాను." ఆలోచించి అంది.

"ట్రైనింగ్ అక్కర లేకుండానే దొరుకుతుంది. ఈ సిటీ నిండా చాలా ప్రైవేటు స్కూళ్లు ఉన్నాయి." జగన్నాథం ఒప్పుకున్నాడు.

"అయితే త్వరలో చూసిపెట్టు." శ్యామల నిర్లిప్తంగా అని అతనివైపు చూడకుండా అక్కడ నుంచి వెళ్లిపోయింది.

సజలమయిన ఆమె కనుల మెరుపు జగన్నాథం చూడలేదు.

* * *

అక్కడికి రమణమూర్తి వచ్చి సంవత్సరం తిరిగి పోయింది. అతను వద్దనుకున్నా చుట్టుప్రక్కల అందరికీ అతనే డాక్టరయిపోయాడు. ప్రొద్దున్న వూరంతా చుట్టిరావడం అవసరమయితే రోగుల్ని చూడటానికి దగ్గర వూర్లకి నడచి వెళ్లటం కూడా తప్పటం లేదు. సాయంకాలం పొలాల గట్ల వెంబడి కొడుకుని తన కూడా నడిపించి వాహ్యాళికి వెళ్లటం అతనికి యిష్ట మయిన పనులలో ఒకటి.

జ్ఞాపకాలు మనసులో వెనుకబడి పోతున్నాయి. ఆ రోజు సాయంకాలం రమణమూర్తి ఒక్కడే బయటకి వెళ్లి చీకటి పడుతూండగా యింటికి తిరిగి వచ్చాడు. యింటి ముందు నలుగురయిదుగురు కూర్చుని తీరికగా మాట్లాడుకుంటున్నారు.

"బాబుగా రొచ్చారురా. వెగండి." ఒకడు అతను దగ్గరగా రావటం చూసి నోట్లో వెలుగుతున్న చుట్ట పారేసి నిల్చున్నాడు.

"ఏమిటి నాగన్నా?" అడిగాడు.

"మా బామ్మరది సింహాచలంకి అమ్మోరేసిందండి. యియ్యాల వుష్ణం జోరుగుందట. పనిలో కెల్లొద్దంటే యినలేదు. ఆడ ఉన్నట్టుండి క్రింద పడ్డాటండి. స్పృహలేదు. యిదిగో యీళ్లు మీకాడకి మోసుకు వచ్చారు."

"చూద్దాం పద."

"వరండాలో పండబెట్టామండి."

"లాంతరు సరిగా చూపించు." రమణమూర్తి వంగి బల్లమీద స్మారకం లేకుండా పడిఉన్న మనిషిని అనుమానంగా చూసాడు.

ఒక్క చూపులోనే అతనికి అదేమిటో అర్థమయిపోయింది.

"నాగన్నా! ఈ మనిషికి కావలసిన వాళ్లు మరొకరు ఉండి మిగిలిన వాళ్లు వెళ్లిపోవచ్చు. వీడికి మశూచి లాగుంది."

"ఓయ్. అంతేనంటారా? యింట్లో ఆడోళ్లు కూడా అదే భయపడుతున్నారండి." వాడి భయంలో అమాయకత్వం నిండింది.

"యిది అంటువ్యాధి. నీణ్ణి యింటికి తీసుకు పోకూడదు. యిలాగే పెద్ద హాస్పిటల్‌కి తీసుకు పొండి."

"అదెలాగండి బాబయ్యా! మీకు తెలుసుగదా ఆసుపత్రి సుట్టుప్రక్కల లేదు. మీారే వైద్యం సెయ్యండి. భగమంతుడి నాటి వోరు." వాడు బతిమాలుతూంటే ఎలా నచ్చచెప్పాలో తెలియ లేదు అతనికి. ముందు తన యింట్లో నుంచి పంపేయాలని భయపడ్డాడు.

"బాబూ! వూరికి చివరుందండి యీడిల్లు. క్రొత్త వసారా దింపాం దూరంగా. అందులో ఉంచి వైద్యం చెయ్యండి మారాజా!" వాడు కాళ్ల మీద పడటానికి కూడా వెనుదీయలేదు.

రమణమూర్తి ఆలోచించాడు. ఆ మనిషున్న స్థితిలో హాస్పిటల్ వరకూ చేరగలడని తోచలేదు. "సరే ముందు యిక్కడి నుంచి తీసుకుపొండి ఎలా తీసుకువెళ్తారు?" "చేతుల మీద మోసుకుపోతాం. అరే ఎంకా పట్టరా." వాడు రమణమూర్తి వైద్యం చేస్తాడేమోనని ఉత్సాహంగా అన్నాడు.

వాళ్లు ఆ మనిషిని తీసుకుని పోయారు.

రమణమూర్తి యింట్లో పనివాడిని పిల్చి కేకలేసాడు. వాళ్లని యింట్లోకి రానిచ్చినందుకు. "నాకేం తెల్సండి. మనిషికి స్మారకం లేదని పండబెట్టమన్నానండి." వాడు భయపడుతూ జవాబిచ్చాడు.

"సరేలే. ముందు వెళ్లి కరణంగారిని ఉన్న పళాన రమ్మని పిలచుకురా." వాడిని పరుగెత్తించాడు. తరువాత లోపల సుఖంగా నిద్రపోతున్న కొడుకుని చూసి సంతృప్తిగా నిట్టూర్చి మళ్లీ యింటి బయటికి వచ్చి నిల్చున్నాడు.

పది నిముషాలలో దూరంగా హరికెన్ లాంతరుతో యిద్దరు మనుషులు వస్తూ కనిపించారు. అతను ఎదురు వెళ్లాడు.

"కరణంగారూ. నాగన్న బావమరదట. వాడికి మశూచి. మీకు తెలుసు కదా. విష్ఫోటకంలా దూరానికి అంటుకుంటుంది. ఎవరినీ పిలయినంతవరకూ దగ్గరకు చేరనీయకండి. నా దగ్గర మందులేవీ లేవు. వూళ్లో ఉంచడం అంత మంచిది కాదని పిస్తోంది. నేనిప్పుడు బస్సులో ఏలూరు వెళ్లి అంబులెన్సు పంపడానికి వీలవుతుందేమో అడుగుతాను." గబగబా చెప్పాడు.

"అలాగే లెండి నేను చూసుకుంటాను." కరణం అన్నాడు. "మరి వాడి సంగతేమిటి యిాలోగా."

"నేనేమీ చెయ్యలే నిప్పుడు. మరెవ్వరినీ దగ్గరకు చేరనీయకండి. అంతకు మించి చేయ గలిగింది లేదు."

రాత్రికి రాత్రే రమణమూర్తి ఏలూరు వెళ్లి తమ వూళ్లో మశూచి కేసు ఒకటి ఉన్నాడని చెప్పాడు. వాళ్లు మిగిలిన రోగులుండేచోట అంటువ్యాధి రోగిని జేర్చుకోడానికి సందేహించి వీలుకాదన్నారు.

"అయితే దూరంగా ఏమయినా గది ఖాళీ చేసయినా చేర్చుకోండి. చెప్పడం వరకే నా బాధ్యత" రమణమూర్తికి కోపం వచ్చింది.

చివరికి వాళ్లు దానికి ఒప్పుకున్నారు. కాని తెల్లవారేదాకా అంబులెన్సు కుదరలేదు. డ్రైవరు అందుబాటులో లేడనో, రిపేరులో ఉందనో చెప్పారు.

అతను చేసేదేమీలేక తెల్లవారుజామున తను ఒక్కడే కావలసిన మందులన్నీ కొని తిరిగి వచ్చేసాడు. వాళ్ల వూరికి మరికొంచెం దగ్గర్లోనే చిన్న గవర్నమెంటు హాస్పిటల్ ఉంది కాని అక్కడ అప్పుడప్పుడు గ్లూకోజు కూడా దొరకదని అతనికి తెలుసు. అందుచేత అక్కడికే తీసుకు వెళ్లమని చెప్పలేక పోయాడు.

రమణమూర్తి వచ్చేసరికి రాత్రి మనిషి చనిపోయి ఉన్నాడు. ప్రొద్దున్న ఏడు గంటలకి అంబులెన్సు వచ్చింది. దానితో ఒక నర్సు, డాక్టరు కూడా వచ్చారు.

వూళ్లో అందరికీ వాక్సినేషను చేయించి అంతకు మించి చేసేదేమీ లేక వాళ్లు తిరిగి వెళ్లిపోయారు.

రెండు రోజుల తరువాత యింకొక మనిషికి సూచనలు కనిపించాయి. రమణమూర్తి తను ఆ మనిషి దగ్గర ఉండిపోయి మరొకరిని ఏలూరు పంపాడు. ఈసారి ఆంబ్యులెన్సు వెంటనే వచ్చింది సాయంకాలంకి. ఆ మనిషిని అందులో పంపేసి రమణమూర్తి యింటికి తిరిగి వచ్చేసరికి చీకటి పడింది. అతనికి వ్యాధి కార్చిచ్చులా వ్యాపిస్తుందేమోనని భయంగా ఉంది మనసులో. తనా వూరు వదిలిపెడితే మంచిదేమోనని కూడా ఒక క్షణం ఆలోచించాడు. అంత స్వార్థానికి అతని వృత్తి ధర్మం అంగీకరించలేదు.

యింటికి వచ్చేసరికి పనివాడు పిడుగులాంటి వార్త వినిపించాడు.

"అబ్బాయిగారికి వుష్ణంగా ఉందండి. మీరు

ఎప్పిన ఏళ నుండి పడుకునే ఉన్నారు.'' రమణమూర్తి కోపంలో ఎడిని కొట్టినంత పని చేసాడు. తనకి వెంటనే కబురంపలేదని. అతను ప్రొద్దున్ననగా యింట్లోనుంచి వెళ్ళి అప్పుడే తిరిగి వచ్చాడు.

నాని శరీరం కాగుతోంది. వేడితో నిద్రపోతున్నాడు. రమణమూర్తికి రక్తం స్తంభించిందేమో అన్నంత నీరసం వచ్చింది. అప్పటికే రాత్రి చీకటిపడి చాలా సేపయింది. ఏలూరు వెళ్ళే ఆఖరి బస్సు కూడా వెళ్ళిపోయి ఉంటుంది.

''మామూలు జ్వరమే కావచ్చు. తనెందుకు అనవసరంగా భయపడాలి? రమణమూర్తి ధైర్యం తెచ్చుకున్నాడు. అయినా రాత్రంతా జాగారం చేసాడు భయంతో. చివరికి తెల్లవారు జామున మగతగా నిద్రపట్టేసి మళ్ళా మెలకువ వచ్చేసరికి ఎండ వచ్చేసింది.

అతని జీవితంలో ఆశ అన్నది ఏ మూలాలయినా మిగిలి ఉంటే అది ఆ క్షణంలో చచ్చి పోయింది.

నానికి జ్వరం 105 డిగ్రీలుంది. వంటిమీద అక్కడక్కడ తెల్లగా, ఎర్రగా పొక్కులు కనపడుతున్నాయి.

''భగవంతుడా! నాకున్న ఒక్క ప్రియమయిన వస్తువుని కూడా చివరికి దూరం చేస్తున్నావా!'' అతని చేతులు కంటినీరు తుడుచుకోడానికి కూడా సత్తువ కోల్పోయాయి. చివరికి ఏదో ధైర్యం తెచ్చుకుని కొడుకు మంచం ఆదీ మార్చి చివర గదిలో ఉంచాడు. పనివాడిని యింటికి పొమ్మని పంపేసాడు.

ఆ మొదటి క్షణంలోనే నాని బ్రతకడనే అపనమ్మకం ఏదో పీడించింది. మధ్యాహ్నంకి ఏలూరు పంపిన వ్యక్తి తిరిగి వచ్చి అంబులెన్సు రిపేరుకి పోయింది. వచ్చిన తరువాత పంపుతాననే చావు కబురు తెచ్చాడు.

ఇతర ప్రయత్నాల ద్వారా హాస్పిటల్‌కి తీసుకుపోడానికి ప్రయత్నించడం కన్న తన దగ్గరున్న మందులతో అక్కడే మృత్యువుతో పోరాడటం మంచిదని నిశ్చయానికి వచ్చాడు రమణమూర్తి. ఎక్కడయినా చేయగలిగింది ఒక్కటే.

క్రమంగా అప్పటికే నాని బ్రతుకుతాడనే ఆశ అతనిలో హరించి పోయింది ఏదో దివ్యజ్ఞానం తెలిసిన వ్యక్తిలా. మనసు రాయి చేసుకుని నిబ్బరంగా ఉండిపోయాడు. కరణం, వాళ్ళు చూడటానికి వచ్చారు తెలిసి.

''రాకండి.'' రమణమూర్తి బ్రతిమాలాడు. ''మీరు చెయ్యగలిగితే ఒక్క సహాయం చేయండి. ఒక టెలిగ్రాం యిస్తాను. ఎవరయినా మనిషిని పంపి అది వెంటనే వెళ్ళేలా చూడండి.'' ''నేనే వెళ్తాను. యిటివ్వండి.'' ఆయన మర్యాదగా అన్నాడు.

రమణమూర్తి జగన్నాథం ఎడ్రసుకి శ్యామలని వెంటనే రమ్మని వ్రాసి యిచ్చాడు. ఎంత కాదనుకున్నా తమ యిద్దరి రక్తం పంచుకుని పుట్టాడు వాని. అవే ఆఖరి క్షణాలుగా భగవంతుడు శాసిస్తే ఆమెకి ఆఖరి చూపులు దక్కే అవకాశం కల్పిం

సంస్కారానికి...

చడం న్యాయం అని తోచింది.

మరునాడు మధ్యాహ్నంకి హాస్పిటల్ కారు ఏదో వచ్చింది. రమణమూర్తి పంపనని చెప్పేసాడు. అతనికి మొండి ధైర్యంగా ఉంది. 'బహుశ నాని చచ్చిపోతాడు. అంతకు మించి భగవంతుడు ఏమీ చేయలేడు.'' అనుకోగలిగిన నిర్లక్ష్యం వచ్చింది.

శ్యామలకి రమణమూర్తి టెలిగ్రాం అందేటప్పటికి జగన్నాథం వూళ్ళో లేడు. బిజినెస్ మీద దగ్గర వూరు వెళ్ళాడు. ఆ రోజే రావాలి. ఆమె అతనికోసం ఆగలేక పోయింది. యింట్లో చీటి వ్రాసి ఉంచి టెలిగ్రాం మీద ఎడ్రసు తీసుకుని అక్కడి నుంచే టాక్సీలో సరాసరి బయలు దేరింది వెంటనే.

'నాని కేమయి ఉంటుంది? తన మీద కోపంతో కసి తీర్చుకోడానికి భర్త అటువంటి టెలిగ్రాం యిచ్చి ఉంటాడేమో అనే ఆశ లోపల మిణుకు మంటోంది.

ప్రొద్దుగూకే సమయానికి టాక్సీ వూరికి చేరుకుంది. రోడ్డుకి ఫర్లాంగు దూరంలో ఉంది యిల్లు ఎవరో దారి చూపించారు. అంతవరకూ ఉన్న నిబ్బరం కూడా సడలి పోయింది శ్యామలకి. అడ్డంగా ఉన్న పొలాలమ్మట పరుగెత్తింది. శరీరం అంతటా వణికి పోతోంది. మట్టి పెళ్లలు కాళ్ళకి తగిలి మధ్యలో ఒకసారి పడి లేచింది. కళ్ళకి మనుష్యులు దూరంగా అస్పష్టంగా కనపడుతున్నారు యిద్దరో ముగ్గురో. దగ్గరగా వచ్చేసరికి యింటి ముందు మంచం కనబడుతోంది మసకగా.

ఆమెకి కాళ్ళు గాలిలో తేలిపోతున్నాయి అనిపించింది.

సరిగా పది గజాల దూరంలో ప్రమాదం శంకించినట్లు గభాలున ఆగిపోయింది.

రమణమూర్తి మోకాళ్ళమీద తల ఆన్చుకుని క్రింద కూర్చున్నాడు దూరంగా. వూళ్ళో నలుగురు మనుష్యులు అతనికి సహాయంగా వచ్చారు. ''బాబూ! ఆ అమ్మ ఎవరో వచ్చారు చూడండి.'' వాళ్ళే చెప్పారు.

రమణమూర్తి తల యెత్తి చూసాడు. ఆ



క్షణంలో శ్యామలని చూసిన వాళ్ళెవరూ ఆమెలో ప్రాణం ఉందని అనుకోలేరు.

అతను లేచి ఎదురుగా వెళ్ళాడు.

'నాని కేమయింది?' ఆమె అడిగా ననుకుంది. వణకుతున్న పెదవుల మధ్య నుండి శబ్దం ఏదీ రాలేదు.

''అంతా అయిపోయింది శ్యామలా. నాని నీకూ, నాకూ యిద్దరికీ మిగుల లేదు.'' రమణమూర్తి మాటలు అతి సాధారణంగా వచ్చాయి.

ఆమె వినిపించుకోలేదు. అతన్ని చేత్తో ప్రక్కకి త్రోసేసి ఒక్కసారి మంచం దగ్గరగా పరుగెట్టి చూసింది.

ఆమె ఆఖరిసారి చూసినప్పుడు నాని రెండేళ్ళ వాడు. ముద్దుగా ఆరోగ్యంగా ఉండేవాడు. మంచం మీదున్న శరీరం యింకా పొడవుగా ఉంది. ముఖం భయంకరంగా....

''వీడు నాని కాదు. నాకు నానిని చూపించండి'' మాటలలో ఏడుపు మిళితమయి పోతూండగా భర్తని గట్టిగా వాటేసుకుంది. అతను ఆమెను అసంకల్పంగానే గట్టిగా పట్టుకుని దూరంగా ఒకడుగు వేసాడు.

'పాపం తల్లి గావును. కొంచెం ముందు వచ్చి ఉంటే ఆఖరి చూపులు దక్కేవి. అక్కడున్న వారిలో వారు అనుకుంటున్నారు.

అప్పటికి సత్యం గ్రహించిన దానిలా శ్యామల భర్త చేతులలో నుంచి విడిపించుకుని 'నానీ!' అని గొంతుక బద్దలయేలా అరచి మంచం దగ్గరకి పరుగెట్టి మీద పడింది.

శ్యామల గుండెలో బాధ శరీరంలో ప్రతి అణువును చీల్చుకుని బయటికి వచ్చింది.

''ముట్టుకోకు శ్యామలా!'' రమణమూర్తి ఆమెను బలవంతంగా దూరానికి లాక్కుని వచ్చాడు. కడుపుకోత ఎవరికయినా ఒకటే. సంఘంలో పతితకయినా, పునీతకయినా, చదువుకున్న సంస్కారికయినా బాధ ఒకటే. అది వ్రాయాలని ప్రయత్నించడం అప్రయత్నం.

''బాబూ! కరణంగారింటికి తీసుకుపొండి ఆడోళ్ళు అన్నీ చూసుకుంటారు.'' ఒకతను అన్నాడు చివరకి.

రాత్రి గడిచింది.

ప్రొద్దున్న ఏడు గంటలవేళ జగన్నాథం వెతుక్కుంటూ వచ్చాడు కారుమీద. ''శ్యామలను తీసుకు వెళ్ళండి. యిక్కడ చేసేదేమీ లేదు.'' రమణమూర్తికి అంతవరకూ కొడుకు పోయినందుకు ఏడ్పులేదు. కాని అప్పుడు మాత్రం కంఠం పూడుకు పోయింది.

తరువాత యిద్దరాడవాళ్ళు శ్యామలను పట్టుకుని జాగ్రత్తగా కారు ఎక్కించారు. ఆమె భర్త అక్కడే ఉన్నాడన్న సంగతి కూడా మరచిపోయింది.

''నాని చచ్చిపోయాడు. నా మూలంగానే.'' జగన్నాథంని గట్టిగా పట్టుకుంది. ఒక్క రాత్రి వేదనలో శ్యామల రూపురేఖలు మారిపోయాయి. ముఖం పీక్కుని పోయింది. కళ్ళు ఎర్రగా, లోపలికి పోయి శరీరం పడిన శ్రమనంతనీ తమలో



సంసారానికి...

యిముడ్చుకున్నాయి.

జగన్నాథం ఒక క్షణం ఏ నిశ్చయం లేనివాడులా చూసి చివరికి రమణమూర్తి దగ్గరగా వచ్చాడు. అతని చూపులు మాటలకి అతీతమయిన సందేశం ఏదో అందజేయాలని ప్రయత్నించాయి.

చివరకి అతని పెదవులు కదిలి మాటలు బయటకి వచ్చాయి. "మీరు కూడా రండి."

రమణమూర్తి పెదవులు జవాబుగా సాగి నవ్వ డానికి ప్రయత్నించాయి. జగన్నాథం క్షణంలో వెనక్కి తిరిగి వెళ్లి కారులో కూర్చున్నాడు.

కారు వెళ్లిపోయిన దుమ్ముకూడా అణగారి పోయేవరకూ రమణమూర్తి చూస్తూ నిలబడి పోయాడు.

*　　*　　*

కాలం ఎవరి కోసమూ ఆగదు. పుట్టుకకి సంతోషించడం, చావుకి ఏడ్వటం తాత్కాలికం. మరపు భగవంతుడు మన కిచ్చినవరమే. చివరికి మిగిలేది మన స్వార్థం.

శ్యామల కొడుకుకోసం నెల రోజులు ప్రతి రోజూ ఏడుస్తుంది. తరువాత గుర్తుకి వచ్చి నప్పుడు మాత్రమే ఏడుస్తుంది. కొన్నాళ్లకి కొడుకు పుట్టిన రోజూ, చచ్చిపోయిన రోజులలో మాత్రం ఏడుస్తుంది. మరికొన్ని సంవత్సరాలకి జీవితంలో క్రొత్తగా వచ్చే ఏడుపుతో సమంగా మిశ్రితమయిపోయి చివరకి తన కొక కొడుకు చిన్నప్పుడే చనిపోయాడనే సత్యం మాత్రం గుర్తు చేసుకుంటుంది.

ఈ సత్యం ఎవరికయినా యింతే.

శ్యామల పేరున జగన్నాథం ఎడ్రసుకి ఒక కవరు వచ్చింది. జగన్నాథం అందుకుని ఒక క్షణం సందేహించి తనే విప్పి చదివాడు.

శ్యామలా!

యిందులో మరొక కాగితం ఉంది. అందులో మరెవ్వరితోనయినా నీ వివాహానికి అడ్డులేకుండా నా సమ్మతి తెలియజేస్తూ వ్రాశాను. నేను మరొక రెండు నెలలలో యీ దేశం విడిచిపెట్టి వెళ్లి పోతున్నాను.

జరగ వలసినదంతా అయిన తరువాత తప్పు ఎవరిదయినా ఒకటే. మన యిద్దరి మధ్య భూమి బీటలు తీసి యిద్దరినీ దూరం చేసింది. యిప్పుడు మన యిద్దరం ఒకరి నొకరు అందుకోడానికి చేతులు చాచి ప్రయోజనం లేదు. నాని జ్ఞాపకాలతో యిక్కడ నేను బ్రతకలేను.

జగన్నాథంతో వివాహం మారిందని ఒప్పు కున్నానని చెప్పు. యింతకంటే ఏమి వ్రాయ టానికయినా అశక్తుణ్ణి.

రమణమూర్తి.

జగన్నాథం రెండవ కాగితం విప్పి చూసి జేబులో పెట్టుకుని తను చదివిన కాగితం చింపి ముక్కలు అవతల పారేశాడు.

(అయిపోయింది)

వారఫలం

23-8-1968 శుక్రవారం మొదలు 29-8-1968 గురువారం వరకు

మేషం : ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాలవల్ల ముమ్ముందుకూడా లాభయోగం ఉంటుంది. వృత్తిలో పోటీవారితో పోటీ పెరుగుతుంది. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు:—ఆరోగ్యం బాగా ఉంటుంది. అలంకరణకోసం వ్యయం జరుగుతుంది.

వృషభం : మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వారంమధ్యలో వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీకృషి రాణిస్తుంది.

స్త్రీలకు:—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిధునం : వృత్తివ్యాపారాల్లో మీకార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా వుంటుంది. ప్రయాణాలు ఫలిస్తాయి.

స్త్రీలకు:—సంతోషకరమైన వార్తలను వింటారు. దైవ కార్యాలు నెరవేరుతాయి.

కర్కాటకం: భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభించగలవు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

సింహం: మీ ఆత్మవిశ్వాసమే అన్నివ్యవహారాల్లోనూ అనుకూలతను సాధించగలదు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు.

స్త్రీలకు:—ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కన్య : లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం మంచిది తగదు. వారంమధ్యలో వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలు పొందగలరు.

స్త్రీలకు:—కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

తుల : వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారంమధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది.

స్త్రీలకు:—ఆరోగ్యం బాగా ఉండదు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

వృశ్చికం : వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీకృషి రాణిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు. దైవ కార్యాలు నెరవేరుతాయి.

స్త్రీలకు:—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు : వృత్తివ్యాపారల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతనవ్యవహారాలు లాభిస్తాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

మకరం : వారం ప్రారంభంలోనే వృత్తివ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. ఉద్యోగంలో ఇతరులని విశేషంగా నమ్మడం తగదు. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారల్లో కార్యభారం పెరుగుతుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.


కుంభం : ఫలితం మాట యెలాగున్నా, ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది. ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది.


స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మీనం : మీకు ఇష్టం లేకపోయినా, యితరుల వ్యవహారాల్లో జోక్యం చేసికోవలసి వస్తుంది. అలంకరణ కోసం వ్యయం చేస్తారు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. పోటీవారితో మాట పట్టింపులు తగవు.

—మహేష్





పెళ్లే నేరమైనా!?

కె. రామలక్ష్మి

... పెళ్లి చేసుకుంటాం. ఉద్యోగం పొగిస్తాం. పాపాయి పుడుతుంది — ఉద్యోగానికి స్వస్తిచెప్తాం...కొన్నాళ్లకి మళ్ళీ యింకోపాప...ప్రభుత్వం ఒప్పుకుంటోంది కనుక ... మళ్లీ ఇంకోపాప ... ఇద్దరు ముగ్గురు చిన్నపిల్లలు. సాయం చేయడానికి అమ్మా వాళ్ళు చాలాదూరం. ఆయాని పెట్టుకుందుకు కుదరదు. దగ్గిరే స్కూలుంది. అయినా పిల్లలని అక్కడ వదేసి ఉద్యోగంలో చేరిపోవాలని ఉండదు— అదంత అవసరంగా తోచదుకనుక.

ఎప్పుడూ సంతోషంగానే ఉంటుంది. కాని అడపా తడపా ఏదోలా అనిపిస్తుంది— ఆయనగారు టూరు వెళ్ళినప్పుడు, ఆలస్యంగా గాని ఇంటికి రానప్పుడు, చంటాడికి పన్ను వస్తున్నప్పుడు, పెద్దాడికి పస్తుండేలా ఉన్నప్పుడు — ఎవరో మోసగించినట్టు అనిపిస్తూ ఉంటుంది.

... చదివిన చదువంతా ఇందుకేనా ? కాలేజీలో పోటీపడి ఫస్టుమార్కులు తెచ్చుకోవడం పక్కమ్మాయితో పోటీపడి అంతకు మించి అందంగా ఆధునికంగా డ్రస్సువేసుకుందుకు తాపత్రయ పడిపోవడం, ఉద్యోగంలో కష్ట సుఖాలన్నీ తెలుసుకోవడం, తొలి జీతం అందుకోవడం, ... ప్రమోషను కోసం అర్రులు సాచి సంపాదించడం — అన్నీ ఇందుకేనా—ఈ ఉతకవలసిన చంటివాడి గుడ్డలకోసమేనా? తోమవలసిన బిడ్డు పాత్రల కోసమేనా ? ఇల్లు సుభ్రంగా ఉంచడానికి సతమతమై పోవడం. ఏడిచే చంటివాడు; ఓ క్షణం ఒంటరిగా వదలడానికి వీలులేని రెండోవాడు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు డిక్లేరుచేసి మొండికేసే పెద్దవాడు- వీళ్లకోసమా చదివిన చదువు? నేర్చిన నేర్పు ?

చదువుకునే రోజులలో చెప్పే నీతులు వెన్నంటి ఇలా పీడిస్తాయి. ఏమని చెప్తారో జ్ఞాపకంలేదా ? ... 'నీకు అవకాశాలకేం కొదవ ? కో కొల్లలు. ఎటొచ్చీ నువ్వు వాటిని సద్వినియోగం చేసుకోవాలి, గుర్తించి అంది పుచ్చుకో కల్గాలి. అప్పుడే నువ్వు ముందుకిపోతావు-ఈ డ్రస్సులు, అలంకరణలు దేనికి? క్లాసురావాలి, చదువుమీద దృష్టి నిలుపు అంటూ మనస్సుని దొలిచి వదలపెడతారు. ఇవన్నీ ఉపాధ్యాయులు నూరేమాటలు కావు గుర్తించండి. ఆడటీచర్లే.పెళ్లికాని వాళ్ళు మేధా సంపదకి దాసోహం అని సామాన్య జీవితాన్ని అసహ్యించుకునే ఉపాధ్యాయినులు నూరిపోస్తారు. చిన్నతనంలో ఇలా మనస్సులో యిల్లు కట్టిపోరి మన తరువాత జీవితాన్ని అసంతృప్తి కరంగా ఎందుకు

డాక్టర్ కబుర్లు

ఊపిరి - నొప్పి

మీరు ఊపిరితీసే విధానానికి వడగలిగే నొప్పికీ సంబంధం ఉంది. తొందరగా, గాఢంగా ఊపిరి తీసిన కొద్దీ మీ నొప్పులు, ఎంత చిన్న



వయినా, తీక్ష్ణంగా అనిపించవచ్చు.

కొందరు ఇంజెక్షన్ సూది బాధకి కూడా భయపడతారు. ఈ భయంతో వారు వేగంగా ఊపిరి తీసి వదలటం మొదలు పెడ్తారు. దానితో బాధ అధికం అవుతుంది. దంత వైద్యుడి దగ్గిరకి వెళ్ళటానికి భయపడేవారి సంగతీ అంతే !

నిముషానికి 13, 14 సార్ల కన్నా ఊపిరి తియ్యక పోవటం మంచిది. ఈ శ్వాసలు కూడా బాగా తియ్యరాదు. బాధా నివారిణుల బదులు ట్రాన్క్విలయిజర్లు (మనశ్శాంతిని నెలకొల్పే మందులు) పుచ్చుకుంటే భయం తగ్గుతుంది.

హెచ్. ఎల్. హెన్షెన్సోన్

(వాషింగ్టన్)


తయారుచేస్తారు వాళ్ళు?—తను లోటుని తమ అసంతృప్తులని నిరాశలని మభ్య పెట్టుకుందుకా? ఎందుకు?

అందుకే ఇంటిలో పరిస్థితులు మనని వంచినప్పుడు, వాటికి తోడుగా పిల్లలు మన యౌవన సంపత్తిని దోచి నీరసింప చేసినప్పుడు — 'నే మోస పోయాను' అనుకుంటాం. కాని నిజానికి 'నేను అలసి పోయాను' అనుకోవాలి. నిజానికి మోస పోయినది, అసంతృప్తిపాలయినది భర్తలూ పాపలూ లేనివాళ్ళే. మన యీ విషాదం క్షణికం – సర్వసాధారణంగా అలసటమీద వచ్చే మానసిక పరిస్థితి. ఇదేం శాశ్వతంగా ఉండిపోయేది కాదు. చిన్నపిల్లలు చూస్తుండగా రెక్కలు తెచ్చుకుంటారు. మన అవసరం తీరిపోతుంది. ఇట్టే స్కూళ్ళకి కాలేజీలకి వెళ్ళిపోతారు...మళ్ళీ ఒంటరిగా భర్త రాకకీ పిల్లల రాకకీ ఎదురుచూసే అవకాశం వస్తుంది—కావలిస్తే అప్పుడేదో ఉద్యోగం రాకుండా ఉంటుందా—కావాలనుకుంటే.

అలా తిరిగి ఉద్యోగంలో చేరితే తెలుస్తుంది—యీ గెలుపూ ఓటముల రేసులో మీదే పైచేయి అని. రెండు జీవితాలు సాగించడం మాటలుకాదని పిల్లలని చూసుకుందుకు మనిషిఉన్నా మీరులేకుంటే కుదరని పనులు కొన్ని ఉంటాయిని... మానసికమైన తృప్తిని మన మెదడుకు పదునుని పెట్టే ఉద్యోగాలు పైసాకి రెండు కావని!

ఉద్యోగమే చేసితీరవలసిన పరిస్థితి అయితే ఎలాగో సర్దుకుంటాం. కాని అటు యిల్లో ఇటు ఉద్యోగమో ఎంచుకోకల అవకాశం ఉన్నవారు, ఇల్లే ఎంచుకుంటే సిగ్గుపడడం దేనికి? గృహిణిగా ఉండడం నేరంకాదే! అటువంటప్పుడు ఎప్పుడేనా కృంగిపోతే, మోసపోయినట్టు అనుకుంటే, అలసిపోతే—తప్పుకాదూ—అసలలా ఎప్పుడేనా అనిపించకపోతే—యీ సంకెళ్ళు నేను మోయలేను పారిపోతానుఅనుకోలేని వాళ్ళు—మెదడూ మనస్సు మొద్దుబారినవాళ్ళే అనుకోవాలి. అకేషనల్‌గా నా కొద్దు మహాప్రభో యీసంసారం అనే గ్రహిణి-నిజంగా ధన్యురాలు—ఆమెకదే గుడి—అందుకే, ఉద్యోగినుల జీవితం పూలబాటగా ఊహించుకుని ఉరేసుకోకు పిల్లతల్లీ' అంటూ ఉత్తరం రాశాగాను—నా కొంపలోంచి పారిపోవాలమందని రాసిన సోదరికి. ●

రంగులరాట్నం



కంచరగాడిద

ఇది దేవుడు సృష్టించిన జంతువు కాదు. మానవ సృష్టి. మగ గాడిదకు, ఆడ గుర్రానికి సంయోగం చేస్తే కంచరగాడిద జన్మిస్తుంది. ఆ విధంగా అది సంకరజాతి. పైగా, కంచర గాడిదకు —దాన్నే మ్యూల్ అంటారు—బిడ్డల్ని కనే అదృష్టం, అవకాశం కూడా లేదు. మళ్ళీ గాడిద, గుర్రం కలిస్తేనే మ్యూల్ వస్తుంది. మొత్తంమీద గుర్రం, గాడిద, జీబ్రాలకన్న మ్యూల్ మానవుడికి ఎంతో ఉపయోగమయింది. తండ్రిలాగే దీని చెవులు పెద్దవి, కాళ్ళు సన్నవి. డెక్కలు చిన్నవి. తోకకూడా గుండ్రంగా ఉంటుంది. గుర్రంలాగా మంచి ఎత్తు, బలమైన మెడ ఉంటాయి. మగ గుర్రానికి, ఆడ గాడిదకు పుట్టిన దాన్ని హిన్నీ అంటారు. దానికి బలం, ఓపిక తక్కువ. అందువల్ల అంతఉపయోగంకాదు. హిన్నీ తండ్రిలాగా సకిలిస్తుంది. మ్యూల్ కూడాతండ్రిలాగేఓండ్ర పెడుతుంది.

3 వేల సంవత్సరాల పైబడి మానవుడు ఈ విధంగా కంచర గాడిదల్ని ఉపయోగించుకొంటున్నాడు. ప్రపంచ మహాసంగ్రామాల్లో సైనికులకు ఎంతో బాగా ఉపయోగపడ్డాయి. గుర్రంకన్నా, కంచరగాడిద ఎంతో ధైర్యమయింది, ఓపిక గల్గింది. పగలంతా శ్రమపడ్డ గుర్రం మళ్ళీ పనిలోకిరావడానికి సంశయిస్తుంది. అలా కాక కంచర గాడిద శ్రమ మర్చిపోయి పొద్దున్నే పనిలోకి చక్కగా దిగుతుంది. అంతేగాక జబ్బులకు సులభంగా లొంగదు. వినడం, చూడ్డం గుర్రం, గాడిదలకన్నా స్పష్టంగా చేస్తుంది. చెప్పిన పనులు వెంటనే వింటుంది. తెలివిలో తల్లి, తండ్రులు ఇద్దరికన్నా ఏమీ తీసిపోదు. చర్మం మందంగా ఉండడం వల్ల చలికి బాగా తట్టుకోవడమే కాక జీనుల తోటి చర్మం పుండ్లు పోయదు. తిండిలో ఘనమే అయినా పసి వయసులోనే పని ప్రారంభించి ముసలితనంలో చాలాకాలం వరకు పని సాగిస్తుంది. ఇంతకన్న ఏం కావాలి! అయితే మోటారుకార్ల ప్రవేశంతో కంచరగాడిదల ఉపయోగం తగ్గుతోంది. మానవుడు క్రమంగా వీటిని మర్చిపోతున్నాడు. అయినా కొండ ప్రాంతాల్లో ప్రయాణాలకి ఇదే శరణ్యం!

—జమ్మి కోనేటిరావు

సీరియల్

మొగలి పొదలు

గంటి వెంకటరమణ



జరిగిన కథ

రెండోపెళ్లివాడయిన గోపాలంతో సుభద్రకి పెళ్లి జరిగింది అతనికి ఆమెతో వయసుగున కొడుకు శ్రీనివాస్ ఉన్నాడు గోపాలం మరణం, శ్రీనివాస్ చదువు సుభద్రని కష్టాలపాలు చేశాయి జగదీశ్ ఆమెని మోసం చేశాడు తత్ఫలితంగా ఆడపిల్లని కంటుంది ఫకీరు పంచలో ఆమెకి ఆశ్రయం లభిస్తుంది రాజేశ్వరి శ్రీనివాస్‌ని వెతుక్కుంటూ వస్తుంది ఇద్దరూ పెళ్లి చేసుకోవాలనుకుంటారు రాజేశ్వరికూడా ఉద్యోగంలో చేరింది అక్కడి పరిస్థితులు నచ్చక మళ్లీ విరమించుకున్నది

11

వర్షాకాలం గోదావరి కట్టలు తెంచుకుని వురకలువేస్తూ పరుగులు పెడుతోంది వుప్పొంగిపోతూ. వరదలు ఘాటుగా వున్నాయి. కొబ్బరికాయలు దింపించేసి విగుమతీ చేసి యింటికి వచ్చేసి వీధి వాకిట్లో మంచం మీద మాధవిని గుండెల మీద పడుకోబెట్టుకుని ఆడిస్తున్నాడు ఫకీరు

అతని గొంతులోంచి బయలుదేరిన మంట గుండెల్లోంచి కడుపులోకి వ్యాపిస్తోంది. చుట్ట తాగినా, సారా తాగినా తపన చల్లారలేదు ఈదురుగాలి వచ్చి శరీరాన్ని తాకుతోందేగానీ అంతర్భాగాన్ని ముట్టుకోవడం లేదు

'దాదా నాకు బొండం యివ్వలేదు,' మాధవి వేలుపెట్టి చూపించింది రత్తాల్ని.

'యేం ఎందుకివ్వలేదసే', ఫకీరు కళ్లు యెరుపు రంగుకి మారి పోయాయి.

రత్తాలు యింక కాస్సేపట్లో ఫకీరుచేత చావు దెబ్బలు తింటుందన్నమాట సుభద్ర కలిపించుకుని' 'వూరికే పిల్ల మాట పుచ్చుకుని బాదేయడం గొప్పకాదు ఫకీర్. రాత్రంతా వొళ్లు పేలిపోతోందనేగా మస్తాను యింటికి వెళ్లి మాత్రలు పట్టుకొచ్చావు యిప్పుడు ఈ వర్షంలో చలి గాలిలో బొండం నీళ్లు తాగితే వాతం కమ్మేయదూ' అంది.

'అవును రాణీ. రాత్రంతా నీకు జొరం వచ్చింది. పదిరోజులాగు నేను తీసిత్తాను,' ఫకీరు చల్లబడ్డాడు. సుభద్ర అంటే అతనికి క్రమేణా గౌరవం కలిగింది అయినింటి పిల్లను వాడుకుంటే అదేదో శాపం తగుల్తుందేమో అన్న శంక పీడిస్తూనే వుంది అతన్ని.

ఫకీరు లేచి నిలుచుని మాధవిని భుజం మీద వేసుకుని పచార్లు ప్రారంభించాడు. !

'చూడు రాణీ అమ్మ దగ్గరికి యెల్తావా' మాధవి యేడుపు లంకించుకుంది.

సుభద్ర కోపంగా అంది. 'వూరికే అతని వెంట తగులుకున్నావు. వరద రోజులు కనుకనే నీ ఆటలు సాగుతున్నాయి. రేపు పట్నం వెళ్లిపోతే యేడుద్దువుగాని తీరికగా'.

'కేకలేయమాకు సుభద్రా సంటి దానికి మాలిమి అయిపోయింది. యెందుకలా యేడిపిత్తావు,' రత్తాలు నెమ్మదిగా అంది సుభద్ర యింకేమీ అనిలేదు.

'సుభద్రా', ఫకీరు గట్టిగా పిలిచాడు. ఆవిడ యింతవరకూ యెన్నడూ యెరుగదు ఫకీరు పెట్టిన కేక గుండెల్లో గునపాలతో పొడిచినట్లుగా వుంది.

'పిల్లని తీసుకో'. అప్పటి కప్పుడే ఫకీరు వాంతులు చేసుకుంటున్నాడు. చేత్తో సైగ చేస్తూ 'దూరంగా తీసుకెళ్లు' అన్నాడు సుభద్ర చేతిలో పిల్లని దూరంగా దింపేసి రత్తాల్ని పిలిచి ఫకీరుని మంచం మీద పడుకో బెట్టింది

రాత్రి తెల్లవార్లూ ఫకీరుని చూస్తే యెటువంటిదో ఆ మరణవేదన తేలికగా గ్రహించారు రత్తాలూ, సుభద్రా. రత్తాలు గోడుగోడున యేడుస్తూంటే సుభద్రకి భవిష్యత్ శూన్యం అయిపోయినట్లనిపించింది.

'సుభద్రా', తూరుపు రేఖలు తెల్లబడుతూంటే ఫకీర్ నెమ్మదిగా పిలిచాడు.

మంచం మీదికి వొంగి 'ఏం కావాలి?', అంది. మాధవి పట్ల అతను చూపిన అనురాగానికి యివాళ ఋణం తీర్చుకోవాలని వుంది సుభద్రకి

'నిన్ను అన్యాయం చేశాను. నీకు యిట్టం అయితే నామాట కాదనవుగానీ నేను పోయాక', ఫకీరు నోటిని సున్నితంగా మూసేసింది.

'ఛ ! యేం మాటలని మాధవికోసం

అయినా నువ్వు బ్రతుకుతావు ఫకీరు. నీకు యెంత కోరిక పట్నంలో రెండు జడలు వేసుకుని రబ్బరుతాళ్ళు చేతుల్లో పెట్టుకుని తెల్లకోట్లు భుజాన వేసుకుని హాస్పిటల్ వైపు నీరాణి వెడుతూంటే చూడాలని'


ఫకీరు నవ్వాడు గుబురు మీసాల్లోంచి అతని కన్నుల్లో ఆశ చావలేదు. తన బంగారు తల్లి, వజ్రాల తునక పట్నంలో 'పెద్ద డాక్టరమ్మ కావాలి', అతన్ని మైకం చుట్టేస్తోంది. నిరాశ అతన్ని గుప్పెట్లో బిగించింది. అతను బందీ అయిపోయాడు.

'లేదు సుభద్రా. ఆ ఆశ లేదింక పదెకరాలు నువ్వు జాగరత్తగా సూడు. రత్తాలు వర్తి పిచ్చిది. దానికింత కూడు పడేత్తే అది నీ కాళ్ళకాడ పడుంటుంది. రాణిని డాక్టరమ్మని సెయ్యి. నీకు నేను సేసిన అన్నాయం నేను పచ్చాక అనుబవిత్తాను'

'ఏం మాటలవి ఫకీరు. నా ఖర్మ అది. దానికి నువ్వేం చేస్తావు? నువ్వు కాకపోయినా మరొకళ్ళు కొవేవారు నన్ను. నేను నీదగ్గర సుఖంగానే వున్నాను, సుభద్ర కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. 'ఏం సుఖం యిది?', అంతరాత్మ పీక నొక్కేసింది మనసు

'రత్తాలూ నేనెళ్ళి పోతుండాను. సుభద్రవీ, రాణినీ సూత్తావుకందే'. ఫకీరు ఆఖరి మాటలు గాలిలో కలిసి పోయాయి రత్తాలు దిక్కులు ముక్కలయ్యేలా యేడుస్తోంది. ఆరోయేట పెళ్ళిచేసుకుని వచ్చిన రత్తాలు ఫకీరును పోగొట్టుకుని బికారిదైపోయింది. మాధవిని కౌగిట్లోకి తీసుకుని శోకాలు పెడుతూంటే యిరుగు పొరుగులు వచ్చేసి రత్తాల్ని పరామర్శిస్తున్నారు. సుభద్ర శిలలా మారిపోయింది. 'ఉంచుకున్నది పెళ్ళామూ, పెంచుకున్నోడు కొడుకూ అవుతారేంటి', ప్రతివాళ్ళా యిదే మాట అంటూంటే సుభద్ర రెండు చెవులూ మూసుకుంది. భర్త పోయినపుడు ఏడ్చింది. జగదీశ్ వెళ్ళిపోయినపుడు గుండెలు అవిసిపోయేలా బావురుమంది. మాధవరావు కనుమరుగై ఫకీరు ప్రత్యక్ష్యం అయినపుడూ యేడ్చింది ఈ యేడుపులతో రక్తం నీరై ప్రవాహంలా పూర్తిగా బయటికి రాగానే నీళ్ళులేని 'కఠిన శిలగా మారిపోయింది. కళ్ళల్లో చుక్కనీరు రాలేదు అందుకే. ఫకీరు శవంమీద పడి యేడుస్తోంది మాధవి రత్తాలు యేడుస్తూంటే బిక్కమొహం వేసి. తెల్లవారాక పన్నెండు గంటల ప్రాంతంలో ఎవ్వా దిగాళ్ళు నలుగురూ పోగై ఫకీరు శవాన్ని స్మశానంవైపు తరలించి గోదావరిలో స్నానంచేసి యింటి ముఖం పట్టారు

ఫకీరులేని యిల్లు గోడలు కూలిపోయి శిధిలావస్థకు సిద్ధంగా వున్నట్లుగానే అనిపించింది 'అమ్మా దాదా యేడీ', రోజంతా



మాధవి కలవరిస్తూనే వుంది. 'అమ్మా దొడ్డమ్మ యేడుస్తోందే', సుభద్ర అరిగిపోయిన కళ్ళల్లో మరేవీ కనిపించలేదు. నెమ్మదిగా లేచి కూర్చుని రత్తాలికి దగ్గరగా వచ్చి అంది: 'ఉపవాసం వుండడం, ఆయన కోసం యేడవడం నీరసించి పోతున్నావు. కొంచెం యెంగిలిపడు'

'మీకు తెలీదండి అమ్మాయిగారూ. పాపం పెళ్లి సెడిపోయాడు గానండి ఆడిదెంత మంచి మనసండి,' రత్తాలు భర్తను గురించి ఒక్కొక్క మాట నొక్కి నొక్కి చెబుతోంది.

'కాదని నేను అనలేదు నువ్వు యెంగిలి పడు. లే', సుభద్ర బలవంతంమీద కంచం ముందునించి లేచింది రత్తాలు. కనుమాపు వేళ అవుతూంటే రత్తాలు తాలూకు బంధువర్గం అంతా దిగారు నెమ్మదిగా ప్రారంభించిన శోకాలు యిల్లు కప్పలు యెగిరిపోయి వీధుల్లోగుండా గోదావరి కొంచెం దూరంలోవున్న స్మశానం వైపు కూడా మళ్లి ఫకీరు చెవుల్లో బహుశా రింగుమంటున్నాయేమో.

రత్తాలు శోకాలు తీస్తోంది చిలవలు పలవలుగా: నా మొగుడు నన్నిడిసిపెట్టెల్లిపోయాడో.. ఈ యింటి నెవరు సూత్తారురో'

'నీకు నేను వున్నాను అప్పా. నువ్వేం బెంగపెట్టుకోమాకు. మనం సఖినేటిపల్లి యెల్లిపోదాం. నీకు యిక్కడేం ఖర్మ. నీ మరదలు నిన్ను పువ్వుల్లోపెట్టి పూజిస్తుంది.'

'రత్తాలు శోకాలు ఆపుజేసి అంది: 'ఒద్దులే తమ్ముడూ అయినవాడికి కొబ్బరికాయ పగుతూనే వుంది. అరటితోట బాగానే వుంది. నాకు ఆడి గురుతుకు యీ యిల్లు, వాకిలీ వుంది. యివి యిడిసి పెట్టి నా పేణం వుండగా రాను.

రత్తాలు తమ్ముడు వెంకటాద్రి దృష్టి సుభద్ర వైపుకూ చిన్నారి మాధవి వైపూ మళ్లింది. 'అమద్దె యిటేపు వచ్చినోళ్లు యెవళ్లో అంటే యేందోలే అనుకున్నాను అప్పా. ఆదుంచుకుని నీ పాణం తీస్తయీ రాగేనా.'

రత్తాలు గొంతు ఖయ్యిమంది. 'ఎంత మాటంటే అంతమాటని సేయడమే. ఆడేదో కక్కుర్తితో అమ్మాయిగారిని తీసుకు వచ్చి గొంతు కోస్తే ఆవిడెదటే యేం మాటలయి?'


'లేసిపోయి వచ్చాక అందరూ ఒకటే అప్పా గొప్పోళ్ళూ, బీదోళ్ళూ యేంది? నువ్వేటి దానికి మద్దతు యిత్తున్నవు'

'వూరుకో యెంకటాద్రి. పిల్లమీద మనసుతో ఆడి పాణం కొట్టుకు పోయింది. ఆ పిల్లనేం అనకురా.'

వెంకటాద్రి చుట్ట వెలిగించి అన్నాడు: 'అయ్యో అప్ప యిట్టాంటి ముండలు పట్నంలో శానా మందుంటారు. నీలా సత్తె కాలం మడుసులు యెవరూ వుండరే. నీ మరదలైతే నన్నూ దాన్ని గూడా యెల్లగొట్టేదీపాటికి.'

'వూరుకోరా యెంకటాద్రి. అమ్మాయిగారు యిన్నారంటే బాగుండదు. నిజం చెప్పొద్దూ అప్పసెల్లెలి కన్నా యెక్కువగా వుండేవారు. యిప్పుడు ఆడు లేడని అంతలేసి మాటలనడం న్యాయం కాదురా.'

'యేమిటో' వెంకటాద్రి నిట్టూర్చాడు: 'నీకున్న ఆ భూమి కూడా దాని పేర రాసేసి దాని పంచనే వుండిపో. ఆనక నీ మరిది సత్తె సేద్దువుగాని భరతనాట్యం.' రత్తాలు గుండెల్లో బాకులాంటి మాట గుచ్చాడు వెంకటాద్రి. ముసిముసి నవ్వులు లోలోపలే నొలక పోసుకుంటూంటే అంది రత్తాలు. 'నువ్వుండి. నూసుకోరా తమ్ముడూ. నేనూ వచ్చేత్తాను సఖినేటిపల్లి. ఆడి బాధలు నే పడ్లేను.' ఫకీరు తమ్ముడు రత్తాలు కళ్ళల్లో కదులుతూంటే జ్వరం వచ్చిన దానిలా వొణికి పోయింది. సుభద్ర అన్ని మాటలూ వింది. రత్తాలు వొణికి పోతూంటే చూసి కంపించి పోయింది. మర్నాడు పొంటెద్దు బండీ గుమ్మంలో ఆపాడు సింహాచలం. ఫకీరు కన్నా రెండు అంగుళాలు యెక్కువగా యించుమించు ఫకీరులాగేవున్న అతన్నిచూసి మాధవి రెప్ప వేయలేదు సుభద్ర పిల్లను గుండెలకి అదుముకుని దూరంగా లాక్కుపోయింది. రత్తాలిని పెరట్లోకి పిలిచి కంటనీరు పెట్టింది. చూడు రత్తాలూ నన్ను వొక్కదాన్ని చేసేసి వెళ్లిపోతే నేనూ పాపా యేమైపోవాలి? నీకు చాకిరీ చేస్తాను అదంటే నీకూ ప్రేమ వుంది నన్నూ దాన్నీ వదిలేసి యింకా నా జీవితం పుల్‌స్టాప్ చేయకు. ఫకీరు వున్నా లేకపోయినా నన్ను చెల్లెలిలా చూసుకున్నావు,' రత్తాలు కరిగిపోయింది. సింహాచలం యెదురుగా పర్వతంలా కనిపిస్తూంటే దిగజారిపోయి అంది: 'ఆడి సంగతి మీకు తెల్దండమ్మాయిగారూ ఫకీరున్నాడని యిన్నాళ్ళూ ఆడి గడప తొక్కలేదు. ఆడు ఖూనీకోరు. సిన్నప్పట్నించి ఆడోకన్నేసుంచాడు. నన్నేం సేయమంటారు? నేనెగ్గలేను ఆడితో. సుభద్ర రత్తాల్ని పరికించి చూసింది. గళ్లగళ్ల ముదురు



మరియొక

మర్ఫీ ఉత్కృష్ట ఉత్పాదనము

మినీ-మాస్టర్-3

'మొదలు టీటీ 0585.9 ట్రాన్సిస్టర్లు మరియు డయోడ్స్ రెండు బ్యాండ్లు

8 విశేషాంశములు, అత్యున్నతమైన కార్య నిర్వహణం!

ఏరియల్ పద్ధతి—ఎంత శక్తివంతమైనదంటే మీకు ఇష్టమైతే బలహీనమైన లేక దూరమైన స్టేషనులను కూడ రాత్రింబవళ్లు పెట్టుకోవచ్చును.

అదనపు షార్టు వేవ్ వ్యాపనం (16 నుండి 60 మీటర్ల వరకు)—ఎక్కువ స్టేషనులను ఎన్నుకోనిస్తుంది.


ధ్వని విస్తృతిని సూచించే మంచిపిగ్నలుతో కూడిన హైసెన్సిటివిటీ—స్పష్టమైన స్వరోత్పాదనమిస్తుంది.

మైక్రో ట్యూనింగ్—చికాకు కలిగించెడి సంఘర్షణ' లేకుండా సునాయాసంగా స్టేషనులను సరిగ్గా ఎన్నుకోవచ్చును.

కేవలం నాలుగు బ్యాటరీ సెల్సును రిపోతాయి—అంటే ఎంతో పొదుపు.

సొగసైన శైలి—పొడుగాటి డయలు స్కేలుతోను, అలంకరింపబడిన అంచులతో జతకూడే పాలిస్టరీన్ ద్వివర్ణ క్యాబినెట్టు.

అత్యంత శ్రావ్యమైన సంగీతానికి, మర్ఫీ మిని మాస్టర్ 3 నువినండి. నేడే మీదగ్గర లోనున్న మర్ఫీ డీలరు వద్ద దానిని చూడండి.



(ధరతో బ్యాటరీ ధర చేర్చబడలేదు)

మొగలి పొదలు

రంగుచీరలు గొచిపోసికట్టి వెండి ఆభరణాలతో ఘల్లుమంటూ బిగించిన రవికలో వన్నె తరగని యౌవ్వనాన్ని యిన్నేళ్ళు వచ్చినా దాచుకున్న రత్తాల్ని మరీ మరీ యివాళ యేమిటో కొత్తగా చూడాలని సుభద్రకే అనిపించింది. ముక్కెర, అడ్డబాస, బేసరి, మంచి తలకట్టుకి అందంగా వుంచిన చంద్రవంక, సూర్యవంక జడబిళ్ళ...ఫకీరు వున్నప్పుడు రత్తాలు కథల్లో యెంకిలా కదులుతూ వచ్చేది. ఆ రత్తాల్ని సింహాచలం సఫా చేసి వుంచాడంటే... నిజమే యెంతైనా అర్థం వుంది. మగవాడు సింహాచలం' సుభద్ర అనుకుంది మనసులో. అయినా యేదో ఆశ పీడిస్తూంటే అడిగింది. 'పోనీ నన్ను నీతో తీసుకుపో. నీ కాళ్ళదగ్గర పడివుంటాను.'

'ఎంతమాట అంటున్నారు? యెంకట్రాదితో చెప్పి తీసుకెళ్ళాలనుకొండి', రత్తాలు వాగ్దానం నిలపలేదు. సింహాచలం భారీ శరీరాన్ని గుమ్మానికి అడ్డంగా పెట్టి సుభద్రని అడుగు ముందుకు వేయనీయలేదు. వెంకట్రాది తీసుకుపోతాననికూడా అనలేదు. సుభద్ర యేడుస్తూంటే రత్తాలు అబలైపోయింది. సానుభూతి చూపించేందుకైనా రత్తాలు శరీరంలో వూపిరిలేకుండా పోయింది సింహాచలాన్ని చూస్తూంటే. గాడితప్పిన రైలుబండి పట్టాలు మార్చే ప్రయత్నంలో ముందూ వెనుకా చూసుకోవడం లేదు నాలుగు చక్రాలమీద నిలిచేందుకు ఆసరాగా రెండు పట్టాలు యెన్నుకుంటోంది ఎప్పటికప్పుడే. కానీ భరోసా లేని పట్టాలు వుండి వుండి దొర్లించేయడం, కొంత దూరం నడిచిన రైలుపెట్టె మరో జత పట్టాల ఆశ్రయం కోరే ప్రయత్నంలో మళ్ళీ మొదటికే రావడం జరుగుతోంది. సుభద్ర వెక్కి వెక్కి యేడుస్తూంటే 'మేటీ వగల మారి మా అన్నలా చేస్తేనూ' సింహాచలం చాలా మోటుగా బండబూతులు తిడుతున్నాడు. నాలుగు గోడల మధ్య యిరుక్కుపోయింది సుభద్ర అతని గుండెల్లో నిర్దాక్షిణ్యంగా నలిగి పోతూ.

* * *

సాయంత్రం నాలుగు గంటలు కాగానే బెల్లు మోగింది శ్రీనివాస్‌ని లేపుతూ. ముకుందం అతనికి కబురు చేశాడు. ముకుందం రాజమండ్రీలో నాటకాలు వేస్తూండేవాడు ఆ రోజుల్లో. దేవదాసు ఆ నాటక సమాజంలోనే హార్మొనిస్టుగా వుండేవాడు. నరదాకి శ్రీనివాస్ అప్పుడప్పుడు ప్రభాకరంతో వెళ్ళేవాడు కూడా. అవధాని గారు పట్టుపట్టడంతో శ్రీనివాస్ నాటక సమాజంలో నాయక పాత్రధారుడికి కంఠం యెరువు యిచ్చేవాడు. ముకుందం వున్నట్టుండి పనిగట్టుకుని అతని మ్యూజిక్ అడ్రసు తెలుసుకుని మరీ కబురు పెట్టాడు.

ముకుందం మర్యాదస్తుడు: 'చూడు శ్రీనివాస్ నీ కోసం వాకబు చేసి నరికి తల ప్రాణం తోకకు వచ్చిందనుకో. నీతో చాలా ముఖ్య విషయం మాట్లాడాలి.'

'యేమిటోయ్ అది?', ముకుందాన్ని చూడగానే శ్రీనివాస్ ముఖం సంతోషాన్ని పులుముకుంది.

'బంగారు పతకం మరి. నీ కోసమే వచ్చాను యిక్కడికి.'

'చెప్పు బంగారు దేనికి?'

చెప్పేందుకు భయంగానే వుంది. అయినా తప్పదు. ఆవిడ... మీ పిన్నిట.'

శ్రీనివాస్ ఆత్రంగా అడిగాడు: 'ఏదీ? ఎక్కడుంది? ఎవరింట్లో? నన్ను అడిగిందా? అందుకే వచ్చావా?'

'యిన్ని ప్రశ్నలు కాదు. ఒకటే చెబుతున్నాను విను. దేవదాసు మేడలో వుంది. ఫకీరు తమ్ముడు దేవదాసుదగ్గర వున్నాడు.'

'ఫకీరు ఎవరు? వాడు అక్కడెందుకు వుంచాడు.'

ముకుందం నవ్వాడు శ్రీనివాస్ అమాయకత్వానికి! 'దేవదాసు బ్రోకర్...'

'అందుకని పిన్ని?'

'ఆవిడ మోసపోయింది. నీకోసం కబురు పెట్టింది నాకు తెలుసునని తెలిసి. ఆవిడ ప్రాధేయపడుతూ పిల్ల మెళ్ళో గొలుసు యివ్వబోయింది. నిన్ను చూసినట్టు వుంటుందనిపించింది. రామదాసుగారింట్లో అడిగి తెలుసుకున్నాను'

'నువ్వెలా తెలుసును ఆవిడకి?'

'దేవదాసు చెప్పి వుంటాడు'

'రామదాసు చెప్పాడా అడ్రసు.'

'అతన్ని టోపీ వెయ్యడం యెంతసేపు! నాకు బాకీవడ్డావని చెప్పాను. పేరంటే

యిక్కడ వున్నారుగాని అన్ని వార్తలూ తెలుస్తున్నాయి. రాజేశ్వరిగారిని నువ్వు చేసుకోవడం లాంటివి!' మాట్లాడుతూ, మాట్లాడుతూ శ్రీనివాస్ యింటివరకూ తీసుకువచ్చాడు. రామదాసు బ్రహ్మ వ్రక్రించక పూర్వం ముకుందానికి రాజేశ్వరిని యిద్దాం అనికూడా అనుకున్నాడు.

రెండురోజులున్నాక అన్నాడు ముకుంధం: 'మనం వెడదాం శ్రీనివాస్. ఆవిడ యే యిబ్బందుల్లో వుంటుందో' రాజేశ్వరి నిండుగానే సాగనంపింది.

* * *

మర్నాడు పదిగంటలకు ముందే రాజమండ్రి చేరుకున్నారు ముకుందం, శ్రీనివాస్. దేవదాసు యింటికి వెళ్ళేందుకు అతని మనసు బాధపడింది. అయినా పిన్ని కోసం తనిన్నాళ్ళా కలవరిస్తున్న మనిషికోసం, తన భవిష్యత్‌ని తీర్చిదిద్దిన, తను ఆరాధిస్తున్న వ్యక్తికోసం యేమైనా చేయాలి అనుకున్నాడు.

మేడమెట్లు యెక్కుతూ రకరకాలుగా ఆలోచిస్తున్నాడు. పిన్ని యెన్ని అవస్థలు పడి యెవరి ద్వారా యీ యింటికి చేరిందో?

మెళ్ళో వొంటిపేట గొలుసూ, కుడి చేతికి మూడు, యెడం చేతిని రెండూ వుంగరాలు, బంగారు బెల్టున్న మంచి వాచీ, గ్లాస్కో చొక్కా, తెల్లగా మిసమిసలాడుతూ శ్రీనివాస్‌కే ఆశ్చర్యంగా కనిపించాడు. అలవాటి హోల్మనిస్టు దేవదాసు, దశ యెలా మారి పోయింది? అతను ఆశ్చర్యాన్ని పైకి కనిపించనివ్వకుండా నిలదొక్కుకున్నాడు.

'రండి. కూర్చోండి, ఈ వూరు వదిలి వెళ్ళిపోయావన్నారు.' రెండో మాట శ్రీనివాస్‌ని వుద్దేశించి వేశాడు.

ముకుందం మెల్లగా చేత్తో పొడిచి సైగ చేశాడు పక్కనే వున్న శ్రీనివాస్‌కి.

'మా పిన్ని నీ దగ్గర వుందని అన్నారు ఎవరో. నాతో పంపిస్తావా దేవదాస్.'

'ఆవిడ...ఆవిడ,' దేవదాసు కొంఠరు సర్దుకుని అన్నాడు: సింహాచలం నాకు పర్మినెంటుగా యివ్వలేదు. పేచీపడి తీసుకు వెళ్ళి పోయాడు.'

శ్రీనివాస్ హతాశుడై పోయాడు. 'ఎక్కడికి తీసుకు వెళ్ళాడు?' 'వాడికో స్థలం లేదు. వాడి కంపెనీలో చాలా మంది ఆడంగులున్నారు యింకా...' యింక శ్రీనివాస్ వినిపించుకోలేదు. అతను యేదో మిడి మిడి ఆశతో వచ్చాడు. తీరా యిక్కడికి వచ్చాక అతనికి అపజయం యెదురైంది. శ్రీనివాస్ తనను తాను తిట్టుకున్నాడు. యిందుకు మూలకారణం తనేనేమో అని అంతరాత్మ పీడుస్తూనే వుంది.

ముకుందం దగ్గర సెలవు తీసుకుని స్టేషన్ వైపు వెడుతూంటే అతని కాళ్ళు అయస్కాంత శక్తికి కట్టుబడి పోయాయి దానవాయిపేటలో వున్న ఆ యింటి ముందే అతని దృష్టి ఆగిపోయింది.

అరుగుమిద కూర్చుని గీతా పారాయణం చేస్తుంటే అన్నపూర్ణ వింటోంది భర్త కంచు కంచుకంఠాన్ని. 'ఆయన దూరం నుంచే గుర్తుపట్టారు: 'శ్రీనివాస్ వస్తున్నాడు అన్నా' అన్నాడు కళ్ళజోడు తీంచి చూస్తూ.

అన్నపూర్ణ నిండుగా నవ్వింది. 'వాడు రాకుండా ఎక్కడికి పోతాడు?' భోజనాలు చేశాక శ్రీనివాస్‌ని మరీ మరీ అడిగి పాడించుకున్నారు 'రాధికా కృష్ణా' అష్టపది. శ్రీనివాస్ కంఠంలో మునిగి తేలేసరికి రైలు దాటిపోయింది. ప్రయాణం వాయిదా పడింది మర్నాటికి.


* * *

రాజేశ్వరి అతన్ని చాలాసేపు వూరడించింది. శ్రీనివాస్ చిన్నపిల్లాడి మాదిరే యేడ్చాడు.

'పిన్ని శిథిలం అయిపోయింది. వున్న ఒక అవకాశం కూడా జారవిడుచుకున్నాను. యింక యీ జన్మకి కనిపించదు.' అతన్ని గుండెల్లోకి తీసుకుని రాజేశ్వరి మౌనంగానే వుండి పోయింది. కాస్సేపాగి తన వైపు తిప్పుకుని 'నాకు యేమో యేమో తినాలని వుంది. యిన్నాళ్ళా రెండు మూడు రోజులే అనుకోండి, యెప్పుడు వస్తారా అని యెదురు చూశాను' శ్రీనివాస్ ఆశ్చర్యపోయాడు: 'తను యింత దుఃఖంలో వుంటే రాజేశ్వరికి నోరెలా వచ్చింది అడిగేందుకు?' అతని చెవిలో గుసగుసలాడింది: 'మీరు తండ్రి కాబోతున్నారు.'

శ్రీనివాస్ శరీరం పులకరించింది. రాజేశ్వరిని అపార్థం చేసుకున్నాడుతను. నిజానికి తనని భగవంతుడు చూస్తూనే వున్నాడు. ఈ నిరాశలో తను తండ్రి కాబోతున్నాడనే విషయం అతన్ని కొండంత సంతోషంతో, సముద్రం అంత వుత్సాహంతో నింపేస్తోంది. అతని రక్తం పొంగిపోతోంది. రాజేశ్వరిని కౌగిట్లో బంధించేసి 'నేను అదృష్టవంతుడినోయ్' అన్నాడు.

రాజేశ్వరి సిగ్గుగా తలదించుకుంది. 'యేవండీ' 'నీకు యేమేం తినాలని వుందో, ఏమేమి చూడాలని వుందో లిస్టురాసి నేను రోజూ స్కూలు నుంచి రాగానే చూపించాలి.



మొగలి పొదలు

నీకు మంచి మంచి పుస్తకాలు లైబ్రరీ నుంచి తీసుకువస్తాను. వింటున్నావా?'

'ఆహా'

'ప్రస్తుతం యేం కావాలి చెప్పు?'

'తమాషా చేశాను. నాకు యేవీ తినా లని లేదు. యేది తినాలన్నా వెగటుగానే అనిపిస్తోంది.'

శ్రీనివాస్ మనసులోనే అనుకున్నాడు. ఒకరికి యిద్దరూ, యిద్దరికి ముగ్గురూ, సంసారం పెద్దదౌతోంది. పిల్లడివి మంచి క్రమశిక్షణలో పెంచాలి. మంచి మంచి బట్టలు కొనాలి. సంసారం పొదుపుగా చేయాలి. రామదాసు బాకీ తీర్చాలి.

నెలా తిరిగేసరికి చేతికి వందరూపాయులే వచ్చాయి. పిల్లల ఫీజూ రోజూ బస్సు చార్జీలకి సరిపోయేది. ఆ ఫీజు బాపతు ముప్ఫయి ఆరు రూపాయలూ కట్టేయగానే ఖచ్చితంగా వందే మిగిలాయి. రామదాసుకి మనియార్డర్ చేయగా వస్తూ వస్తూ దానిమ్మపళ్ళూ, ద్రాక్షపళ్ళూ, మల్లెపూలూ తీసుకున్నాడు. మనస్సు నిరుత్సాహంతో కృంగిపోయింది రాజేశ్వరిని సంతోషపెట్టాలనే అనుకున్నాడు. కాని యిలా అయిపోయిందేవిటో?

'ఇప్పుడివన్నీ దేనికి తెచ్చారు? మనం ఖర్చులో వున్నాం కదా. రోజూ యిలా తెస్తూంటే మనం అప్పుల్లో పడిపోమూ'

రాజేశ్వరి సహజంగా అన్నా అతని మాటలు అతనికి నచ్చచెప్పుతున్నట్టుగానే వుందనిపించింది. తమాయించుకుని అన్నాడు: 'మనం యెప్పుడూ యిలా ఖర్చుల్లో వుండిపోము. మళ్ళీ మళ్ళీ యిటువంటి వేడుకలు చేయగలమో? లేమో? ఇంటికి దీపంలా మొదటి బిడ్డకి చేయవలసిన ముద్దు ముచ్చట్లు మనం చేయాలి. ఆ టైములో మొదటిసారి నీకు కావలసినవి యిచ్చే బాధ్యత నామీద యెంతైనా వుంది,' అని 'దానికేంగాని సినిమాకు పద,' అంటూ బలవంతం చేశాడు.

రాజేశ్వరిని కంటికి రెప్పలా అడుగు వేస్తే కందిపోతుందేమోనవే భ్రమలో అపురూపంగా చూసుకోవడం ఈ సమయంలో శ్రీనివాస్‌కి మహా ఆనందంగా వుంది.

(ఇంకా ఉంది)



ఇంటి కెవరైనా వచ్చారంటే 'మీ రెందుకొచ్చారు ?' అని అడగడం భారతీయుల సంప్రదాయంకాదు. వచ్చినవారికి మర్యాదగా స్వాగతంయిచ్చి, పాద్యము ఇచ్చి, కూర్చున్న తర్వాత వచ్చిన పనేమో తెలుసుకోవాలి. ఆ తెలుసుకోవడం కూడా సున్నితంగా 'ఏ పనిలో నన్ను నియోగించి ధన్యుణ్ణి చెయ్యదలచుకున్నారు ?' అనే ధోరణిలోనే జరుగుతూవుండడం సంప్రదాయం, వచ్చినవారు పాతవారయినా, కొత్తవారయినా యిదే పద్ధతి ! వచ్చినవారు కొత్తవారయితే సున్నితమైన రీతిలో పేరు తెలుసుకోవడం కూడా జరుగుతుంది.

వచ్చినవారు తనకంటె వయస్సులోగాని, జ్ఞానంలోగాని తక్కువగా ఉండవచ్చు. లేదా దరిద్రులయి ఉండవచ్చును. ఎలా ఉన్నప్పటికీ — ఆ గంతుకులు తనకంటె గొప్పవారనే భావనతోనే ప్రవర్తించాలి కాని వారిని తక్కువగా చూడకూడదు. ఎంతో గొప్పగా భావించాలి.

ఈ విషయంలో మనకు భగవంతుడైన శ్రీ కృష్ణుడే తార్కాణం.

నారద మహామునికి ఏ సందేహం కలిగినా వెంటనే కృష్ణపరమాత్మ వద్దకు వచ్చి తెలుసుకుని కృతార్థుడు కావడమూ, కొన్ని సమయాల్లో నారదుణ్ణి శ్రీ కృష్ణుడు పల్టీలు కొట్టించడమూ జరుగుతూ వుండడం అందరికీ తెలుసు. అయినా నారదుడు తన దగ్గిరకు వచ్చినపుడల్లా శ్రీ కృష్ణుడు ఎంతో గౌరవం చూపుతూ, ఆ తర్వాతే ఆయన వచ్చినపనిని జరిపేవాడు.

రాక్షసాంశ సంభూతుడైన శిశుపాలుడు బలగర్వంతో ప్రజలను హింసిస్తున్న సమయం అది. అతడు దేవ. మునిగణాన్ని కూడా లెక్కచెయ్యడంలేదు. అతని బాధల నుండి తమ్మ తప్పించాలంటూ దేవతలు— ఎక్కువ చనువు వున్నందున నారదుణ్ణే — ఆ సంగతి వివరించడానికి శ్రీ కృష్ణుని వద్దకు పంపారు.

నారదుని రాకను చాలా దూరంనుంచే కనిపెట్టి శ్రీ కృష్ణుడు ఎదురుగాపోయి సగౌరవంగా తీసుకొనివచ్చి అతిథిపూజ చేశాడు.

మొదట శ్రీ కృష్ణుడు చెప్పిన మాట లివి—


'అయ్యా ! మీ వంటివారి దర్శనం భూత భవిష్యద్వర్తమాన కాలాలు మూడింటిలోనూ మానవులకు శుభాన్నే సూచిస్తుంది. ఎన్నో పుణ్యాలు చేసుకుంటే కాని మీ దర్శనం సాధారణులకు లభించదు గదా ! ఇప్పుడు మీ దర్శనం చేసుకోవడం వల్ల నా పాపాలన్నీ పటాపంచలైనాయి గదా ! మీరు వచ్చారంటేముందుముందు శుభాలు తప్పక కలుగుతాయి. అన్నీ మీ దర్శనమే సూచిస్తుంది, నేనెంతో ధన్యుణ్ణయ్యాను.'

ఈ విషయాన్నే మహాకవి మాఘుడు తన శిశుపాలవధ కావ్యం ఆదిలోనే తెలియజేశాడు—

హరత్యగం సంప్రతి, హేతు రేష్యతః
శుభస్య, పూర్వాచరితైః కృతంశుభైః,
శరీరభాజాం భవదీయ దర్శనం
వ్యనక్తి కాలత్రితయేఽపి యోగ్యతామ్?'


నారదుడి సంగతిని సమగ్రంగా ఎరిగిన భగవానుడు ఇలా చెప్పాడంటే — అది సామాన్యుల కందరికీ ఎట్టి మార్గదర్శకమో మనకు స్పష్టంగా తెలుస్తూ ఉన్నది.

పాశ్చాత్య పద్ధతులవల్ల పరిపూర్ణంగా విస్మరింపబడిన యీ సంప్రదాయం మళ్ళీ అమలులోకి రావడం ఎంతో ఉచితం. ఇట్టి గౌరవం చూపడంవల్ల ఎదటివారి మనస్సు ఎంతో తృప్తిపడుతుంది. వారు వచ్చిన పని సానుకూలంగా లేకపోయినా మనస్సుకు బాధ అనిపించదు. ●



భ్రమకు కథ

ఆర్. వి. జి. కృష్ణమూర్తి



ఉదయం పదిగంటలు కావస్తోంది. నాకు పనివున్న పెద్దమనిషి వూళ్ళో లేడు. ఆయనకోసం ఎదురు చూస్తూ నాలుగు రోజుల్నుంచీ హోటళ్ళోనే వుంటున్నాను. ఏమీతోచక అలా బాల్కనీలోనుంచుని ట్రంకు రోడ్డులోకి చూస్తున్నాను. సన్నగా వాన జల్లు పడుతూంది. ఎదుట ఫ్యాన్సీకొట్టులో ఎవరో అమ్మాయి హాండ్‌బాగ్సు బేరం చేస్తూంది. ఆ ప్రక్కనే కిళ్లీకొట్టుముందు చలికి వణుకుతూ ఓ కుర్రాడు బీడీదమ్ము గట్టిగా లాగుతున్నాడు. రోడ్డుమీద జనం హడావుడిగా పరుగులు తీస్తున్నారు. నీటుగా డ్రెస్ చేసుకున్న కుర్రాళ్ళు వచ్చేపోయే కార్లు వెదజల్లే నీరు మీద బడకుండానూ, అక్కడక్కడా నిలిచిన నీటిలో బూటుకాలు వేయకుండానూ తీగమీద నడిచే సర్కసు అమ్మాయిల్లా నడుస్తున్నారు. పుస్తకాలు తడిసినా పర్వాలేదుగాని, క్రాపింగు చెడ గూడదని గాబోలు పుస్తకాలనే తలకడ్డం పెట్టుకు వెళ్తున్నారు కాలేజి విద్యార్థులు. రోడ్డువార నిల్చున్న రిక్షావాడు బేరం కోసం ఆశగా జనాన్ని పలకరిస్తున్నాడు.

ఓ జట్కా వచ్చి హోటలు ముందాగింది. దాన్లోంచి టిప్‌టాప్‌గా వున్న ఓ కుర్రాడు దిగాడు. ఆతగాడి వెనకాలే మెరపులాంటి అమ్మాయి దిగింది· మరో నాలుగైదు నిమిషాల్లో ఆ యిద్దరూ పైకి వచ్చేశారు. ఆకుర్రాడ్ని చూడగానే నా సంతోషానికి పట్టపగ్గాల్లేకుండా పోయినయి.

ఎగిరి గంతేసి 'ఒరేయ్‌జగగ్గా—జగన్నాథం' అని కేకపెట్టాను. అతను నావైపు చూచాడేగాని ఏమీ జవాబివ్వలేదు. దగ్గరకు పరుగెత్తుకెళ్లి 'ఒరే జగన్నాథం నేన్రా మూర్తిని' అన్నాను భుజంపట్టి వూపేస్తూ.

'అయాం సారీ యు ఆర్ మిస్టేకన్—నాపేరు జగన్నాథంగాదు' అన్నాడు తీవిగా.

'కొయ్‌రాకొయ్ ఒరేయ్, నాదగ్గరట్రా నీ వేషాలు' అన్నాను. అతను కళ్లెర్రచేసి 'షటప్' అన్నాడు. వెంటనే పదహారో నంబరు రూములోకివెళ్ళి తలుపు మూసేశాడు.

తల కొట్టేసినట్టయింది నాకు!

ఆగదికి అటువేపు అంటే పదిహేనులో నేనుంటున్నాను. ఇటువేపు అంటే పదిహేడులో ఒక పంచాయతీబోర్డు ప్రెసిడెంటు వుంటున్నాడు. ఆయన నల్లగా, లావుగా వుంటాడు. గది తలుపులు రెండూ తెరవందే ఆయన అటు లోనికీ వెళ్లలేడు, ఇటు వెలుపలికీ రాలేడు. కిటికీ తలుపులు తెరిచినా, ఫ్యాను రివ్వున తిరిగినా ఆయనకు చాలినంతగాలి సరఫరా గావడంలేదుట. రాత్రిపూట గాలిలేక ఆయన పడే బాధను గురించి వుదయాన్నే కామన్ బాత్రూంవద్ద వుపన్యాసం యిస్తుంటాడు.

పదహారుకు ఎదుటవుండే గదిలో ఓ మెడికల్ రిప్రజెంటటివ్ కుర్రాడుంటున్నాడు. కుర్రాడేమో సన్నగా, అందంగా వున్నాడు గాని, పెట్టుకున్న కళ్లద్దాలు మాత్రం బాగా లావయినవి.

రిప్రజెంటిటివ్‌కు ప్రక్క రూములో ఓ వ్యాపారస్తుడుంటున్నాడు. వ్యాపారస్తుడంటే మామూలుగా అందరు వ్యాపారస్తులాంటివాడు గాదట. రిస్టువాచీలు. ట్రాన్సిస్టర్లూ, బంగారం మాత్రమే బజార్లోకంటే తక్కువ ధరలకు అమ్ముతాడట. 'మా వ్యాపారం బహు డేంజరైంది బ్రదర్ ఆ వ్యాపారం చేయాలంటే గుండె కావాలి. వస్తే లక్షలు పోతే జైలుకి!' అన్నాడోసారి. మిగతా గదుల్లో ఎవరెవ

రుంటున్నారు నాకు తెలిదు. వీళ్లను గురించైనా ఎందుకు చెప్పారంటే పదహారో రూములోకి వెళ్లిన యువకుడి చేత నేను అవమానింపబడడం వీళ్లు ముగ్గురూ చూచారు.

రూములో కూర్చున్న నాకు ఆయువకుడు జగన్నాథంకాడని ఎంతగా నమ్మాలనుకున్నా నావల్ల గావడంలేదు. జగన్నాథాన్ని చూచి రెండేళ్లయింది. వాడితో నాకున్న సాన్నిహిత్యం ఎంతటిదంటే వాడిశరీరం మీద ఎక్కడెక్కడ పుట్టుమచ్చలున్నాయో చెప్ప గలను. వాడికే కూరలు యిష్టమో చెప్ప గలను. వాడెప్పుడెప్పుడు సిగరెట్టు కాలుస్తాడో చెప్పగలను. వాడి బంధువర్గంలో రెండేళ్ల క్రితంవరకూ పుట్టినపాప పేరుతో సహా చెప్పగలను. అయితే యిదేమిటి?

* * *

ఒకానొక మహర్షి కాకి ముక్కులోంచి వూడపడ్డ ఎలుకను బ్రతికించి కాలానుగుణ్యంగా దానిని పిల్లిగానూ, కుక్కగానూ పులిగానూ మార్చినట్టు, ఆ హోటలు కట్టడం మొట్టమొదట చింతపండు గోడౌనుగా వుండేది. ఆతర్వాత పిండి మిషనుగా మారింది. మరి కొన్నాళ్లకు అందులో ఫర్నిచరుషాపు వెలిసింది. ఆ తర్వాత కాఫీ హోటలయింది. ఇప్పుడు లాడ్జింగుగా మారి పోయింది. మళ్లీ ఎప్పుడు అది రూపాంతరం చెందుతుందో ఏమోగాని, యిప్పుడుమాత్రం గదికీ గదికీ మధ్యనుండేవి గోడలుకావు. మామిడి చెక్కలకు ఆకుపచ్చ రంగువేసి నుంచోబెట్టారు. గదిలో వెలిగేది ఎలక్ట్రిక్ బల్బేగాని అది అసమర్థుని కోపంలా వెలవెలా బోతుంటుంది. తిరిగేది సీలింగ్‌ఫ్యానే గాని అది ఎప్పుడు విరిగి విష్ణుమూర్తి చక్రంలా కుత్తుక తెగ వేస్తుందో అనిపిస్తుంటుంది.

పోతే ప్రతిగదికీ ఓమంచం, దానిపైన ఓ పరుపు లాంటిదీ వుంటుంది. పరుపును పరీక్షించి చూస్తే దాన్లో దూదివుందో లేదో తెలీదుగాని, నల్లులు మాత్రం పుష్కలంగా పుష్టిగా కనిపిస్తాయి.

అయితే మాత్రమేం గాక! ఎండకీ వానకీ తలదాచుకునేందుకు ఆ పట్నంలో రోజుకు రెండు రూపాయల అద్దెకు మరిన్ని సౌకర్యాలున్నగదిని సమకూర్చుకోడం కష్టసాధ్యం!

ఏదైనా రహస్యం చెప్పుకునేప్పుడు 'జాగ్రత్త! గోడలకి చెవులుంటాయి అంటుంటారు' కాని అక్కడ మాట్లాడిన ప్రతిమాట ప్రక్కగదుల్లో వాళ్లకి గంట వాయించి నట్టుగా వినిపిస్తూంటుంది. ఏదైనా రహస్యమైతే గుసగుస లాడుకో వల్సిందే! అయితే ఏదో గుసగుసలాడుతున్నారని తెలిసిన వెంటనే చెక్కలకు చెవులు మొలుచుకొస్తాయి!

* * *

వర్షం బాగా ఎక్కువైంది. పట్టపగలే చీకట్లు కమ్ముకుంటున్నాయి. లైట్లు వేసి ఫ్యాన్లు ఆపు చేసుకున్నాం. అప్పుడప్పుడూ ప్రక్క గదిలోంచి నవ్వులు వినిపిస్తున్నాయి.

జగన్నాథానికి ఏడాదిక్రింద పెళ్లయింది. శలవు దొరకనందునా, దూరాభారమైనందువల్లా పెళ్లికి వెళ్లలేకపోయాను. అయినా యిప్పుడా అమ్మాయిని చూస్తే జగన్నాథం 'లక్కీఫెలో' అనిపించింది: తీగలా, సన్నగా. నాజూగ్గా వుంది. ముక్కు కొన దేలింది. పెదవులు అందంగా వంపులు దిరిగివున్నాయి. కట్టుకున్న చీర, తొడుక్కున్న జాకెట్టు, అల్లుకున్న జడ, పెట్టుకున్న సన్నటి గొలుసు— యివన్నీ గూడా ఆ అమ్మాయి 'టేస్టు'ను తెలియజేస్తున్నాయి. మొత్తానికి జగన్నాథం భార్య 'లేడీగర్ల్ !'

మనిషిలో మార్పేమీ లేకున్నా జగన్నాథం వేషంలో మార్పొచ్చింది. మూతి మీద మీసంలో మార్పొచ్చింది. కళ్లలోని దర్జాలో మార్పొచ్చింది.

ఏమిటో...!...అతగాడు నేను జగన్నాథాన్ని కాదని ఎంతగా గోలెట్టినా, అతడే జగన్నాథమని, కాకున్నా అతడే జగన్నాథం కావాలని మనసు వూరకే గోలెడ్తూంది.

రాత్రి ఎనిమిదైంది. అలా బాల్కనీలోకి బయల్దేరాను. రిప్రజెంటేటివ్ కుర్రాడు కారిడార్‌లో పదహారో నంబరు గదిముందు కాళ్లకు జోళ్లు లేకుండా అటూ యిటూ పచార్లు చేస్తున్నాడు. పంచాయతీ ప్రెసిడెంటు రెండు గదులకు మధ్య చెక్కల గోడకు చెవి ఆనించి కూర్చున్నాడు. వ్యాపారి ట్రాన్సిస్టరు కట్టేసి పదహారుమీద చక్షువులను నిలిపి, తన శ్రవణేంద్రియానికి పాములా శబ్దాన్ని రిసీవ్ చేసే శక్తి లేనందుకు చింతిస్తున్నాడు.

అలా బాల్కనీలోకి వెళ్లానో లేదో వాళ్లు ముగ్గురూ నా వెంట వచ్చేశారు. అందరికీ వచ్చిన సందేహం ఒక్కటే 'వీళ్లిద్దరూ భార్యా భర్తలేనా—లేక...' ఒళ్లు మండిపోయింది.

'వాళ్లిద్దరూ మొగుడూ పెళ్లాలే! వాడెవడో గాదు. మా జగన్నాథం. నా డియరెస్టు ఫ్రెండు' గట్టిగా అరచాను. వాళ్లు వెకిలిగా నవ్వి వెళ్లిపోయారు గదుల్లోకి.

ఛోంచేసి గదిలోకొచ్చాను. ప్రక్క గదిలో జంట కొంచెం గట్టిగానే మాట్లాడుకుంటున్నారు.

'పెళ్లంటూ చేసుకోకుంటే మనం భార్యా భర్తలంగామా ఇందూ నా మాట విను. రేపో యిల్లు చూచుకుని కాపురం పెట్టేస్తాం' అంటున్నాడు అతను.

'అలా కుదరదు మధూ! మన పెళ్లి జరగాల్సిందే. రేపే రిజిస్ట్రారు ఆఫీసుకి వెళ్దాం' అంది ఆమె.

మధు! అయితే యితను నిజంగా జగన్నాథం, ఆమె అతని భార్య కాదా! లేక యిదంతా నాటకమా !

ఒక వేళ జగన్నాథమే పేరు మార్చుకుని యీ అమ్మాయిని లేవదీసుకు వచ్చాడేమో! అందుకే పెళ్లి గిళ్లీ వద్దు. ఏక టాకీగా కాపురం పెట్టేస్తామంటున్నాడు. ఆలోచిస్తూంటే మెదడు దిమెక్కి పోతూంది.

'ఇందూ! నీ పట్టుదల నువ్వు వదలకుంటే నీ దారి నీది, నా దారి నాది. పెళ్లి గిళ్లీ నా కిష్టంలేదు: అంతే!' విసురుగా అంటున్నాడు.

'మాయమాటలు చెప్పి, నమ్మించి, చివరకు నువ్వు యిలా చేస్తావా మధూ! కొన్ని గంటలకే నీకు నేను చేదైపోయానా మధూ!' జాలిగా వున్నాయి ఆమె మాటలు.

'చేదూ లేదు. పులుపూ లేదు. వున్న నగలన్నీ తీసుకు వచ్చేయమంటే ముష్టి ఒంటిపేట గొలుసుతో వచ్చావు. వున్న బట్టలన్నీ సూట్‌కేసులో సర్దుకు వచ్చేయమంటే కట్టుకున్న చీరతో వచ్చావు. రేపేం కట్టుకుంటావు ? నా దగ్గరున్న యీ వందా అయిపోతే గడియారం అమ్ముతాననుకో! అదీ అయిపోతే వుంగరంగూడా అమ్ముతాననుకో! ఆ తర్వాత—వుద్యోగం

దొరక్కపోతే అప్పుడు నీ ఒంటిపేట గొలుసుతో మనం ఎన్నాళ్లు తింటాం? ఎన్ని సినిమాలు చూస్తాం? ఎంత సరదాగా వుండగలమో నువ్వే మైనా ఆలోచించావా?'

'నన్ను పెళ్లి చేసుకున్నవాడు నన్ను పోషించగలడనే అనుకున్నాను. చీరలు కొనివ్వగలడనే అనుకున్నాను. సరదాలు తీర్చగలడనే అనుకున్నాను. స్వర్గం చూపిస్తాడనే అనుకున్నాను. అన్నిటినీమించి అతడి విశాల వక్షం మీద తల ఆన్చి యీ ప్రపంచాన్నే మరచి హాయిగా నిదురిస్తామనే అనుకున్నాను మధూ! కాని...'

'కాని...'

'మోసపోతా ననుకోలేదు. నాశనమై పోయాను. సర్వనాశనమై పోయాను మధూ!' ఆతర్వాత ఆ అమ్మాయి వెక్కిళ్ల బరువైన వుచ్ఛ్వాస నిశ్వాసలు వినిపించాయి.

'ఇందూ! ఎందుకింత ఆవేశపడుతావ్?'

'ఛీ! నువ్వూ మనిషివేనా? నీకూ హృదయముందా? నువ్వు దగా కోరువి. దగుల్బాజీవి. పైపై మెరుగులుచూపి నన్ను నాశనం చేశావు వెళ్లు మధూ ... వెళ్లు మళ్లీ యీ జీవితంలో నీముఖం చూపకు.'

'ఇందూ'

'హు...ఇందూ ... యింకా ఏముఖం పెట్టుకుని పిలుస్తావ్? ఛీ...వెళ్లు... ముందిక్కడ్నించి వెళ్లిపో' వస్తూన్న ఏడుపును ఆపుకుందుకు గట్టిప్రయత్నంచేస్తున్న శబ్దమైంది. తలుపుగడి తీసినట్టుగాని, మధు అనబడే ఆ యువకుడు వెళ్లినట్టుగాని అలికిడి వినరాలేదు

ఆ తర్వాత నిశ్శబ్దం ఎంతసేపటికీ మరోమాట వల్లకూ వినిపించలేదు

నిద్రపట్టక పట్టక ఎప్పుడు పట్టిందో ఏమో, కళ్లు తెరిచేప్పటికి వర్షం బాగా తగ్గిపోయి కిటికీలోంచి సూర్యభగవానుడు తొంగి చూస్తున్నాడు. కాలకృత్యాలు తీర్చుకుని నాకు పనివున్న పెద్దమనిషి కోసం బయల్దేరుదామను కుంటున్నాను. మళ్లీ ప్రక్కగదిలోంచి మాటలు వినిపించాయి. రాత్రి జరిగిందంతా జ్ఞాపక మొచ్చింది.

'ఇదుగోబుల్లీ ఆడెవుడో వుండాకోరు విదవ. ఏటి పొయ్యిందు. నువ్వేమీ దిగులు పడవాక. నేనుండా నీకేం గావాల్నో చెప్పు. మీ అమ్మా నాయన కాడికిపోతావా చెప్పు

రైలెక్కిస్తా దారి కర్చులికి డబ్బులిస్తా. లేదా వాళ్ళ అడ్డెస్సియ్యి తంతిగొట్టి పిలిపిస్తా' చెప్పుకుపోతున్నాడు పంచాయతీబోర్డు ప్రెసిడెంటు.

'పోతూపోతూ నామెళ్లో గొలుసుకూడా పట్టుకెళ్లాడండీ! చేతిలో పైసాలేకుండా కట్టుబట్టలతో నన్నీ హోటలుగదిలో విడిచి పారిపోయాడు.' వెక్కిళ్లమధ్య చెబుతూందా అమ్మాయి.

'ఇదుగో — యాడవకుబుల్లీ' చూడు ఆ టిపిను తిని, కాపీతాగు. నేనీలోగా బజారు కెళ్లి బట్టలు పట్టుకొస్తా. నువ్వేం బయపడనాకు...ఇను బుల్లీ.'

ఆమె టిఫిను తినడం మొదలెట్టిందేమో —

'ఆ అట్టా మాపంచి బుల్లివి, ఇదో యిప్పుడేవస్తా' అంటూ వెళ్లాడు ప్రెసిడెంటు.

వాడు జగన్నాథంగానీ, మధుగానీ, ఎంత పనిచేశాడు? అయినింటి ఆడపిల్లను తీసుకొచ్చి కాకులకూ గద్దలకూ వదిలివెళ్లాడు రాస్కెల్!

మళ్లీ మగగొంతు వినిపించింది.

'అయాం సారీ మాడమ్ మీకు కలిగిన కష్టానికి నా సానుభూతి.'— ఇది మెడికల్ రిప్రజెంటేటివ్ గొంతు.

'నేనీ కుర్చీలొక్కని కూర్చుంటే మీకేం అభ్యంతరం లేదనుకుంటాను'

'లేదు కూర్చోండి'

'అయినా అతనలా వెళ్లిపోవడమేమిటి? ప్రేమించు కున్నారు— దట్స్ రైట్ ఇలా అర్ధాంతరంగా మిమ్మల్ని వదిలివెళ్లిన వాడ్ని నేనైతే కాఫీలో సైనైడ్ కలిపి తాగించే వాడ్ని. అసలు మిమ్మల్ని చూస్తూకూర్చుంటే చాలదుటంచీ, మళ్లీ విటమిన్ టానిక్కు పుచ్చుకున్నట్టుంది'

ఆ అమ్మాయి నన్నగా ఏడుస్తున్నట్టుంది.

'చూడండి. మీ పేరేమిటోగాని రాత్రి అతను 'ఇందూ' అంటూంటే విన్నాను. మిమ్మల్ని నేనూ అలానే పిలుస్తాను. అభ్యంతరమా?'

'పిలవండి.'

'చూడండి. ఏడ్చి ఏడ్చి మీ కళ్లిలా వాచివున్నాయో! మీరు చాలా వీక్‌గా వున్నట్టున్నారు. వుండండి. నా వద్ద మంచి టాబ్లెట్సూ, టానిక్సూ సాంపిల్సున్నాయి తెచ్చిస్తాను.' అని లేచివెళ్లి క్షణంలో తిరిగొచ్చి 'యీ టాబ్లెట్సు వుదయం ఒకటి, సాయంత్రం ఒకటి వేసుకోండి. యీ టానిక్కు భోజనానికి ఓ అర్ధగంట ముందు టీస్పూనుతో త్రాగండి. మీరు వారం రోజుల్లో పోల్చుకోలేనంతగా మారిపోతారు.'

'అతగాడు వెళ్లేనాడు వూరికే వెళ్లాడా? మెళ్లో గొలుసు తీసుకెళ్లాడు. చేతిలో పైసా లేకుండా చేసి వెళ్లాడు.'

'ఒట్టి బ్రూట్‌లా వున్నాడు. మీరేం భయపడకండి. ఇదుగో యీ యాభై వుంచండి. మీరు ముందు లేచి ముఖం కడుక్కోండి. ఆ—మరిచాను. మీ వద్ద టాయిలెట్ సామాన్లు ఏమీ లేనట్టుంది. ఇప్పుడే పట్టుకొస్తా. సాయంత్రం టౌను హాల్లో మంచి డ్యాన్సు ప్రోగ్రాంవుంది రెండు టిక్కెట్లు బుక్‌చేస్తాను మీరు కాస్త రిలాక్సయినట్టూ వుంటుంది.' అంటూ రిప్రజెంటటివ్ కెళ్లాడు.

అతను వెళ్లిన అయిదు నిమిషాల్లో ప్రెసిడెంటు వచ్చాడు.


'బుల్లీ — యీ చీర నీ ఒంటికి బాగా నప్పుద్దని తెచ్చినా. దీనీ ఖరీదు యాభై రూపాయలు. తీసుకో. ఇదుగో, సాయంత్రం అరింటికొస్తా యీ చీర కట్టుకుని రడీగా వుండు. సినిమాకెల్దాం...సరేనా' అన్నాడు గద్గద స్వరంతో.

ఆ అమ్మాయి ఏమన్నదో నాకు వినిపించలేదు.

'ఈ యాభైరూపాయలూ నీకాడుంచుకో బుల్లీ. మళ్లీ అరింటికొస్తా—ఏం?' అని వెళ్లాడు.

అప్పటికే నేను వచ్చి అయిదురోజు లయింది. నాకు పని వున్న పెద్ద మనిషి వచ్చాడో లేదో తెలుసుకు రావాలి. గదికి తాళం వేసి బయల్దేరాను. ఆయన రాలేదు. కోపంతో, విసుగుతో వీధులంబడి చెడామడా తిరిగాను.

ఎక్కడ తిరిగినా, ఏం జేసినా ఆ పదహారో నంబరు గదిలో వాళ్లు మరపుకు రావడం లేదు, యీ ప్రెసిడెంటూ, ఆ


LIFEBUOY
for health
ఎక్కడ
లైఫ్‌బాయ్ వున్నదో
అక్కడ ఆరోగ్యము వున్నది
లైఫ్‌బాయ్ తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది. లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన సబ్బులో వుండ వలసిన అన్ని సుగుణములే గాక ఇంకా ఎన్నియో వున్నవని మీరు తెలిసికొందురు.
లైఫ్‌బాయ్ మురికిలో గల క్రిములను కడిగి వేస్తుంది
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

బ్రతుకు కథ

మందుల కుర్రాడూ ఆ అమ్మాయిని ఏం చేయదలచుకున్నారో? ఆలోచిస్తూంటే ఆ అమ్మాయిది గూడా కొంత తప్పులేక పోలే దనిపిస్తూంది. ఎవరో ముక్కూ మొహం తెలిసి కుంకలంతా చీరెలూ, టాయిలెట్ సామాన్లూ, డబ్బూ యిస్తూంటే మాట కోసమయినా వద్దనకుండా పుచ్చుకుంటూంది.

ఫోన్ చేసి, కిళ్ళీకొట్టు దగ్గర నిల్చుంటే ఎవరిదో బలమైన చెయ్యి భుజం మీద పడి వెనక్కి తిరిగి చూచాను. ఎవరో కాదు, జగన్నాథం! హోటల్లో చూచిన జగన్నాథానికీ, యితనికీ వేషంలో తేడా వుంది. అతను టెరిలిన్ పాంటూ, షర్టూ వేసుకున్నాడు. ఇతనేమో పైజమా, లాల్చీ ధరించాడు. అతనికి సన్నటి అందమైన మీసకట్టుంది. ఇతనికి అలాంటిదేమీ లేదు.

'ఏవిటోయ్. అలా కొత్తవాణ్ణి చూచినట్టు చూస్తున్నావ్' అన్నాడు.

హోటల్లో జరిగిందంతా చెప్పాను. 'నీకూ అతగాడికీ యింత దగ్గర పోలికలెలా వచ్చాయి?' అన్నాను.

'ఏమో' అన్నాడు. నా తెలివి తక్కువ ప్రశ్నకి నవ్వుకున్నాను. ఆ తర్వాత జగన్నాథం తన వుద్యోగం పోయిందని చెప్పాడు. నా ఖర్చుతో తిని, సిగరెట్లు తగలేసి 'అర్జంటు పనుంది' అంటూ వెళ్ళాడు.

మూడవుతోంది. కాసేపు విశ్రాంతి తీసుకుందామని రూము కెళ్ళాను. అప్పుడే వ్యాపారస్థుడు పదహారో నెంబరు గదిలోకెళ్తున్నాడు.

'మీరింకా విచారంగా వుండడం బాగులేదు. ఈ స్క్వేర్ వాచి మీ చేతికి బాగా సూట్ అవుతుంది. దీనివెల రెండొందలు కానీండి, మూడొందలు కానీండి, నాకు లెక్కలేదు. దీన్లో నేను వేలు సంపాదించాను. వేలు ఖర్చుపెట్టాను. మీ పేరు ఇందుమతి అనుకుంటాను. ఇది మీకు నా బహుమతి. సాయంత్రం ఆరుగంటలకు నేను టాక్సీ తీసుకొస్తాను. సముద్రపు టొడ్డున గెస్టు హౌస్‌లో రూమ్ బుక్ చేశాను. మీ చేతిలో డబ్బేమీ లేదన్నారుగా. ఈ యాభై వుంచండి. ఆరింటికి రెడీగా వుండండి' అంటూ మెట్లుదిగి రోడ్డు మీదకి వెళ్ళిపోయాడు.

ఇప్పుడీవిడేం చేస్తుంది?

ముగ్గురివద్దా డబ్బు దస్కం తీసుకుంది. ముగ్గురూ సాయంత్రం ఆరు గంటలకు వేరువేరుగా ఎంగేజిమెంట్లు ఫిక్స్ చేసేశారు. ఈవిడ ఎవరికి నో అంటుంది? ఎవరికి సారీ అంటుంది? మొత్తానికి ఎవరో నెరజాణలాగే వుంది. ఈ పూటలో దగకముందే ఆ లబ్బాయి పలాయనం చిత్తగించి ధన్యుడైనాడు. లేకుంటే ఈవిడ వాడిని మార్కెట్లో ఎట్టి అమ్మినా ఆశ్చర్యం లేదు.

సాయంత్రం ఆ అమ్మాయిని ఎగరేసుకెళ్ళే వాళ్ళు ఎవరు కొత్తవాళ్ళో చూస్తామని ఎక్కడికీ వెళ్ళకుండా రూములోనే కూర్చున్నాను.

అయిదయింది.

ప్రక్క గది తలుపుతీసిన చప్పుడైంది. చెప్పులు వేసుకుంటున్న శబ్దం వినిపించింది. క్షణమాగే తల బైట పెట్టి చూచాను. పంచాయతీ ప్రెసిడెంటు యిచ్చిన బట్టల పాకెట్లూ, మందుల కుర్రాడిచ్చిన టాయిలెట్ సామాన్ల పాకెట్లూ తీసుకుని కుడిచేతికి స్క్వేర్ వాచీ పెట్టుకుని స్టైల్‌గా నడిచి వెళ్తూంది. మరో రెండు నిమిషాలాగి బాల్కనీ లోంచి క్రిందికి చూచాను. ఆమె రిక్షా ఎక్కి వెళ్ళిపోతూంది.

ఆరు కాబోతూండగా బాల్కనీలో కుర్చీ వేసుక్కూర్చున్నాను. ప్రెసిడెంటు హడావుడిగా వచ్చి ముఖం కడుక్కుని, బట్టలు మార్చుకుని, సెంటు పులుముకుని పదహారులో కెళ్ళాడు 'బుల్లీ' అంటూ. వెంటనే వెనక్కి తిరిగి ఎదురుగా వుండే రెండు గదులకేసి చూచి పళ్ళు పటపట కొరికాడు. కాసేపటికి మందుల కుర్రాడు వచ్చి ప్రెష్షప్ అయి 'అయాం సారీ మాడమ్' లోపలికెళ్ళి అర్జంటుగా వెనక్కి తిరిగి వచ్చేశాడు కళ్ళజోడు సవరించుకుంటూ.

అప్పుడే టాక్సీలో దిగిన వ్యాపారస్థుడు నిమిషంలో తయారయిపోయి ఓ చిన్న ట్రాన్సిస్టర్ను భుజానికి వ్రేలాడేసుకుని 'అమ్మాయ్' అంటూ లోపలికెళ్ళి విసురుగా వెనక్కి వచ్చేసి బిగ్గరగా ట్రాన్సిస్టరు ట్యూన్ చెయ్యసాగాడు.

ఆ రాత్రే హాకు పని వున్న పెద్దమనిషి

వడం, నా పనిగావడం కూడా జరిగి పోయాయి ఉదయం రైలుకు ప్రయాణం కట్టాము.

* * *

'ఇది యిలా జరిగితే బాగుండును' అను కొన్నది జరగపోవడం సహజం, 'ఇది యిలా జరగకపోతే బాగుండును' అన్నది జరిగి పోవడం గూడా సహజమే! హోటల్లో అమ్మాయి, అబ్బాయి మళ్ళీ కలుసుకుని కథ సుఖాంతం కావాలని గానీ, కలుసుకో కూడా కథ దుఃఖాంతం కావాలని గానీ నేను అనుకోలేదు. తీరామారా నా మనసుకో వాళ్ళను గురించి మిగిలినది ఒక అస్పష్టమైన అభిప్రాయం మాత్రమే!

కాని కావలి స్టేషన్లో బండి ఆగి నప్పుడు ప్లాట్‌ఫారంమీద నిల్చున్న ఆ జంటను చూచి నేను ఆశ్చర్యాంబుధిలో మునిగిపోయినమాట వాస్తవం!

బండిలో మరెక్కడా చోటులేనట్టు వాళ్ళు నేనున్న పెట్టెలోకే ఎక్కుకుంటే, ఆ పెట్టెలోనూ మరెక్కడా స్థలం లేనట్టు నా ఎదురుగానే కూర్చొంటే, ఆనాడు హోటల్లో జరిగిన వృత్తాంతం పది మంది మిత్రులమధ్య కూలాగా చెప్పు కుందుకే అనువుగా వుండేది!

వాళ్ళని పలకరించి మరోసారి అతని చేత అవమానించబడటం యిష్టంలేక పేపరుతో ముఖం చాటు చేసుకున్నంత మాత్రాన అతగాడు నన్ను వదిలిపెట్టలేదు. ప్రక్కనే కూర్చుని పేపరును లాగి అవతల పెట్టినప్పుడు నాకు కోపం రాకపోయినా వచ్చినట్టు నటించాను.

'నన్ను ఫూల్‌ని చేస్తున్నావా? నిన్న నాటకం ఏమిటి? నువ్వు జగన్నాథానివా, మధువా?'

'ఒరేయ్. గట్టిగా అరవకు యిలా దగ్గరగా రా. ఈమె శశి ఎవరనో తెలుసా నా ఫ్రెండు మూర్తి — ఈమె నా భార్య' అన్నాడు.

'ఇంతకీ నువ్వెవరో చెప్పలేదు.'

'నేను నీ జగ్గూనేరా భాయ్.'

'అయితే నిన్న కిళ్ళీకొట్టు దగ్గర...'

'వాడు గూడా నేనేరా భాయ్. ఇంకా నువ్వు తికమకలోనే వున్నావ్. ఇలా చూడు.' అంటూ మీసాలు చేత్తో తీసి జేబులో వేసు కున్నాడు. నా మెదడు మళ్ళీ ఒకసారి మొద్దు బారిపోయింది.

'రిట్రెంచిమెంటు ధర్మమా అని రెండేళ్ళ నుంచి చేస్తూన్న వుద్యోగం వూడిపోయింది. ఎంతమందినో ఆశ్రయిం చాను. పని దొరకలేదు. ఒకప్పూట తినీ, ఒక పూట తినక కొన్నాళ్ళు గడిపాం. కూలీ పని చేశాను. కష్టమెక్కువైంటే గాని, కడుపు నిండేది గాదు. ఎంతో ఆలో చించి, ఎంతో తెగువతో, మొండిధైర్యంతో యీ నాటకం ఆడుతున్నాం. ఇందులో నా పాత్ర తేలికే! కాని మా శశి మాత్రం చాలా కష్టపడుతూంది. కాని ఏం చేయడం? పరిస్థితులవల్ల మేము యిలాంటి నికృష్టస్థితికి దిగజారి పోయాం.' చెప్పుకు పోతున్నాడు జగన్నాథం. ఆ అమ్మాయి కేసి చూచాను. ఎంతో అమా యకంగా వుంది. కన్నీరు ఆవిడ చెంపల మించి సంతతధారగా కారిపోతున్నాయి.

'అయితే యిలా ఎన్నాళ్ళు మానవుల బలహీనతల మీద జీవిస్తారు?'

'యిక ఎన్నాళ్ళో లేదు. ఆడుదువేలకు రెండువందలు తక్కువ. ఇదే నాటకాన్ని చివరసారిగా ఆడి ఆపేస్తాం. వెంటనే ఓ వ్యాపారం ప్రారంభిస్తాము. అన్ని ఏర్పాట్లూ జరిగిపోయాయి గూడాను.'

ఓ పెద్ద స్టేషన్లో బండి ఆగింది. నిన్న జరిగినదానికి క్షమాపణలు చెప్పి వాళ్ళిద్దరూ దిగిపోయారు అక్కడ బండి చాలసేపు ఆగుతుంది. వాళ్ళిద్దర్నీ గేటు దాకా సాగనంపి ప్లాటుఫారం మీద పచార్లు చేస్తున్నాను.

గేటు వద్ద టికెటు కలెక్టరు ఎవరో ప్రయాణీకుడు టిక్కెట్టు బదులు చేతిలో పెట్టిన రెండు రూపాయల నోటును చిరు నవ్వుతో అందుకుని జేబులో వేసుకున్నాడు. ఒకానొక భారీ మనిషి మూడో తరగతి టిక్కెట్టు గేటులో చూపి మొదటి తర గతి పెట్టెలో దర్జాగా ఎక్కి కూర్చు న్నాడు. కిటికీ వద్ద కూర్చున్న ఓ పెద్ద మనిషికి వచ్చునోటు యిస్తూ, 'ఇది తమ వద్ద వుంచండి. పనయితే మీ శ్రమ వృథా పోదులెండి' అంటున్నాడో యువకుడు. లగేజి బుక్‌చేయునని మొరాయించిన పార్సెలు గుమాస్తా చేయి తడిచేసి బుక్ చేయించు కున్న వైనం వో పెద్దమనిషి స్నేహితుడికి వర్ణించి చెబుతున్నాడు.


వీళ్ళంతా నిజాయితీ పరులేనా?

మోసగాళ్ళు కాని దెవరు?

ఉద్యోగం వూడి, పూట గడవక, మను ష్యుల్ని ఫూల్చుచేసి బ్రతుకుతున్న జగన్నాథం మోసగాడా?

డబ్బుకూ, ఆర్హతకూ పెట్టిన పరుగు పందెంలో డబ్బుదే గెలుపు కాగలిగేట్టు చేయగల మన వ్యవస్థకు కాయకల్ప చికిత్స జరిగే దెప్పుడు?

స్టేషను వెలుపల రిక్షా మాట్లాడు కుంటున్న జగన్నాథం, వాడి ప్రక్కనే మెరిసే కళ్ళతో నిల్చున్న శశినిమాస్తూంటే నా మనసు జాలితో నిండిపోయింది. ●



అసభ్యత చలనచిత్రాలలో మాత్రమేనా?

★

-సి. వి. రమణ

ప్రేక్షకుల అభిరుచిని కనిపెట్టిన నిర్మాతలు చలనచిత్రాల్లో వస్త్రాలంకరణపట్ల ఎక్కువ శ్రద్ధచూపి ఆకర్షణీయంగా తయారుచేస్తున్నారు. దీనిని 'అసభ్య వస్త్రాలంకరణ'గా పేర్కొని విమర్శిస్తూ ఇటీవల ఒక దుమారం లేచింది.

చలనచిత్రపరిశ్రమ ఆయా విషయాల్లో అంతగా ముందడుగు వేయటానికి కారణమేమిటి? అని ప్రశ్నించుకొంటే 'అసభ్య వస్త్రాలంకరణ' 'అసభ్యచిత్రాలు' అంటున్న ఈ విమర్శకులే ఆ చిత్రాల నిర్మాణానికి బాధ్యులు అనవలసి వస్తుంది. వారే ఈ ప్రశ్నకి సమాధానం కూడా చెప్పుకోవాలి!

ఏమాత్రం ఆత్మ పరిశీలన చేసుకోగల్గినా 'అశ్లీలం','అసభ్యత' అనే భావానికి చోటుండదు! తిండి, నిద్ర మనిషికి ఎంత అవసరమో 'కామం' లేక 'సెక్సు' అనేది కూడా అంతగానూ అవసరం. అయితే ఈ 'సెక్సు' రహస్యమైనదిగాను, ఏదో తప్పుగాను తరతరాలనుంచి మనలో జీర్ణించుకుపోయింది. నిజంగా ఆలోచిస్తే స్త్రీపురుష సంబంధంలోని అనుభవాన్ని కోరనివారెవ్వరు? ఆనందించనివారెవ్వరు? అటువంటప్పుడు ఈ విధమైన విమర్శ ఎందుకు వస్తున్నట్టు?

దీన్నే మరో విధంగా చెప్పాలంటే ఈ విమర్శకులు దేనినైతే 'అసభ్య' మంటూ విమర్శిస్తున్నారో — దానికోసమే మరీ మరీ ఎగబడుతుంటారు.

ప్రేక్షకుల్లో ఎక్కువ భాగం ఈ అసభ్యత (అని చెప్పుకునేదాన్ని) కోరుకునేవారే. లేకపోతే ఈరకం చిత్రాలు డబ్బు చేసుకోలేవు కదా! నిర్మాతలూ ధైర్యం చేయలేరు!

మనం చిత్రాల వరకు పోవద్దు, ఇది 'మినీయుగం'. 'బికినీ' 'ట్రికినీ'ల వరకు వచ్చాం. ముందు ముందు ఇంకా ఎక్కడికి పోతామో చెప్పలేము. ఇంట్లో నుంచి బయట అడుగు పెడితే చాలు (రంగుటద్దాల వారికి) అసభ్యంలో అడుగు పెడుతున్నట్టుగానే వుంటుంది. చిత్రాల్లో వేషధారణకంటే విచిత్రమైన వేషధారణ మన నిజ జీవితంలో నిత్యం చూస్తున్నాం. అందులో ఆకర్షణ ఆడవారికి తెలుసు, ఉన్న అందం మగవారికీ తెలుసు. అందుకే ఆ రకం వస్త్రాలంకరణ పైపైకి పోతున్నది. ఇలాంటి అనుభూతి మధురంగా ఉన్నంత వరకు ఈ వస్త్రాలంకరణలో 'అభ్యుదయం' ఇలా కొనసాగుతూనే వుంటుంది!

'పెద్దలకు మాత్రమే' చిత్రాలు లాగా 'పెద్దలకు మాత్రమే' పుస్తకాలూ వున్నాయి. ఈ చిత్రాల్ని చిన్నలు పెద్దలు ఎంతగా చూస్తున్నారో పుస్తకాల్ని కూడా అంతగానూ చదువుతున్నారు. 'పెద్దలకు మాత్రమే' అనే ప్రకటన వ్యాపార దృష్ట్యా బాగా లాభదాయకమైనది. దీనినిబట్టి మనమేం గ్రహించుకోవాలి? అసభ్యత అంటే మనుషులకు వంటపట్టదనా? కావలసింది అదే అనా? ఏమైనా అభిరుచిని, కోరికని చంపుకుని 'సభ్యత' అనే కపటమైన ముసుగు కప్పుకు తిరిగే మనుషుల్ని అభినందించి తీరాలి!

ఈనాడు సెక్సు పత్రికలు కోకొల్లలుగా ఉద్భవిస్తున్నాయి. అవన్నీ నిలదొక్కుకోగల్గుతున్నాయి. చలనచిత్రాలతో ఈ పత్రికలని పోల్చుకున్నప్పుడు చలనచిత్రాలు పత్రికలంత 'అతి'గా వుండటంలేదే!

మరి, ఈ పత్రికలు చాలా అసభ్యమైనవి(?). ఎవరూ చదవకపోతే వాటికి భారీ ఆదరణలు ఎలా లభిస్తున్నట్టు? ఈ పత్రికల్ని బజార్లో పెట్టి అమ్ముతున్నా, బజార్లో చదవడం అంత విశృంఖలంగా వుండటం లేదు. సెక్సు పత్రికని దిండు కింద పెట్టుకుని అలాంటి పుస్తకాలపై ఏహ్యభావాన్ని ప్రకటించేవారు మనలో చాలమందున్నారు! లేరా?

రోజులు మారుతున్నకొద్దీ మనుషులు మారుతున్నారు. మనుషులతోపాటు వారి మనస్తత్వమూ అభిరుచులూ మారుతున్నాయి. ఇది అంగీకరించనివారెవరన్నా వున్నారనుకోవచ్చా?

అసభ్యత అని ఈనాడు చెప్పబడుతున్నది ఈనాటిది కాదు. మన సంస్కృ

లితో పాటు; మన జీవన విధానంతోపాటు అనాదినుంచి మనతో అనుసరించి వస్తున్నదే !

విజ్ఞానం అభివృద్ధి అవుతున్నకొద్దీ అభిరుచుల్లో విధానాలూ మారుతుంటాయి. ఎప్పుడూ నవ్యతన్నీ, నవజీవనాన్నీ కోరుకునే మనిషికి ఈ గుణగణాలు అబ్బటంలో ఆశ్చర్యం లేదు.

'బూతు' అనేదాన్ని పూర్వం అనేక రకాలుగా చెప్పుకున్నారు. ఆ పదాల్ని యధాతథంగా వాడకుండా— డొంకతిరుగుడుగా మరింత అశ్లీలంగా చెప్పిన కావ్యాలు ఉదాహరణలై మనకు ఎన్నిలేవు?

శృంగార ప్రబంధ నాయకుడు శ్రీనాధుడు అన్ని తరహాల ఆడవారినీ నఖ శిఖ పర్యంతం వర్ణించి ఆ కవితాధార ద్వారా తాను దాహం తీర్చుకుని—మరింత మందికి పంచి యిచ్చాడు! ఈ నాటికీ వాటిని చదువుకుని ఆనందించని వారు లేరు ! 'చంద్రలేఖా విలాసం'లో తిమ్మకవి చెప్పిన దేమిటి ? ముద్దుపళని 'రాధికా సాంత్వనం'లో తక్కువేముంది ? 'తారా శశాంకం'లో శేషం వెంకటకవి చెప్పని శృంగార భంగిమ లేదు. 'అహల్యా సంక్రందనీయం' పచ్చి శృంగారానికి పేరు. 'మధుర మంగా పుంశ్చలీ విలాసం' అనే వ్యవహారిక వచన రచన ముందు ఇప్పటి సెక్సు సాహిత్యం ఎందుకూ కొరగాదు. పెద్దనామాత్యుడు తక్కువేం చేశాడు ? రామరాజభూషణుడు చెప్పిన శక్తిమతీ కోలాహలుల ఉదంతంలో వ్యంగ్యార్థ మేమిటి ? పోతన కృష్ణుడి రాసలీలలలో తేలించలేదా ? అయితే ఇది భక్తిభావమని, భక్తిభావంలో 'కామం' అనే ప్రశ్న ఉదయించదనీ నోరు మూయిస్తూ 'కామిగాక మోక్ష గామికాడు' అనేశారు !


ఇలా తిరగేస్తే — తండోప తండాలైన కావ్యాలు, ప్రబంధాలు బూతు పుస్తకాలుగా, అసభ్యమైనవిగా మనకి కనిపిస్తాయి. అందులో ఆధునిక సెక్స్ సాహిత్యం కంటె మరిన్నిరెట్లు పచ్చి శృంగారం వొలకుతుంది ! ఆ నాటినుంచి నేటివరకు ఈ గ్రంథాలు పఠనీయంగానే వుంటున్నాయి మరి వీటిని అసభ్యమైనవిగా పేర్కొనాలా? లేకపోతే సభ్యతా సంస్కారాలకు సాహిత్య సౌరభానికి దర్పణాలనుకోవాలా?

'అసభ్యత, అశ్లీలం, సెక్సు, పచ్చి శృంగారం, ఛ ఛ...' అని వాటిని ఏవగించుకుంటున్న మనుషులు సర్వసంగ పరిత్యాగులా? వారికి ఈ రకమైన కోరికలే వుండవా?


'సెక్సు' అనే సమస్య ఈ నాటిది కాదు. మానవజాతి ఉద్భవించి నప్పటినుంచీ వుంది. అయితే దానిని అర్థం చేసుకునే పరిస్థితిలో మాత్రం మార్పు వచ్చింది. ఈ మార్పు కొ●ందరి మనస్సును సంకుచితంగా తయారు చేసింది. వారు ఆ పరిధిలోనుంచి బయట పడలేక పోతున్నారు.

మనకి వీధినాటకాలున్నాయి. ఆ బాలగోపాలమూ ఇందులో 'అసభ్యత'ని మెచ్చుకుంటున్నవారే. ఇక 'తోలుబొమ్మలాట' సంగతి సరేసరి. వాటిలో పచ్చి శృంగారం కోసం గ్రామాలు గ్రామాలే తరలి వస్తుంటాయి! తోలుబొమ్మలాటలు—వాటి ప్రేక్షకుల విభిన్నమనస్తత్వం గురించి పానుగంటివారు చెప్పినదాన్ని ఇక్కడ ఉదహరణంగా తీసుకోవచ్చు. మనకి దేవాలయాలకంటె పవిత్ర స్థలాలు లేవు కదా!వాటిపైననే బూతు బొమ్మలున్నాయే? మరి ఇందులో అసభ్యత లేదా? వుంది. కాని దానిని 'అసభ్యము' అనకూడదుటా! ఈ 'అనకూడదు...' లాంటి భావాలే 'అసభ్యం' అనేదాన్ని ఉత్పత్తి చేస్తున్నాయి. ఇలాంటి భావాలకి ఒక ఫుల్‌స్టాప్ కావాలి. మనిషి పెరుగుదలతో పాటు అతని అభిరుచుల పెరుగుదలని హర్షించలేని భావాలకి స్వస్తి చెప్పాలి.

పూర్వం, ఆరోజుల్లో అందుబాటులో వున్న మార్గాల్ని అనుసరించి శృంగారాన్ని ఆరాధించేవారు. కాలగమనంతో పాటు అన్ని రంగాల్లోనూ సంచలనం కలగడం సహజం. అయితే ఈ సంచలనాన్ని ఒక్కసారిగా భరించలేని 'బూజు మనుషులు' అడ్డు తగులుతూ వుంటారు. కాని, రాను రాను వారుకూడా 'సభ్యత్వం' అనుకునే అబద్ధపు ముసుగుని తొలగించుకుని 'అసభ్యము' అనే నిజంలో కలిసిపోతారనుకోవడం సత్యదూరమా ? ●



సీరియల్



సుజాత

ఉన్నవ విజయలక్ష్మి

2

సుజాత రిక్షా దిగి లోపలికి వెళ్తూంటే సీతాపతిగారు కాంపౌండులో అడుగుపెట్టి గొడుగు ముడిచి మెట్లవైపు దారితీశాడు

కాసేపటి తరువాత ఆయన పిలుపు నందుకుని పెన్సిల్సు కాగితాలు తీసుకుని వెళ్ళింది సుజాత

'బాబుగారు మూడుగంటలకి వెళ్ళిపోతారుట అప్పటికి లెటర్సన్నీ టైపయి సంతకానికి వెళ్ళిపోవాలి,' అంటూ అరదస్తా కాగితాలు నిండిపోయే మేటరు డిక్టేటు చేశారాయన ఆయన ఒక్కొక్క ఉత్తరమే చాదస్తంగా చూసుకుంటూ వాటికి సమాధానం ఏం వ్రాయాలో చెప్తూంటే—

'సగం పుణ్యకాలం ఇక్కడే తీరిపోయేలా వుంది' అనిపించినా ఆ విసుగుదలని మొహంలో ఏమాత్రం వ్యక్తం చెయ్యకుండా అన్నీ ఓపికగా వ్రాసుకుని ఇవతలకి వచ్చింది

ఒంటి గంటయింది అందరూ టిఫిన్ తీసుకోటానికి వెళ్లారు రోజూ భార్య మడిగా చేసి ఇచ్చే టిఫినూ కాఫీ తన గదిలో అలమారులో పెట్టుకున్నది తీసుకుంటున్నాడు సీతాపతిగారు కాఫీ తెచ్చిపెట్టమని ప్యూన్‌కి డబ్బులిచ్చి మళ్ళీ తనపనిలో మునిగిపోయింది సుజాత

కారిడార్‌లో బూట్ల టక టక వినిపించింది 'అప్పుడే వచ్చేస్తున్నాడులా వుందే ఇవాళ — మనకి లంచ్‌టైము ఓ గంట వుంటుంది ఆ గంట పూర్తికాకుండా రావటం ఎందుకు అంటూ ఖబుర్లు చెప్పుకుంటూనో సిగరెట్లు కాల్చుకుంటూనో బయటే వుంటారు అంతా. అలాంటిది ఇవాళ పని త్వరగా పూర్తిచేసుకుంటే, మూడు గంటలకి ప్రొప్రయిటరు గారు వెళ్ళిపోగానే ఏదో సాకుచెప్పి ఇళ్లకి ఉడాయించ వచ్చునని కాబోలు వీళ్లంతా త్వరగా వచ్చేస్తున్నారు' అనుకుంది

'ఆ లెటరు పూర్తయాక ఈ మేటరు కాస్త అర్జెంటుగా టైపుచేసి ఇవ్వాలి'— తన ప్రక్కనే నిలబడి తననే ఉద్దేశిస్తూ అన్న మాటలకి ఉలిక్కిపడి

'ఇప్పటికే బోలెడు అర్జెంటు ఉత్తరాలున్నాయి మళ్ళీ ఇంకొకటా,' అని లోలోపలే చిరాకు పడుతూ తలతిప్పి ప్రక్కకి చూసింది — తెలతెల్లబోయింది అతను వాళ్ల ఆఫీసు స్టాఫ్ కాదు — 'ఏమో నాకు తెలియక పోవచ్చు ఇన్నాళ్ళూ శలవలో వుండి ఇవాళ వచ్చాడేమో — లేకపోతే ఫ్యాక్టరీ నుంచి వచ్చి వుండవచ్చు — అసలు ఎప్పుడో ఎక్కడో చూసినట్లే వుంది' అనుకుంటూ జ్ఞాపకాలతో కుస్తీపడుతూ మౌనంగా మెల్లిగా లేచి నిలబడింది—

అతని పరిస్థితి కూడ సరిగ్గా అలాగే వుంది చేతిలో కాగితం అలాగే పట్టుకుని ఈమెని ఇదివరకు ఎక్కడ చూశానా అని గుర్తు తెచ్చుకోటానికి ప్రయత్నిస్తూ ఓ క్షణం నిలబడిపోయాడు—

'ఎవరైతే నాకేం, ఆఫీసుపని ఏదైనా చెయ్యాల్సిందే' అనుకున్న సుజాతా, 'కామేశ్వర్రావు మానేస్తున్నాడనీ కొత్త టైపిస్టుని తీసుకుంటున్నాం అనీ నాన్నగారు చెప్పారు ఈమే కాబోలు — అదివరకు ఎక్కడ చూశానో గుర్తురావటం లేదు' అనుకున్న అతనూ ఒక్కసారే పెదవి విప్పి ఏదో అనబోయారు సరిగ్గా అదే సమయంలో, ఫలహారం కాఫీ పూర్తిచేసిన సీతాపతిగారు రుమాలుతో మూతి తుడుచుకుంటూ గదిలోంచి ఇవతలకి రాబోతూ గడప దగ్గర్నుంచే అతన్ని చూసి గబుక్కున రుమ్మాలు జేబులో కుక్కుకుని గబ గబ వాళ్లదగ్గరికి వచ్చాడు

'ఎంతవరకు అయిందో చూడాలని వచ్చారా — నేనూ మధ్యమధ్య చూస్తూనే వున్నాను—చాలా వున్నాయి కదూ' అంటూ హడావిడిగా మాట్లాడేస్తూనే, సుజాత టైపుచేసిన ఉత్తరాలని తీసిచూసి,

'సగం పైగానే అయిపోయాయి' అన్నాడు హామీ ఇస్తున్న ధోరణిలో

'నాకు వాటిసంగతేం తెలియదు — ఇది కాస్త త్వరగా టైపు చేయించుకుని వెళ్లాలని వచ్చాను—సరే అవి అయాకనే చెయ్యమనండి' అంటూ రెండు కాగితాలు సీతాపతిగారి చేతిలోపెట్టి వెళ్లిపోయాడతను.

ఇంగ్లీషు, ఉర్దూభాషా అర్థంకాకుండా హడావిడిగా వ్రాసిన కాగితాన్ని ఓసారి కళ్లజోడు తీసి మరోసారి పెట్టుకుని మరీ చూశారు సీతాపతిగారు చివరికి తేలిన సారాంశం ఏమిటంటే ఎ సి సి లో ఓ పోస్టుకి కృష్ణమూర్తి అనే అతను పెట్టుకుంటున్న అప్లికేషను అది — రిఫరెన్సెస్ అన్న దగ్గర నీలకంఠంగారి పేరు కూడ వుంది — ఎవరో చినబాబు స్నేహితుడు కాబోలు అనుకుంటూ వాటిని టేబిలుమీద పెడుతూంటే,

'ఎవరతను' అంది సుజాత తలవంచుకుని పనిచేసుకుంటూనే

'అన్నట్లు నీకు పరిచయం లేదుకదూ —అతనే మన కాబోయే యజమాని. నీలకంఠంగారి ఏకైక పుత్రుడు శ్రీధర్' అన్నాడు.

'అహా', అంటూ ఆ కాగితాలలోకి ఓ
సారి చూసి 'ఇవి నేను టైపు చెయ్యాలా?'
అని ఉలిక్కిపడింది ఆ రాత చూసి

'మన ఆఫీసు ఉత్తరాలు అయిపోనీ —
తరువాత నేను చెప్తాలే ఆ రాత నీకు
అర్థంకాదు' అని వెళ్లిపోయారు సీతా
పతిగారు.

పనంతా పూర్తిచేసుకుని రోజుకంటె
కాస్త త్వరగా ఆఫీసులోనుంచి ఇవతల
పడ్డారు అందరు—

నాలుగ్గంటలు దాటినా నెత్తి మాడ్చే
స్తోంది ఎండ—'అబ్బ మార్చినెలలోనే ఇలా
వుంటే ఇంక ముందు ముందు ఎలా వుం
టుందో చెప్పఖర్లేదు' అనుకుంది సుజాత
రుమాలుతో మొహం తుడుచుకుంటూ

'పోయిన సంవత్సరం కంటెకూడా మరీ
పేల్చేసేలా వున్నాయి ఈ సారి ఎండలు —
ప్చ్ మా వూళ్లో ఎంత హాయిగా వుండేది—
ఇక్కడి ఎండలకి నేనే తట్టుకో లేకుండా
వున్నానే, పెద్ద వయస్సులో అసలే అనా
రోగ్యంతో వుంటున్న అమ్మ ఎలా భరి
స్తోందో—నిక్షేపంలాంటి వూరు ఇల్లు
వదిలి వచ్చేసినందుకావిడ ఎంత బాధపడు
తోందో'

'అరే, సుజాత నువ్వేనా?' గొంతులో
గంపెడు వుత్సాహం వుండలు చుట్టు
కుంటూండగా సంబరంగా పిలిచిన పిలు
పుతో ఉలిక్కిపడి, ఆలోచనలలోంచి తెప్ప
రిల్లి తలతిప్పి చూసింది రోడ్డుకి అటు
ప్రక్కనున్న వ్యక్తి ఆమెని చూసిన సంతో
షం మొహంనిండా కళ్లనిండా నింపుకుని
హడావిడిగా రోడ్డుకి అడ్డంపడి ఇటువేపు
వస్తున్నాడు, చేతిలోవున్న జర్నీబేగ్ కాస్త
బరువుగానేవున్నా లెఖ్ఖచెయ్యకుండా

'నువ్వా ఎప్పుడొచ్చావు' అంది సుజాత
అనుకోకుండా హఠాత్తుగా అతన్ని కలుసు
కున్నందువల్ల కలిగిన ఆశ్చర్యం, అభి
మానం వ్యక్తం చేస్తూ

'అరగంటనుండి ఈ కాగితం చేత్తో
పట్టుకుని మీ ఇంటికోసం వెతుక్కుంటు
న్నాను—పదివీధులు తిరిగాను ఎవరినడిగినా
చెప్పలేక పోతున్నారు ఇంకా ఎంతసేపు
బాబూ అని సనగటం మొదలుపెట్టేసరికి
'పోరా బాబూ'—అంటూ రిక్షావాడ్ని పంపిం
చేశాను' సామానేం ఎక్కువలేదుకదా అని —
అసలీ యింటినెంబర్లయినా ఓ క్రమంలో
వున్నట్లు లేవు' అన్నాడు విసుగ్గా చేతిలో
వున్న కాగితం ఆమెకి చూపిస్తూ

'ఈ మధ్య ఇల్లు మారాం-కొత్త అడ్రసు
ఎలా తెలిసింది' ఎడ్రసుచూస్తూ అనాలోచి
తంగా గబుక్కున అడిగేసింతరువాత, ఎందు
కడిగానా అని నాలుక కరుచుకుంది—

ఆమె భయపడినట్లే అతని మొహంలో
రంగులు క్షణంలో మారిపోయాయి—
'మనసువుంటే మార్గం వుండక పోదు
సుజా—మీలా అందర్నీ క్షణాలమీద మరిచి



పోతేం—మా పల్లెటూరి వాళ్ళతీరే అంత— బంధువులు మన వాళ్ళు అంటూ పాకులాడతాం'. లేని నవ్వు తెచ్చుకుని అంటున్న నిష్కార్యం స్పష్టంగా ధ్వనించింది అతని మాటల్లో.

'మేం మాత్రం మరిచిపోయామా ఏమిటి —ఉత్తరం వ్రాయాలనుకుంటూనే అశ్రద్ధ చేశాను' అంది తన పొరపాటుని సరిదిద్దుకోడానికి ప్రయత్నిస్తూ.

'అసలే వీధిలోనేలే ఇల్లు - బాగు బరువుగా వున్నట్లుంది — చాలా సేపటినుండి పట్టుకున్నావు పాపం—కాస్సే పిలాతే'అంటూ చెయ్యిచాచి అందుకోబోయింది.

'సరేలే. నువ్వసలే సుకుమారివి — ఇది వేసుకుని నడిరోడ్డుమీద పడగలవు — నాకు బరువేమిటి. ఇంతకన్న మోటుపనులతో బండబారి పోయాను' హాస్యంగా భుజం చరుచుకున్నాడు సూర్యనారాయణ.

'అబ్బో — మొనగాడివే — రోజుకి ఎన్ని ఎకరాలు దున్నులావేమిటి' అమాయకత్వం నటిస్తూ అంది సుజాత.

'నా మాటకేంగాని—నువ్వు రోజుకి ఎంత దూరం నడుస్తున్నావో చెప్పు — ఉద్యోగం చేసుకుంటూ కూడ, హాయిగా ఏరికాలోనో రాకుండా ఎందుకొచ్చిన పాదుపు—ఆ మొహం చూసుకో ఎలా కందిపోయిందో' — అతని మాటల్లో ఆప్యాయత కంటె అవహేళనే ఎక్కువ ధ్వనించటంతో, అసలే ఎండకి

సుజాత

వాడిపోయిన సుజాత మొహం రోషంతో ఇంకా కందిపోయింది.

'రోజూ రానూ పోనూ ఏ రెండు రూపాయలో రిక్షావాళ్ళకి పొయ్యటానికి మేం మీలా భాగ్యవంతులం కాదుగా— ఏ అరగంటకో ఒకటయినా బస్సు అంటూ వున్నాయి కనక బ్రతికిపోయాం—'

సుజాత మాటలు పూర్తి కాకుండానే ప్రక్క సందులోంచి దూసుకు వచ్చిన సైకిలు వీళ్ళని ఢీకొట్టినంత పనిచేసి చటుక్కున ప్రక్కకి తప్పుకుంది బెల్లైనా మ్రోగించకుండా దర్జాగా వచ్చేసిన ఆ అమ్మాయి తప్పంతా వీళ్ళదే అయినట్లు ఈసడింపుగా ఓ చూపు పారేసి, చెవుల రింగులు అల్లాల్లాడేలా జిర్నన తల తిప్పుకుని నిర్లక్ష్యంగా సైకిలు తొక్కుకుంటూ వెళ్ళిపోయింది— ఆ పిల్ల పంజాబీ డ్రెస్సు మీద వయ్యారంగా వేసుకున్న వల్లెవాటు గాలిలో తేలితేలి పోతూ మరి కాస్సేపటికి పూర్తిగా రోడ్డు మీద జీరాడుతుందేమోనన్నట్లుగా ఎగిరెగిరి పడుతోంది—

'ఆ కొంగు అయినా కాస్త దోపుకుంటే బాగుండును— అది కాస్తా చక్రంలో చుట్టుకుందంటే తల్లక్రిందులుగా పడుతుంది ఆ పిల్ల'అని—

'పోనీ నువ్వు కూడ ఓ సైకిలు కొనుక్కోక పోయావా— హాయిగా ఆఫీసుకి వెళ్ళి వస్తూ వుండొచ్చు' అన్నాడు సూర్యం వెటకారంగా.

'నాకూ సరదాగానే వుంది బావా, కాని నేర్పే వాళ్ళే ఎవరూ కనిపించలేదు- ఇదుగో ఇప్పుడు నువ్వు వచ్చావుగా నేర్పుతానంటే కొనుక్కుంటాను.' రాబోతున్న నవ్వుని మునిపంటితో అదిమి పట్టి కొంటెగా అతని కళ్ళలోకి చూస్తూ అంది.

తను అతి తెలివిగా, పెద్ద హాసం చేస్తున్నట్లు మాట్లాడింది కాస్తా ఇలా ఎదురు తిరగటంతో క్షణం తెల్లబోయి,

'సరేలే, నేనే నేర్పాలి, నా సైకిలు అనుభవం ఈ జన్మలో మరిచిపోను. అంటూ సిగ్గుపడుతున్నవాడిలా నవ్వేశాడు...

'బావొచ్చాడమ్మా' అంది సుజాత, దగ్గరగా వేసి వున్న తలుపులని తోసుకుని లోపలికి వెళ్తూ.

'ఎవరూ?' అంటూ వంటింట్లోంచి తొంగిచూసి. కూతురితో మాట్లాడుతున్న సూర్యాన్ని చూసి ఓ సారి మొహం చిట్లించుకుని మళ్ళీ అంతలోనే మామూలుగా అయి ఇవతల గదిలోకి వచ్చింది.

'ఇదేనా రావటం — ఇంట్లో అంతా కులాసాగా వున్నారా' అంటూ అభిమానంగా పలకరించింది.


'ఆ. అంతా బాగున్నారు — మీరు మరీ దూరంగా వచ్చేశారని అమ్మ ఒకటే బాధపడుతోంది—ఏ నాలుగు నెలలకో మీ దగ్గర్నించి ఉత్తరం వస్తే మిమ్మల్ని చూసినట్లే సంబరపడుతుంది — ఈ మధ్య బొత్తిగా ఉత్తరం వ్రాయటమే మానేశారు' అన్నాడు బ్యాగు గోడవార పెడుతూ.

'ఏం అభిమానం వొలకపోస్తున్నారు బాబూ' అని మనస్సులో అనుకుని,

'ఉత్తరం వ్రాయాలంటే ఏదో అశ్రద్ధ. అంతకన్న మరేం లేదు' అని పైకి సమాధానం చెప్పి.

'డికాక్షన్ ఉంది. బావకి కూడ కాఫీ కలిపి పట్టా అమ్మా, ఓ గ్లాసుతో చల్లటి మంచినీళ్ళు కూడ' అంటూ లోపలికి కేక వేసింది.

'అలా పెరట్లోకి వెళ్ళి కాళ్ళు కడుక్కురా—కాఫీ తాగాక స్నానం చేద్దువుగాని' అంది పెట్టెలోంచి టవల్ తీసి కుర్చీమీద



వేస్తూ:

'స్నానం హోటలుకి వెళ్ళాక చేస్తాను– ఆ బ్యాగ్ మీకే. మీ తోటలో మామిడి కాయలు సపోటాలు ఇచ్చింది అమ్మ' అని, కాళ్ళు కడుక్కోటానికి పెరటివేపుకి వెళ్ళాడు.

'మేము ఇక్కడ ఉండగా హోటల్లో దిటగం ఏమిటి చెప్పు — ఏ టాక్సీలోనో వచ్చావేమో అందుకే ఈవేళప్పుడొచ్చావనుకున్నాను — పోనీ ఇప్పుడయినా వెళ్ళి సామాను తెచ్చేసుకో' అంది అతను రాగానే.

'వేరే పనిమీద ఇంకో అతన్తో కలిసి వచ్చాలే, ఇద్దరం హోటల్లో దిగాం.' మొహం తుడుచుకుని టవల్ కుర్చీమీద పడేశాడు.

ఇంక ఆట్టే బలవంతం చెయ్యాల్సిన అవసరం లేదు అని మాట్లాడక వూరుకుంది మీనాక్షమ్మ.

తను అడగదలుచుకున్నది ఎలా అడగాలా అని ఆలోచిస్తూ మౌనంగా కాఫీ త్రాగటంలో మునిగి పోయాడు సూర్యనారాయణ—తీరా అడిగితే అత్తయ్య ఏమయినా బాధపడుతుందేమోనని మథనపడుతున్నాడు ఓ ప్రక్క– ఉన్నమాటే కదా' ఇంకా బాధపడటం ఎందుకు అనిపిస్తోంది మరోసారి.

ఖాళీ కప్పు టేబిలు మీద పెడుతూ, 'ఇల్లు అమ్మేసేయాలనుకుంటున్నారుటగా' అన్నాడు చివరికి మెల్లిగా.

అతని మొహం వంక చూడలేనట్లు తల వంచుకుంది మీనాక్షమ్మ — అసలు అతను ఆ ప్రస్తావన తీసుకొస్తాడేమో, ఆ పని మీదే వచ్చాడేమోనని అతన్ని చూడగానే అనిపించింది ఆవిడకి.

ఆవిడ దగ్గర్నించి ఎంతకీ సమాధానం రాక పోవటంతో మళ్ళీ అతనే అన్నాడు.

'మొన్న అక్కడికి వెళ్తే పూర్ణయ్యగారు చెప్పారు, మొదట నేను నమ్మలేదు– సరే మీ ఉత్తరం చూపించాడు. మీ కొత్త ఎడ్రసు కూడ ఆయన ఇచ్చాడు — వాళ్ళు అమ్మేసేయదలుచుకుంటే నేనేకొంటాను, పుట్టింటి ఆస్తి నేను పెరిగి పెద్దదాన్నయిన ఇల్లు వీళ్ళకి వాళ్ళకీ పోవటం ఎందుకు అంటోంది అమ్మ—నీకు వుత్తరం వ్రాయాలనుకుంది–సరే, నేనెలాగూ వస్తున్నాను కదా అని......'

'మేడ తీసుకుంటానంటే నాకు చాలా

గమనిక

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తిపేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునవే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —సం॥

సుజాత

సంతోషంగా వుంది—ఏమిటో ఆ వూళ్ళో ఆ ఇంటో వుండలేక పోయాం—కొన్నాళ్ళు తీర్థయాత్రలూ అవీ అయాక సుజా స్నేహితురాలెవరో వుందని ఇక్కడికి వచ్చాం—ఆ తరువాత ఏదో ఉద్యోగం దొరికింది — బొత్తిగా మనస్సులు చెదిరి పోయాయి. అవి కాస్త కుదుట పడిందాకా వూరుకుందాం అని ఒప్పుకున్నావే కాని అది ఉద్యోగం చెయ్యటం నాకసలు ఇష్టంలేదు—ఆ ఇల్లు అమ్మి మెల్లిగా దాని పెళ్లి అయిందనిపిస్తే నాకింకే దిగులూ వుండదు—చేతిలో ఏమైనా పైసా వరకా మిగిలితే అది పట్టుకుని ఏ కాశికో వెళ్ళిపోతాను—' ఏదో మాట్లాడుతోందే కాని అప్పటికే కన్నీళ్ళతో ఆవిడ కొంగు తడిసిపోయింది—ఇంక వెక్కిళ్ళు ఆపుకోలేక కొంగు నోటికి అడ్డం పెట్టుకుంది.

కాశీ వెళ్లటం ఏమిటత్తయ్యా — పెళ్లి అయితే మాత్రం సుజా నిన్ను వదిలిపెడు తుందా, తన దగ్గరే వుంచుకుంటుంది—అత్తా ఆడబిడ్డలు వాళ్ళందరి మధ్య వుండడం ఇష్టం లేక పోతే నువ్వు మా దగ్గరికి వచ్చేసెయి హాయిగా — అయినా సుజా...' విలిపిగా నవ్వుతూ గుమ్మం వైపు చూశాడు - చాలా సేపటి క్రిందటే సుజాత అక్కడ నుంచి వంట గదిలోకి వెళ్ళిపోయిందని, అక్కడ ముడుకులలో తల దూర్చి కూర్చుని, పైకి వినపడకుండా గుండెలు అవిసిపోయేలా కుమిలిపోతోందని అతనికి తెలియదు.

అది గ్రహించుకో గలిగిన మీనాక్షమ్మ 'దానికది మామూలేగా.' అనుకుని నిట్టూర్చు విడిచి,

'ఏమో ఏం జరగబోతోందో.' అంది అంతా భగవంతుడిదే భారం అన్నట్లు.

ఇంటి విషయం మరొకసారి కదుపుదామా, డబ్బు సమకూర్చుకున్నాక ఉత్తరం వ్రాస్తానని చెప్దామా అనుకున్న సూర్యనారాయణ ఆ సమయంలో ఆవిడ్ని యింకా బాధ పెట్టటం ఇష్టంలేక, కాస్సేపు ఇవీ అవీ మాట్లాడి.

'సముద్రతత్తయ్యా వెళ్లాలి. రేపు మళ్లీ వచ్చి కలుస్తా' అంటూ లేచాడు.

'మంచిది నాయనా, రేపు భోజనానికి ఇక్కడికే వచ్చేసెయి' అందావిడ.

* * *

సూర్యనారాయణా సుజాతా పొక్కాత్తు మేనత్త మేనమామ పిల్లలు. వాళ్లిద్దరూ భార్యాభర్తలు కావాలని సూర్యం తల్లి శాంతమ్మా, అమ్మమ్మ అచ్చమ్మగారూ ఎంతగానో ముచ్చటపడి, సుజాత పుట్టక పూర్వమే రంగనాథం దగ్గర మాట తీసేసుకున్నారు కూడ-అయినా సుజాతకీ రంగనాథం దంపతులకీ ఆ వివాహం పట్ల నిసుఖత్వం కలగటానికి కారణాలు చెప్పలేనివి చాలా వున్నాయి.

మొదటిది అతని రూపం — సూర్యం అచ్చం తండ్రి నోట్లోంచి వూడిపడినట్లు వుంటాడు—

నల్లగా నిగనిగ లాడుతున్న పరేషుపండు చాయ. ఎత్తుపళ్ళు, మిడిగుడ్లు. ఒక్కసారి చూస్తేనే మొహం మొత్తిపోయేటట్లుండే నరసింహాన్ని శాంత ఎలా చేసుకుందో నని సందేహంగ రంగనాథాన్ని చాలా రోజులు పట్టుకుని పీడిస్తూండేది.కట్నంగా పోయేటంత ఆస్తి వుందని ఇచ్చారే కాని శాంత అభిప్రాయం ఒక్కరూ అడిగివుండరు—అప్పటికి నే నింకా చెం పెద్దవాడి నయినా పెత్తనం సాగివుంటే ఆ పెళ్లి జరగటానికి వీల్లేదని నాన్నగారితో పోట్లాడే వాడిని అనుకుంటూ చెల్లెలికి అన్యాయం జరిగిపోయిందని బాధపడేవాడు—కాని ఆ చెల్లెలు, భర్త అనాకారితనం గురించి ఏనాడూ బాధపడలేదని తెలుసుకుని ఆశ్చర్యపోయాడు. ఇంక ఆమె ని గురించి జాలి పడాల్సింది లేదనిపించింది—అయితే ఆ చెల్లెలు పెద్దదయి తనకొడుకు విషయంలోకూడ ఎవ్వరూ ఎలాంటి వంక పెట్టరాదని అభిప్రాయం పడటంమాత్రం అతను ఆమోదించలేక పోయాడు.

ఇంక, సూర్యం చదువుకూడ అంతంత మాత్రంగానే వుండేది — ఆ పల్లెటూరిలో వీధిబడిలో నాలుగోక్లాసు పూర్తిచేసేసరికే పన్నెండేళ్ళు నిండాయతనికి. చదువు రాక పోయినా అపరిమితమయిన అల్లరి పెద్ద మాటలు మాట్లాడటం మాత్రం బాగా వంటబట్టాయి. స్నేహితులతో కలసి దొంగతనంగా తోటల్లో పడి మామిడి పిందెలు 'సీమ చింతకాయలు కోసుకు తినటం వేళా పాళా లేకుండా కాలవలో ఈత కొట్టటం బాగా అలవాటయ్యాయి. లేక లేక కలిగిన ఒక్కగా నొక్కడు కావటంవల్ల భయభక్తులు చెప్పలేక పోయారు తల్లి

ంద్రులు. కాకపోయినా కొడుక్కి చదువు అంటటంలేదు అనే బెంగ నరసింహానికి ఎంత మాత్రం వుండేది కాదు. ఎప్పుడూ రైతులూ పొలంపనులూ హడావిడే కాకుండా అవసరంలో వున్నవాళ్ళకి అప్పు లివ్వటం మళ్ళీ వడ్డీతోసహా వాటిని వసూలు చేసుకోటం ఈ లావాదేవీలతో తల మునకలయే అతను ఇంటివిషయాలు అంతగా పట్టించుకునేవాడూ కాదు—చివరికి ఎలాగో సూర్యం ఆ వూళ్ళోవున్న చదువు పూర్తయింది అనిపించటంతో పై చదువులకి అన్నగారి దగ్గరవుంచే ఉద్దేశ్యంతో వాడిని వెంటపెట్టుకు వచ్చింది శాంతమ్మ.

చెల్లెలి అభిప్రాయం వినగానే, మేనల్లుడి సంగతి తెలిసినా, తనకి అలవాటయిన ధోరణిలో అప్పటి కప్పుడు నాలుగు ప్రశ్నలు వేసి అతని తెలివితేటలు పరీక్షించి మరేమీ అనలేక తల తడుముకుంటూ కూర్చున్నాడు రంగనాథం.

అన్నగారి ప్రశ్నలకి కొడుకు తెల్లమొహం వేయటం చివరికెలాగో తడబడుతూ అతను చెప్పిన సమాధానం వింటూనే అన్నగారి మొహంలో రంగులు మారటం అంతా గమనించిన శాంతమ్మ కొస్త చిన్న బుచ్చుకుని.

'అక్కడి మేష్టర్లు సరిగ్గా చెప్పరన్నయ్యా—ఎంతసేపూ, మీ గేదె ఈనితే జున్నుపాలు తెస్తావా, మీ పెరట్లో కాసిన అనపకాయలు తెస్తావా అంటూ పిల్లల్ని అడగటం తప్ప వాళ్ళకి నాలుగు ముక్కలు వంటపట్టేలా చేయాలనే ధోరణి వుండదు వాళ్ళకి—నెల నెల ఇచ్చే జీతం కాకుండా పొలంలో పండిన సమస్తము కాస్తో కూస్తో పంపిస్తూనే వుంటాం. అప్పటికీ వాళ్ళకి తృప్తి వుండదు—అయినా అసలంతకి ఆ మేష్టర్లకే రాదులే పిల్లలకేం చెప్తారు ఇంక' అంది.

'కాకపోయినా బండిదిగి వచ్చిన వ్యవధి లేకుండా ఇన్ని ప్రశ్నలువేసి హడలగొడితే ఏం చెప్తాడు కుర్రవాడమ్మ—ఈ మేష్టర్లకి పిల్లల్ని చూసేసరికి ప్రశ్నలు అలా పుట్టుకు వస్తాయిలా వుంది ఓ వేళపాళ లేకుండా' అంటూ కొడుకు మీద విసుక్కుంది అచ్చమ్మగారు.

వాళ్ళ ధోరణికి చిన్నగా నవ్వుకుంటూ, 'మీకు బోలెడు డబ్బుంది కదుటే—నీ కొడుక్కి చదువు రాకపోతే మాత్రమేం.' అన్నాడు రంగనాథం చెల్లెలితో హాస్యంగా.

'అదంతా నాకు తెలియదు—ఇంక వీడి బాధ్యత అంతా నీదే—అల్లుడిని కలక్టరే చేసుకుంటావో పొలందున్నుకునే రైతునే చేస్తావో నీ ఇష్టం' అంటూ మురిపెంగా కొడుకుని దగ్గరకు తీసుకుని, గజగజ లాడిపోతూ చెమటలు కక్కుకుంటున్న వాడి మొహం కొంగుతో తుడుస్తూన్న శాంతమ్మ కాని


'బాగా చెప్పావే' అంటూ అభిమానంగా కూతుర్నీ మనవడినీ చూసుకుంటున్న అచ్చమ్మగారుగాని, రంగనాథం దంపతులు విసుగ్గా మొహాలు చిట్లించుకోటం గమనించలేదు.

నాలుగు రోజులుండి కొడుకు బెదురు కాస్త పోగొట్టి, 'నీకేం భయంలేదు. నీకు ఎప్పుడు చూడాలనిపిస్తే అప్పుడు ఒక్క మాట రాశావంటే వెంటనే వచ్చి చూస్తాను.' అని వాడికి ధైర్యం చెప్పి తిరుగు ప్రయాణం అయింది శాంతమ్మ.

సూర్యం కన్న ఆరేళ్ళ చిన్నది సుజాత రెండవ తరగతి చదువుతున్నా. సూర్యాన్ని అన్నగారు ఎలాగో తంటాలుపడి నాలుగో క్లాసులో చేర్పించడమే ఆమెకి బోలెడు సంబరంగా వుంది.

'శ్రద్ధగా చదువుకోవాలి. మంచి మార్కులు రాకపోతే అందరూ నవ్వుతారు' అని మేనమామ ఎంతచెప్పినా వాడిదృష్టి చదువుమీద వుండేదికాదు. వందలకొలదీ విద్యార్థులకి విజ్ఞానభిక్ష పెట్టి ప్రయోజకుల్ని చేసిన రంగనాథం తెలివీ ఓపికా స్వంత మేనల్లుడి దగ్గర ఎందుకూ పనికి రాకుండా పోయాయి. 'నాకీ చదువూ స్కూళ్ళూ ఏమీ వద్దు. హాయిగా ఇంటికి వెళ్ళిపోతాను' అని వాడంటాడేమోనని అతనికి అప్పుడప్పుడు అనిపించేది. కాని వాడు ఆ మాటమాత్రం అనేవాడు కాదు. అందు క్కారణం—వాడి అదృష్టంవల్ల తనలాంటి స్నేహితులు కొంతమంది దొరికారు ఆ వూళ్ళోకూడా.

(ఇంకావుంది).



క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు

అనువాదం: తిరుమల రామచంద్ర

వెంపనాళ్ళ నాయిలు



కుమారుడు కలుగడం వల్ల ఉదయనుడు ఆనందంతో మురిసిపోతున్నాడు. ఒకనాడు యౌగంధరాయణుడు ఉదయనునితో ఇలా విన్నవించాడు:— "దేవ, దేవతలకు తగిన కుమారుడు మీకు కలిగాడు మీది గొప్ప అదృష్టం. దేవర వారి కుమారుణ్ని రక్షించడానికి ఈశ్వరుడే తన గణంలో ఒకనిని నియమించాడు. ఆ గణంలోని వారి పేరు స్తంభకుడు అతడు పాపాలను స్తంభింప జేయగలవాడు. విద్యాధరాధిపులందరూ తమ ప్రభువు మీ కుమారుడుగా అవతరించడని తెలుసుకొని, అతని అభిషేకం కోసం నిరీక్షిస్తున్నారు. ఈ సంగతిని నారద మహర్షి నాకు తెలిపారు. మీకు మనవి చేసినాను."

యౌగంధరాయణుడు తర్వాత రాజకుమారునికి విద్యావినయసంపదలు కలిగే ఏర్పాట్లు చేయించడు.

ఒకనాడు ఉదయనుడు కొలువుదీరి ఉన్నాడు. అనంతంగా వున్న సామంతుల కిరీట కాంతులలో సభాంగణం వెలిగిపోతున్నది. హఠాత్తుగా ఆకాశమంతా బంగారు వాన కురిసినట్టు పచ్చనయింది. అందరూ ఇదేమిటని ఆకాశం వైపు చూస్తుండగా, ఆకాశ నుంచి ఒక దివ్య పురుషుడు దిగివచ్చి, సభాస్థలిలో అడుగు పెట్టాడు అతడొక విద్యాధరుడు. అతడు చెవులకు పెట్టుకున్న ఇంద్రనీల మణి కుండలాల ఆనీలకాంతులు చెంపలపై పడుతూ, అతని ముఖానికి కళంకంతో అపూర్వ శోభ కలిగిస్తూ, మృగలాంఛనుడైన చంద్రుడనే భ్రాంతిని కలిగిస్తున్నాయి ఆతడు ఆకాశం వంటి నీలకాంతులు విరజిమ్మే ఖడ్గాన్ని చేతో పట్టుకున్నాడు. దానిని చూడగా నల్లకలువ రేకుల పెద్ద దండను పట్టుకొన్నట్టు అనిపించింది.

ఉదయనుడు ఆతనిని చూచాడు. కళ్ళు రెప్పలు వేయకుండా చూచాడు. ఆశ్చర్యం అతనిని ముంచెత్తింది. అతనికి స్వాగత మివ్వడానికి సంరంభంతో లేచాడు. లేచినప్పుడు, మెడలోని ముత్యాల దండలు వూగిసలాడాయి. అంగదాలు ఒకదాని కొకటి తగిలి రణగుణధ్వని కలిగింది.

ఉదయనుడు ఆతనికి, స్వాగత మిచ్చి, ఉచితాసనంలో కూర్చోబెట్టాడు. రాజు, సభాసదు లందరూ అతని ముఖమే చూస్తూ వుండిపోయారు. సభ అంతా, చిత్రంలో వ్రాసినట్టు వుండిపోయింది.

"అయ్యా, తమ రెవరు?" అని రాజు ప్రశ్నించాడు. అతడు మాట్లాడడానికి పెదవి కదిపాడు. అతని శుభ్ర దంత కాంతి పుంజాలు ఆ సభను కైలాసవాసి అయిన శివుని సంతోషపెట్టడానికా అన్నట్టు స్ఫటికమయంగా మెరిసేట్టు చేసాయి. అతడు ఇలా అన్నాడు:—

"మహారాజా, నీ బోటి వారి దర్శనం, నీ బోటి వారితో సల్లాపించడం, సాంగత్యం కంటికి విందు, చెవులకు సుధా వర్షం, శుభ సంపదలు కలిగిస్తాయి. నా పేరు శక్తిదేవుడు. నేనొక విద్యాధరేశ్వరుడిని. కైలాసానికి వెళ్ళడానికి ముందు నా స్వామిని దర్శించడం కోసం వచ్చాను. సర్వవిద్యాధరులకు నీ కుమారుడు చక్రవర్తి అవుతాడు. హరుని అనుగ్రహం వల్ల సాక్షాన్మన్మథుడే నీ కుమారుడుగా జన్మించాడని విని అతని దర్శించ

దానికి వచ్చాను.''

ఆ మాటలు వినగానే ఉదయనునికి అమృత ధారలతో స్నానం చేసినట్లయింది. రాణి వాసవదత్త ఒడిలో వున్న తన కుమారుణ్ణి శక్తిదేవునికి చూపించాడు. శక్తిదేవుడు రాజకుమారునికి నమస్కరించాడు. "ఏ సంగతి ఏమిటి?'' అని రాజు అడుగగా ఇలా అన్నాడు:—

రాజా, పూర్వం వర్ధమానపురాన్ని పరోపకారి అనే రాజు పాలించేవాడు. అతనికి హేమప్రభ అనే భార్య ఉండేది. ఆమె మన్మథునికే పుట్టినిల్లా అన్నంత సుందరి. వీరిద్దరికీ కనకరేఖ అనే కుమార్తె కలిగింది. ఆ కన్య మన్మథుడు జగత్తుని జయించి సంపాదించిన విజయలక్ష్మిలాగ ఉండేది.

ఆమెకు పెండ్లి ఈడు వచ్చింది. తల్లిదండ్రులు పెండ్లి ప్రయత్నాలు చేయడం ప్రారంభించారు. కాని, కనకరేఖ మాత్రం వారితో ఇలా అన్నది— "కనకపురి అనే ఒక పట్టణం వుంది. దానిని చూచిన వానినే నేను పెండ్లాడుతాను'' అని. తన కుమార్తె ప్రౌఢయవ్వన సంపదగలది. ఆమెను నిర్బంధిస్తే ప్రయోజనం ఏమిటి? అందువల్ల రాజు దృఢనిశ్చయంగల తన కుమార్తె వ్రతం ప్రకారమే కానిమ్మని అనుకున్నాడు. కాని, ఆ పట్టణం ఎక్కడుందో తెలియదు. అందువల్ల తన కుమార్తె విషయంలో శోకాకులుడయ్యాడు. అయినా, "కనకపురి అనే పట్టణాన్ని ఎవడైతే చూచాడో వాడికి నా కుమార్తెను, సంపదను ఇస్తాను.'' అని తన రాజ్యంలో దండోరా వేయించాడు. కాని, భూతలంలో కనకపురి అనేది ఉన్నట్లుగాని, విన్నట్లుగాని, తమకు తెలియదని జనం చెప్పడంవల్ల అతనికి మరింత దుఃఖమయింది.

ఆ నగరంలో శక్తిదేవుడనే బ్రాహ్మణుడుండేవాడు. వాడు జూదగాడు. వట్టి అబద్ధాలకోరు. అతడు రాజాస్థానానికి వచ్చి, కనకపురిని తాను చూచినట్లు అబద్ధమాడాడు. రాజు అతనిని తన కుమార్తె వద్దకు పిలుచుకొని పోయి "పుత్రీ, కనకపురిని చూచినట్లు ఈ యువకుడు చెబుతున్నాడు.'' అని ఎంతో ఆదరంతో చెప్పాడు.

రాజకుమార్తె చాల గడసరి. "యువకుడా ఆ నగరాన్ని ఎక్కడ చూచావు? ఎలా చూచావు?'' అని ప్రశ్నించింది. శక్తిదేవుడు మిథ్యా వర్ణన చేశాడు. ఆ పట్టణాన్ని గురించి లేనిపోని వర్ణనలు చేశాడు. రాజకుమార్తె కనకరేఖ అతడు వట్టి మాటకారి, అబద్ధాలు ఆడుతున్నాడని గ్రహించింది. చాల కోపం వచ్చింది. అతనిని వెళ్ళగొట్టండని కనుబొమ్మలతోనే సైగ చేసింది. చేటికలు అతన్ని వెలుపలికి గెంటివేశారు.

శక్తిదేవునికి అవమానాగ్ని భరింపరానిదయింది. అతని ఒడలు దహించుకు పోయింది. దానికితోడు దారిద్ర్య బాధ కూడా పీడింపసాగింది. ఏమైనా సరే కనకపురిని చూడ్డాము అనే నిశ్చయంతో బయలు దేరాడు.

తన కుమార్తె శక్తిదేవుణ్ణి వెళ్ళగొట్టిందని విని రాజు చాల సంతాప పడ్డాడు. వికసించిన యవ్వనంతో వున్న తనయ జీవితం వ్యర్థ మవుతున్నదే అని చాల పరితపించాడు. నెల ఏటిలో పడిన రత్నమాలవలె ఎంత దుఃఖం కలిగిస్తూంది, ఈ పుత్రి, అని వాపోయాడు.

ఈ దుఃఖంతోనే తన కుమార్తె వద్దకు వచ్చాడు. "అమ్మాయీ, అతడు నగరాన్ని చూచానని చెప్పాడు గదా. ఎందుకమ్మా వాడిని తరిమి వేశావు?'' అని ప్రశ్నించాడు. ఆ కమలాయత లోచన తండ్రి ప్రశ్న విన్నది. "నాయనా, వాడు వట్టి ధూర్తుడు. మోసగాడు. నిజం కొంచెమైనా చెప్పలేదు. సరళ వంచకులయిన ధూర్తులు సాధువులనే భ్రాంతి కలిగించి మోసం చేస్తారు. దీనికి ఒక దృష్టాంతం చెబుతాను, ఆలకించు:—

పూర్వం రత్నపురం అనే పట్టణంలో ఇద్దరు ధూర్తులు— మోసగాళ్లు వుండేవాళ్ళు. వారి పేరు శివుడు, మాధవుడు. ఆ నగరంలో వారి మాయోపాయ కౌశలానికి మోసపోని ధనికుడే లేడు.

వారిద్దరూ ఒకనాడు ఇలా ఆలోచించారు: "మనం ఉజ్జయినికి పోదాము. అక్కడ రాజపురోహితుడు శంకరదత్తుడనేవాడు ఉన్నాడని విన్నాము. అతడు చాల ధనవంతుడు. రాజు నుంచి రత్నాలు, కన్యారత్నాలు కానుకగా పొంది నానాటికీ ధనవంతుడవుతున్నాడు.''

శివ మాధవు లిద్దరూ ఈ విధంగా ఆలోచించి, వేరు వేరు మారువేషాలతో వంచన చేసే ఉద్దేశంతో ఉజ్జయిని చేరారు. శివుడు మొదట ఉజ్జయిని ప్రవేశించాడు. వ్రతనిష్ఠుని వేషం వేసుకొన్నాడు. శిప్రానదీ తీరంలో జపం చేస్తూ, జనాన్ని నమ్మిస్తూ కపటవ్రతం చేస్తూ గడిపాడు.


మాధవుడు రాజకుమారుని వేషంతో ఉజ్జయినిలో కొన్నాళ్లు తిరిగాడు. రాజపురోహితుడైన శంకరదత్తుని ఇంటికి వెళ్లి, అతనికి కానుకలు సమర్పించాడు. "నేనొక స్వదేశం నుంచి తరిమి వేయబడిన రాజకుమారుణ్ణి. గొప్ప ధనవంతుడిని. మీరు సహాయపడితే, ఉత్తముడైన మీ రాజు కొలువులో చేరి సేవ చేస్తాను.'' అని వినయంతో చెప్పుకొన్నాడు. శంకరదత్తుడు ఆ మోసగాని మాటలు నమ్మాడు. ఆతనిని రాజ

మహీధరోక్తులు

మహీధర నళినీమోహనరావు

వదరుబోతు చాకి వాని కూతల కోడి
నిందు గర్భవతిని నిరపరాధి
నడవి కంపె రాముడతడెట్టి దేవుడో!
హృదయవర్తి యిదా మహీధరోక్తి.

మూడు కోళ్లపీట పొందికగా నిల్చి
నాల్గు కోడులున్న నాట్యమాడు
అస్థిరత్వ మబ్బునతినాయకత్వాన
హృదయవర్తి యిదా మహీధరోక్తి.



అగ్గిలో నను మియ నలుగక యుమిసిన
వాని గొంతు నొప్పి వాపునగ్ని
మాన్యులైన వారి మతమిట్టు
లుండురా!
హృదయవర్తి యిదా మహీధరోక్తి

నమ్రమగును జీవన గ్రహణంబున
దాని పిదప యున్నతముగ నిక్కు
ఏతమట్లు దుష్టుడీ రీతి మెలగురా!
హృదయవర్తి యిదా మహీధరోక్తి.

పండితుండనైన పై వేషములు లేక
పదుగురెదుట మెప్పు బడయలేడు
జలము తీర్థమౌను శంఖమ్ములో
పోయ
హృదయవర్తి యిదా మహీధరోక్తి

సన్నిధికి పిలుచుకొనిపోయి రాజుతో భేటి చేయించాడు. రాజు, పురోహితుని మాటతో అతనిని తన కొలువుకూటంలో ఉద్యోగిగా నియమించాడు. ఆ మోసగాడు పురోహితుని ఇంట్లోనే వుంటూ, రాజు కొలువు చేస్తూ కొన్నాళ్లు గడిపాడు.

మాధవుడు కొంత కాలానికి అస్వస్థత అభినయించడం ప్రారంభించాడు. పురోహితుడు శంకరదత్తుడు అతని వ్యాధి నిజమని నమ్మి చింతపడ్డాడు. పనేపడే ఆతని వద్దకు వచ్చి, అతని ఆరోగ్యాన్ని గురించి ప్రశ్నిస్తూ ఉపచారం చేశాడు. ఆ ధూర్తుడు పురోహితునితో ఒకనాడు "ఆర్యా, నా వద్ద రాజయోగ్యమయిన రత్న భూషణాలు ఉన్నవి. సత్పాత్రమయిన వాడిని పిలుచుకొనిరా. అతనికి ఆ రత్న భూషణాలు దానం చేసి, సద్గతి పొందుతాను. మరణించి దీర్ఘమైన అంధకారంలో పడే వానికి మిత్రుల ఎదుట, వైద్యుల ఎదుట దానం చేయడమే ఉత్తమగతిని కల్పిస్తుంది." అన్నాడు.

పురోహిత శంకరదత్తుడు వట్టి అమాయకుడు., సరళుడు. మాధవుని మాటలు నిజమని నమ్మాడు. అతడు కోరినట్లే ఒక బ్రాహ్మణుణ్ని దానంకోసం పిలుచుకొని వచ్చాడు. మాధవుడు, అతనికి దానమివ్వడానికి అంగీకరించలేదు. పురోహితుడు ఎందరో బ్రాహ్మణులను పిలుచుకొని వచ్చాడు. మాధవుడు ఎవరినీ ఒప్పుకోలేదు. చిట్టచివరకు పురోహితుడు శిప్రా తీరానికి వెళ్లి దొంగ జపం చేస్తున్న శివుని వద్దకు వెళ్లి తన యింటిలో వున్న మాధవుని కోరికను తెలిపాడు.

శివుడు తన మిత్రుని ఎత్తు గ్రహించాడు. అయినా, పురోహితునితో "ఆర్యా, నేను బ్రహ్మచారిని. కళ్లు మూసుకొని ఇక్కడ ఏదో జపం చేసుకుంటున్నట్టివాడిని. నాకు ధన మెందుకు? నేను ఏమి చేసుకుంటాను?" అని దొంగ వినయం చూపాడు.

పురోహితుడు అతనిని బ్రతిమాలి, ఎన్నో ఉపపత్తులు చెప్పి ఒప్పించి, తన యింటికి పిలుచుకొని పోయాడు. తన ప్రియపుత్రిని అతని కిచ్చి వివాహం చేశాడు. తర్వాత, మాధవునితో ఆతనికి ప్రతిగ్రహం చేయించాడు.


మాధవుడు పురోహితుని మాట ప్రకారం శివునికి గాజు రాళ్లతో పొదిగిన కృత్రిమ రత్నాభరణాలను దానం చేశాడు. శివుడు మూర్తీభవించిన తన మోసంవలెవున్న ఆ గాజు నగలను దానం పుచ్చుకొని పురోహితుని యింట్లో సుఖంగా, స్వస్థంగా వున్నాడు.

కొంతకాలానికి శివుడు ఆ గాజు నగలను ఎవరికో అమ్మజూపాడు. ఈ సంగతి పురోహితునికి తెలిసింది. మనసులో ఆశ కలిగింది. "ఈ సమయం రత్న విక్రయానికి తగింది కాదు. ఆ రత్నభరణాలు నాకే అమ్ము. నా సర్వస్వం తీసుకో." అని అల్లునికి మంచి మాట చెప్పాడు. అలాటి అదనుకోసమే కాచుకొని వున్న ఆ మోసగాడయిన అల్లుడు సరే నన్నాడు. తర్వాత వారిద్దరు ధనలేఖలు— విక్రయ పత్రాలు— పరస్పరం వ్రాసుకున్నారు.

శివుడు ఆ డబ్బు తీసుకొని మాధవునితోపాటు నిరంతరం విలాసాలలో మునిగితేలుతూ, వనితా సంగమ సుధాసంసక్తమానసుడై వ్యసనపరాయణుడై కాలం గడిపాడు.

పురోహితుడు ఒకనాడు తను కొన్న రత్నాభరణాలను అమ్మబోయాడు. రత్న పరీక్షకులు అవి కృత్రిమ రత్నాలని, కేవలం గాజువని తెలిపారు. ఎవ్వరూ కొనలేదు. తన అల్లుడు తనను మోసం చేశాడని పురోహితుడు అతనితో వాదులాడాడు. వారి వివాదం రాజాస్థానానికి ఎక్కింది. కాని, పురోహితుడు వ్రాసియిచ్చిన క్రయపత్రంతో వోడిపోయాడు. సభాసదులు మాధవుణ్ని అడిగారు, "నీవె ఏవో సాకుతో ఈ కృత్రిమాభరణాలు దానం చేశావు?" అని. "ఎవరు ఎలాటి దానం చేస్తే అలాటి ఫలం వస్తుంది." అని మాధవుడు సమాధనం చెప్పి, తన వ్యాధి వివరాలు చెప్పి తప్పించుకొన్నాడు. పురోహితుడు క్రయపత్రం సాక్ష్యంతో అబద్ధాలాడుతున్నాడని రుజువయింది.

"నాయనా ఈ విధంగా మోసగాళ్లు జనాన్ని మోసం చేయడానికి తిరుగుతూ వుంటారు. బుద్ధిమంతుడయినవాడు ఆ మాయావుల మాయలలో పడుతాడా?"



పరోపకారి తన కుమార్తె చెప్పిన దృష్టాంతం విన్నాడు. విచారంతో ఇలా అన్నాడు:— "పుత్రీ, నీ ప్రతిజ్ఞ వలన నేము సంశయంలోపడి కొట్టుకుంటున్నాము. నీవు యవ్వనంలో వున్నప్పటికీ, కన్యాత్వం కాపాడుకుంటున్నావు. కాని, లోకం నమ్మదు. ఇకమీద ఏమవుతుందో నాకు తెలియదు. మానవుల స్వభావం విచిత్రమైంది. మరొక యజమాని పంచను చేరి తేనిపోని ఆశ్చర్యమైన విషయాలు కల్పిస్తూ, తమ పనులు గూడా వదలుకొని మంచి వారి నిందలతో ఆనందిస్తారు. దుష్టులు పరుల అపవాదంలో సంతోషిస్తారు. ఎవరి వద్దనన్నా లేశమాత్రం గుణమున్నా సహించరు. మంచివారిమీద తమ వినోదానికి లేనిపోని లోపాలు ఘటిస్తారు. దీనికొక కథ చెబుతాను విను తల్లీ."

పూర్వం కుసుమపురంలో హరస్వామి అనే బ్రాహ్మణ శ్రేష్ఠుడు వుండేవాడు. అతడు తపస్వి. ఇంద్రియ నిగ్రహం కలవాడు. గుణవంతుడు. ఒకమారు జనం మధ్యన ఎవరో అతని గుణాలు పొగుడుతున్నారు. ఒక దుర్జనుడు దానిని సహించలేకపోయాడు. "మీరు వినలేదూ. ఈ పరాత్ముడు పట్టణంలోని పసి పిల్లలనందరినీ తినివేశాడ." అన్నాడు. జనం మొదట ఆ మాట పట్టించుకోలేదు. కాని, రెండుసార్లు, మూడుసార్లు, పాల్గుసార్లు ఆ మాటనే వాడు ప్రచారం చేశాడు. జనం నమ్మారు. "హా! హా! హరస్వామి పట్టణంలోని పసి పిల్లలనందరినీ తినేశాడు." అనే ప్రవాదం నిరాఘాటంగా అంతటా వ్యాపించింది. ఆ పట్టణంలోనే కాక అతడు వసించిన బ్రహ్మోత్తరమనే జనపదంలోను వ్యాపించింది.

తనపైన ఇలాటి అపవాదు పడినందుకు హరస్వామి నిర్విణ్ణుడయాడు. తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకొనడానికి ఒకనాడు బ్రాహ్మణ సభకు వెళ్లాడు. అతడు రావడం చూచి, జనం కోపం, భయం పెరగగా, తమను తినడానికే వస్తున్నాడనుకొని, యముణ్ని చూచినట్లు వణికిపోయారు.

ఆ సభలో హరస్వామి, అంజలి ఘటించి, అందరికీ ఇలా విన్నవించాడు:— "అయ్యా, నేను బాలులను భక్షించినట్లుగా అపవాదు వేశారు. నేను ఎవరెవరి పిల్లలను తిన్నానో, వారు ఈ సభలో చెప్పండి. మీకు ఎంతమంది పిల్లలున్నారు? వారిలో ఎంతమందిని తిన్నాను? ఎంతమంది మిగిలారు?"

అక్కడ చేరిన బాపలంతా అతని ప్రశ్నలు విన్నారు. తమ తమ పిల్లలను లెక్క పెట్టుకున్నారు. తమకేమీ హాని కలుగలేదని తెలుసుకున్నారు. శివస్వామిపై అపవాదు వేసినందుకు సిగ్గుపడ్డారు. తలలు వంచుకొని వెళ్లిపోయారు.

"పుత్రీ మంచిని చూడకనే ఒకరు ఏదో అంటారు. తక్కినవారూ గుడ్డిగా అదే అంటారు. జనం గతానుగతికం. పశువుల మంద వంటిది."

తండ్రి ఇంతగా చెప్పినా, కనకలేఖ మనస్సు చలించలేదు. మానినుల నిశ్చయం వజ్రలేపంకన్న దృఢమైనది. (ఇంకా ఉంది)

మీరు పుట్టిన ఇంగ్లీషు తేదీని అనుసరించి మీ స్వభావం? మీ మిత్రులు?

వృశ్చికం

ఇది రాసులలో యెనిమిదవది ప్రతి సంవత్సరం అక్టోబరు 23 వ తేదీ నుంచి నవంబరు 21 వ తేదీవరకు సాయన సూర్యుడు వృశ్చిక రాశియందు ఉంటాడు కాబట్టి యీ తేదీల మధ్యను జన్మించిన వారు వృశ్చిక రాశియందు పుట్టిన వారుగా పరిగణింపబడుతున్నారు ఏ సంవత్సరంలోనైనా సరే యీ తేదీల మధ్యను జన్మించిన వారికి వృశ్చిక రాశి ఫలితాలే వర్తిస్తాయి. దీనికి జనన కాలంతో గాని, జన్మ నక్షత్రంతోగాని నిమిత్తం లేదు

ఈ రాశి ప్రారంభంలో అనగా అక్టోబరు 23—26 తేదీల మధ్యను జన్మించినవారి మీద అంతక్రితం ఉన్న తులా రాశి ప్రభావం కూడా ఉంటుంది అలాగే రాశి ఆఖరున అనగా నవంబరు 18—21 తేదీల మధ్యను జన్మించినవారి మీద రాబోయే ధనూరాశి ప్రభావం కూడా ఉంటుంది

వృశ్చికం అనగా తేలు ఇది స్థిరరాశి జలానికి సంబంధించిన రాసులలో యిది రెండవది [illegible] యీ రాశికి అధిపతి

ఈ రాశి యందు జన్మించిన వారు సాధారణంగా తీవ్రమైన స్వభావం కలిగి ఉంటారు ఎంత మందిలోనైనా వీరు ప్రత్యేకమైన వ్యక్తిత్వాన్ని నిలుపుకొనగలరు. వీరిని యితరులు అర్థం చేసుకొనడం చాలా కష్టం.

వీరికి ఆత్మ విశ్వాసం అధికంగా ఉంటుంది ప్రతి విషయములో, తాము అనుకొన్నట్లుగానే జరుగాలని పట్టుబడుతుంటారు. అందుచేత తాము పొందవలసిన ఫలితాన్ని కూడా పొందలేని పరిస్థితి అప్పుడప్పుడు యేర్పడుతుంది ఇతరుల మాటలను వినటంవలన తమ ఆధిక్యతకు భంగం కలుగుతుందని వీరి అభిప్రాయం

వీరు యితరుల యెడల చాలా ఉదారంగా వ్యవహరిస్తారు అందుచేత వీరి ప్రత్యర్థులు కూడా వీరి స్వభావాన్ని మెచ్చుకొంటారు వీరికి ఒకే విషయంలో పరస్పర విరుద్ధాభిప్రాయాలు ఉంటాయి కాబట్టి వీరికి నిశ్చితాభిప్రాయాలు లేవని కొంతమంది అపోహపడతారు

ఇతరులు తమను గురించి చేసే విమర్శలను వీరు అంతగా పట్టించుకొనరు గాని, యితరులు తమకు చేసిన హానిని వీరు మర్చిపోరు వీరు యెంతటి వారిని యెదురించడానికైనా వెనుదీయరు సాధారణంగా వీరు ముక్కుకు సూటిగానే పోతుంటారు. కాని అవసరమైనప్పుడు యే మార్గాన్ని అనుసరించడానికైనా అంగీకరిస్తారు

వీరికి వ్యవహార జ్ఞానం కూడా బాగా ఉంటుంది. జీవిత సమస్యలను మిగిలిన వారికంటే వీరు సులభంగా అర్థం చేసికొనగలరు వీరికి అధికారవాంఛ అధికంగా ఉంటుంది కాని వీరికి అధికారం వచ్చినట్లయితే, దానిమీద వీరికి అంతగా ఆసక్తి ఉండదు పూర్వాచారాల మీద వీరికి శ్రద్ధ బాగా ఉంటుంది

ద్రేక్కాణ ఫలం

వృశ్చిక రాశిలో మొదటి ద్రేక్కాణానికి (అక్టోబరు 23— నవంబరు 1) కుజుడు అధిపతి ఈ సమయంలో పుట్టిన వారికి ధైర్య సాహసాలు అధికంగా ఉంటాయి. ఎటువంటి కష్టాన్నైనా ధైర్యంగా యెదుర్కొని విజయాన్ని సాధించ గలరు వీరికి [illegible] ఉంటాయి వీరు అన్ని విషయాల్లోను, సామర్థ్యంతోను దృఢ నిశ్చయంతోను వ్యవహరించ గలరు వీరి దృఢ నిశ్చయమే ఒక్కొక్కప్పుడు మొండి పట్టుదలగా మారడం వలన యిబ్బందిని కలిగిస్తుంది వీరు నిజాయితీ కలవారు కావడం వలన స్నేహితులు వీరి యెడల భయభక్తులతో ఉంటారు.

రెండవ ద్రేక్కాణానికి (నవంబరు 2—11) సూర్యుడు అధిపతి ఈ సమయంలో పుట్టిన వారు అన్ని విషయాల్లోను [illegible] వ్యవహరిస్తారు వీరు సమాజంలో ఉన్నతస్థానాన్ని సులభంగా పొందగలరు. వీరు ఒక్కొక్కసారి దుడుకుతనంగా వ్యవహరించడం వలన చాలా యిబ్బందులకు గురి కాగలరు. వీరికి [illegible] యెటువంటి ఘోరమైనా [illegible] ప్రమాదం ఉంది. బాల్యంలో వీరికి ప్రమాదాలు తరచుగా సంభవిస్తుంటాయి కాని యేదో ఒక విధంగా వాటి నుంచి తప్పించుకొనగలరు

మూడవ ద్రేక్కాణానికి (నవంబరు 12—21) శుక్రుడు అధిపతి ఈ సమయంలో పుట్టిన వారి జీవితం చాలా చిత్రంగా ఉంటుంది. అదృష్టం, దురదృష్టం ఒకదాని వెనుక ఒకటి వరుసగా వస్తుంటాయి అనేక విషయాల్లో వీరికి విరుద్ధాభిప్రాయాలు ఉండడం వలన యితరులు వీరిని అర్థం చేసికొనలేరు వీరికి ఆలోచన కంటే ఆవేశం అధికంగా ఉంటుంది ఒక్కొక్కసారి వీరు "తాము పట్టిన కుందేటికి మూడేకాళ్ళు" అన్నట్లుగా వ్యవహరిస్తారు. వీరికి శత్రువర్గం చాలా ఉంటుంది. తమకు తామే యిబ్బందులను తెచ్చిపెట్టుకొనే ప్రమాదం ఉంది.

సూచన— మొదట చెప్పబడిన రాశి ఫలితానికి, తరువాత చెప్పబడిన ద్రేక్కాణ ఫలితానికి భేదా ఉన్నప్పుడు ద్రేక్కాణ ఫలితాన్నే గమనించాలి ద్రేక్కాణ ఫలితమే సరిగ్గా సరిపోతున్నట్లు చాలా మంది అభిప్రాయం.

వృశ్చిక రాశియందు జన్మించిన భర్తతో వ్యవహరించడం ఎలాగ?

ప్రతి విషయమూ క్రమబద్ధంగా జరగాలని వీరు కోరుతుంటారు. కాబట్టి వీరి కార్యక్రమాలకు [illegible] ఆటంకాలను కల్పించరాదు. వీరు సాధారణంగా యితరుల యెడల చూపించే ఉదార స్వభావాన్ని దుర్వినియోగం చేయడం వలన తీవ్ర పరిణామాలు కలుగుతాయి. వీరితో యెంతో చనువుగా ఉన్నా కూడా వీరిని అర్థం చేసుకోవడం కష్టం. వీరు ఒక్కొక్కసారి [illegible] మాట్లాడుతుంటారు కాబట్టి వాటిని అంత తీవ్రంగా తీసికొనకూడదు వీరిని హేళన చేయడం మంచిది కాదు.

వృశ్చిక రాశియందు జన్మించిన భార్యతో వ్యవహరించడం ఎలాగ?

ఈమె భర్త యెడల చాలా నిజాయితీతో వ్యవహరిస్తుంది కాబట్టి భర్త కూడా అలాగే ఉండాలని యీమె కోరుకొంటుంది ఈమెను ఒకసారి మోసం చేస్తే తిరిగి యీమె విశ్వాసాన్ని పొందడం కష్టం ఈమెను యెట్టి పరిస్థితిలోను [illegible] కనగా చూడడం మంచిది కాదు. దానిని యీమె తీవ్రంగా తీసికొనే ప్రమాదం ఉంది ఈమెకు అలంకారం మీద కంటే సంఘంలో ఉన్నత స్థానం మీదనే మోజు యెక్కువగా ఉంటుంది. ఈమె యెప్పుడైనా పొరపాటు చేసినా, దానిని యీమెకు చెప్పడం మంచిది కాదు. కాని క్రమంగా తనే ఆ పొరపాటును గ్రహించ గలదు

వృశ్చిక రాశియందు జన్మించిన వారికి మిత్రులు ఎవరు?

వృశ్చిక రాశియందు జన్మించిన మిత్రులను వీరును ఒకే స్వభావాన్ని కలిగి ఉంటారు. కాబట్టి వీరి మైత్రి చాలా కాలం ఉంటుంది. వీరి మధ్యను భేదాభిప్రాయాలు ఉండక పోవచ్చును కాని ఒకరు చెప్పిన దానిని యింకొకరు వెంటనే అంగీకరించడం వలన వీరి మైత్రి ఉత్సాహకరంగా ఉండదు.

వృశ్చిక రాశియందు జన్మించిన వారికి, ధనూ రాశి (నవంబరు 22 — డిశంబరు 21) యందు జన్మించిన వారికి మైత్రి అరుదుగా ఉంటుంది. ధనూరాశివారికి యితరుల మీద అధికారం చెలాయించాలనే కోరిక ఉంటుంది అది వృశ్చిక రాశి వారికి సరిపడదు వృశ్చిక రాశివారు ఒక్కొక్కప్పుడు మొండి పట్టుదలతో వ్యవహరిస్తారు.

అది ధనూరాశి వారికి సహించదు. అందువేత వీరి మైత్రికి భంగం కలగడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. వీరి మధ్యను ఉండే సంబంధం కేవలం పరిచయంగానే ఉండడం వలన ఇరువురకూ ప్రయోజనం ఉంటుంది.

వృశ్చిక రాశియందు జన్మించిన వారికి, మకర రాశి (డిశంబరు 22 — జనవరి 20, యందు జన్మించిన వారికి మైత్రి బాగా ఉంటుంది. వృశ్చిక రాశివారు యెదుటి వారితో కలసి మెలసి ఉంటారు. మకరరాశి వారు కూడా, సహృదయత తోనే వ్యవహరిస్తుంటారు కాని మకరరాశి వారు ప్రతి విషయంలోను ప్రతిఫలాన్ని కోరుతుంటారు. ఇది వృశ్చిక రాశివారికి సరిపడదు. మకరరాశివారు తమ స్నేహంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తే వీరి మైత్రి ఉభయ ప్రయోజనకరంగా ఉంటుంది. వ్యాపారంలో వీరి భాగస్వామిత్వం లాభదాయకంగా ఉంటుంది.

వృశ్చిక రాశియందు జన్మించినవారికి కుంభ రాశి (జనవరి 21 — ఫిబ్రవరి 19) యందు జన్మించినవారికి మైత్రి సాధారణంగా ఉంటుంది. కుంభ రాశి వారి ఆశయాలను వృశ్చిక రాశివారు గౌరవిస్తుంటారు. వృశ్చిక రాశివారి ఉదార స్వభావాన్ని కుంభరాశివారు మెచ్చుకొంటారు. అయినా వీరు కలసి ఉండడంలో యేవో భేదాభిప్రాయాలు వస్తుంటాయి. కాని వాటివలన వీరి మైత్రికి భంగం కలగదు. కారణాంతరాలవలన వీరు విడిపోయినా ఒకరినొకరు గౌరవిస్తూనే ఉంటారు. వృశ్చిక రాశివారికి వ్యవహార జ్ఞానం అధికంగా ఉంటుంది కాబట్టి కుంభ రాశివారు వృశ్చిక రాశి వారిని అనుసరించడం మంచిది.

వృశ్చిక రాశియందు జన్మించిన వారికి మీన రాశి (ఫిబ్రవరి 20 — మార్చి 21) యందు జన్మించిన వారికి మైత్రి బాగా ఉంటుంది. వీరి అభిప్రాయాల్లో పోలికలు చాలా ఉంటాయి కాని ఆచరణలో చాలా భేదం ఉంటుంది. మీన రాశి వారు పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరిస్తుంటారు. అది వృశ్చిక రాశివారికి సరిపడదు. వృశ్చిక రాశివారి తీవ్ర స్వభావం మీనరాశి వారికి నచ్చదు. అయినా ఒకరి యెడల ఒకరు చాలా గౌరవాన్ని చూపిస్తారు. వృశ్చిక రాశివారు కొంచెం నిదానంగా వ్యవహరిస్తే వారి మైత్రి ఆదర్శ ప్రాయంగా ఉంటుంది.

వృశ్చిక రాశియందు జన్మించిన వారికి, మేష రాశి (మార్చి 22 — ఏప్రిల్ 20) యందు జన్మించిన వారికి గౌరవ పూర్వకమైన మైత్రి ఉంటుంది. వీరి మధ్యను తరుచుగా భేదాభిప్రాయాలు వస్తుంటాయి. కాని అవసరానికి వీరు యేకం కాగలరు. ఒకరి మీద ఒకరు అధికారాన్ని చలాయించడానికి ప్రయత్నించడం మంచిది కాదు. వీరిమైత్రి సమాన హోదాలో ఉన్న యెడల మిక్కిలి ప్రయోజనకరంగా ఉంటుంది. కారణాంతరాలవలన వీరు

విహారపట్టిన ఇంగ్లీషు...

విడిపోయినా, ఒకరి యెడల మరి యొకరు గౌరవాన్నే ప్రదర్శిస్తారు. వీరు తమ మధ్యను మూడవ వ్యక్తి ప్రవేశాన్ని సహించడం మంచిది కాదు.

వృశ్చిక రాశియందు జన్మించిన వారికి, వృషభ రాశి (ఏప్రిల్ 21 — మే 21) యందు జన్మించిన వారికి సహజమైన మైత్రి ఉంటుంది. వృశ్చిక రాశివారు సాధారణంగా ఉదారస్వభావులు కాబట్టి వృషభరాశివారి సుగుణాలసత్వాన్ని మెచ్చుకొంటారు. వీరు ఇరువురకూ కార్యదీక్ష సమానంగా ఉంటుంది. కాని వృశ్చిక రాశివారివద్ద ఉన్న చాతుర్యం వృషభరాశివారి వద్ద ఉండదు. ఏ కారణం చేతనైన వీరిమధ్యను తగాయిదా వచ్చినట్లయితే అది చాలా దూరం వెళ్ళవచ్చును.

వృశ్చికరాశియందు జన్మించిన వారికి మిథున రాశి (మే 22 — జూన్ 21) యందు జన్మించిన వారికి స్నేహం అరుదుగా ఉంటుంది. మిథున రాశి వారి వ్యూహ ప్రపంచ నివాసం వృశ్చికరాశి వారికి సరిపడదు. కాని వృశ్చిక రాశివారు ఉదార స్వభావులు కావడం వలన మిథునరాశి వారి ఆలోచనలను చాలవరకు సహించగలరు. వృశ్చిక రాశి వారి వద్ద కార్యదక్షత ఉంటుంది. కాబట్టి మిథున రాశివారు వృశ్చిక రాశివారిని అనుసరించడం మంచిది. వీరి మైత్రి యెంత దృఢంగా ఉన్నట్లు కన్పించినా, దానికి ఆకస్మికంగా భంగం కలిగే ప్రమాదం ఉంది. వీరి సంబంధం కేవలం పరిచయంగానే ఉండడం వలన ఇరువురకూ ఉపయోగం ఉంటుంది.

వృశ్చిక రాశియందు జన్మించిన వారికి కర్కాటకరాశి (జూన్ 22 — జూలై 22) యందు జన్మించిన వారికి స్నేహం బాగా ఉంటుంది. వృశ్చిక రాశి వారికి కర్కాటక రాశివారిమీద అభిమానం ఉంటుంది. కర్కాటకరాశి వారికి వృశ్చిక రాశివారి మీద గౌరవం ఉంటుంది. వీరి ఆలోచనలు సమానంగానే ఉంటాయి గాని ఆచరణలో భేదం ఉంటుంది. వృశ్చిక రాశివారు తమ లక్ష్యసాధన కోసం యే పనినైన చేస్తారు. అందువలన వీరి మైత్రికి భంగం కలగ వచ్చును. మొత్తం మీద వీరి మైత్రి ప్రయోజనకరంగా ఉంటుంది.

వృశ్చిక రాశియందు జన్మించినవారికి, సింహ రాశి (జూలై 23—ఆగస్టు 22) యందు జన్మించిన వారికి మైత్రి చిత్రంగా ఉంటుంది. వీరు ఒకరికొకరు దూరంగా ఉన్నప్పుడు దగ్గరగా ఉండాలని, దగ్గరగా ఉన్నప్పుడు దూరంగా ఉండాలని, కోరుతుంటారు. సింహరాశివారి ఆత్మ విశ్వాసాన్ని వృశ్చిక రాశివారు మెచ్చుకొంటారు. వృశ్చిక రాశి వారి ఉదార స్వభావాన్ని సింహరాశి వారు గౌరవిస్తారు. వీరి మైత్రి ప్రారంభంలో సామాన్యంగా ఉన్నా, రాను రాను అధికం కాగలదు. వృశ్చిక రాశి వారి వద్ద కార్యదక్షత అధికంగా ఉంటుంది. కాబట్టి సింహరాశివారు వృశ్చిక రాశివారి సలహాలను పాటించడం మంచిది. వీరి మధ్యను మూడవ వ్యక్తి జోక్యాన్ని సహించ కూడదు.

వృశ్చిక రాశియందు జన్మించిన వారికి, కన్యా రాశి (ఆగస్టు 23— సెప్టెంబరు 22) యందు జన్మించిన వారికి స్నేహం బాగా ఉంటుంది. వృశ్చిక రాశివారు సాధారణంగా ఇతరుల విమర్శలను గురించి పట్టించుకొనరు కాబట్టి వీరిమైత్రి చాలా కాలం ఉంటుంది. వృశ్చిక రాశివారు సమర్థులు, కార్యదక్షులు కాగలరు కాబట్టి కన్యా రాశివారు వృశ్చిక రాశివారిని గౌరవిస్తారు. కాని తాము వృశ్చిక రాశివారికి లొంగిపోతామనే భయం కన్యారాశివారికి ఉంటుంది. వీరి మైత్రివలన ఉభయులకూ ప్రయోజనం ఉంటుంది.

వృశ్చిక రాశియందు జన్మించిన వారికి తులా రాశి (సెప్టెంబరు 23— అక్టోబరు 22) యందు జన్మించిన వారికి మైత్రి అరుదగా ఉంటుంది. తులారాశి వారి ఆలోచనలను వృశ్చిక రాశివారు గౌరవిస్తారు. వృశ్చిక రాశివారి ఉదార స్వభావాన్ని తులారాశివారు మెచ్చుకొంటారు. కాని వీరిమధ్యను సన్నిహితమైన సంబంధం ఉండక పోవచ్చును. వీరు ఇద్దరూ కలిసి హృదయపూర్వకంగా కృషి చేసిన యెడల యెటువంటి పనినైనా సాధించగలరు.

ఆరోగ్యం పగయిరా

ఆరోగ్యం బాగా ఉంటుంది. మానసిక శక్తి కంటే శారీరక శక్తి అధికంగా ఉంటుంది. తరుచుగా కోపం వస్తుంది. గుహ్యాంగాలకు సంబంధించిన అనారోగ్యం చేస్తుంది.

వీరికి అదృష్టాన్ని కలిగించేవి

రంగు— ఎరుపు.

ధరించవలసినవి— కెంపు, పగడం

సంఖ్యలు— 9, 18, 7, 36, 45 54 వగైరా.


వారాలు— మంగళవారం.

నెలలు— ఫిబ్రవరి 20 మొదలు మార్చి 21.
జూన్ 22 మొదలు జూలై 22.
అక్టోబరు 23 మొదలు నవంబరు 21

సంవత్సరాలు (వయస్సు) 9, 18, 27, 36 45, 54, 63 వగైరా.

(వచ్చేవారం— ధనుస్సు.)

—మహేష్


లిలీ
పేరు
శ్రేష్ఠతకు గుర్తు
LILY'S
BOSTON CREAM
BISCUIT
LILY BISCUIT
MARIE
CALCUTTA
LILY
THIN
ARROWROOT
BISCUITS
LILY BISCUITS
లిలీ బిస్కెట్లు
వేలుు రకము
బిస్కెట్లు
రుచికి,
నువాసనకు
పేరుపొందినవి
లిలీ బిస్కెట్ కంపెనీ ప్రై॥ లి॥
కలకత్తా-4.
ఆంధ్రాకు ఏకైక పంపిణీదార్లు:
ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్
విజయవాడ.
లిలీ కొనడమే మంచిది

కలిసొచ్చిన అదృష్టం

కథలో కొత్తదనంకోసం ప్రాకులాట ఈ మధ్య ఎక్కువగా కనబడుతున్నది. ప్రేక్షకుల మనసెరిగిన నిర్మాతలు ఉన్న కథలోనే చక్కని ఆకర్షణలు జొప్పించి జనరంజకం చేయగల్గుతున్నారు. ఈ విధమైన ప్రయత్నంలో సఫలీకృతమైన చిత్రం యస్. వి. యస్. ఫిలిమ్స్‌వారి 'కలిసొచ్చిన అదృష్టం'.

ఇందులో కథానాయకుడికి చిన్నతనంలోనే అదృష్టం కలిసొస్తుంది. అతను ఒక పెద్ద జమీందారుగారికి కొడుకవుతాడు. జమీందారుగారి అవసానదశలో అసలు తల్లిని గుర్తిస్తాడు కథానాయకుడు. అతను జమిందారు పవిత్రమైన ఆస్తిని దుర్మార్గుడైన అన్నగారి చేతుల్లోపెట్టి అదృష్టాన్ని కాలదన్నుకుంటాడు. మళ్లీ ఆ ఆస్తిని చేజిక్కించుకోవడానికి, అన్నగార్ని బుద్ధిమంతుడ్ని చేయడానికి, ప్రేక్షకులని ఆనందింప చెయ్యడానికి ఒక చక్కని నాటకకూడి కథని రసవత్తరం చేస్తాడు.



'కలిసొచ్చిన అదృష్టం'లో కాంచన, రామారావు

కథ చాలా పెద్దది. దానిని నియమబద్ధంగా నడిపించి రక్తి కట్టించినందుకు దర్శకుడు కె. విశ్వనాథ్ ప్రత్యేక ప్రశంస అందుకుంటారు.

సర్దార్‌జీ వేషంలో కథానాయకుడు ఆడిన అంతర్నాటకం; నిజమైన కాబారెట్ డాన్సర్ లయబద్ధమైన నృత్యం; కథానాయకుడి అన్నగారికి అదృష్టం కలిసిరాక ముందు అతని ప్రవర్తన-వీటి చిత్రీకరణ అన్ని తరహాల ప్రేక్షకుల్ని అలరిస్తాయి.

యన్. టి. రామారావు పోషించిన కథానాయకుడి పాత్రలో వైవిధ్యం లేకపోయినా నటనలో ప్రత్యేకత కొట్టొచ్చినట్టు కనబడుతుంది. కథానాయకిగా కాంచన హృద్యంగమంగా నటించింది. సత్యనారాయణ నటనలోను, అతని పాత్ర చిత్రణలోను కొత్తదనమున్నది. రాజబాబు అందించిన హాస్యం ప్రేక్షకులని బాగా ఆకర్షిస్తుంది. తదితర ముఖ్యపాత్రలలో ధూళిపాళ, శాంతకుమారి, సుకన్య, సంధ్యారాణి, విజయలలిత, అల్లు రామలింగయ్య, మిక్కిలినేని, రామచంద్రరావు ఆదిగాగలవారున్నారు.

టి. వి. రాజు సంగీతలహరిలో కొత్త హొయలు ఒలికింది. రామకృష్ణ కెమెరా ప్రశంసనీయంగా చిత్రీకరించింది. కథ పినిసెట్టి రాశారు. సకుటుంబపరివారంగా చూడతగ్గ—'కలిసొచ్చిన అదృష్టం' నిర్మాతలు ఎం. జగన్నాథరావుగారిది.

జీవిత బంధం

యుద్ధాన్ని ఆధారంగా చేసుకుని నిర్మించిన మంచి చిత్రాల్లో మురుగా ఫిలిమ్స్‌వారి 'జీవితబంధం' ఒకటి.

ఇది రెండవ ప్రపంచ యుద్ధసమయంలో జరిగిన కథ! కమాండర్ రావు కోరికమీద అతని కుమార్తెలిద్దర్నీ పెంచి పెద్ద చేస్తానని జగత్‌సింగ్ అనే సర్దార్‌జీ మాటిస్తాడు. సవతితల్లి పోరుపడలేక ఇద్దరు పిల్లలూ [illegible] చిన్నమ్మాయి ఒక శ్రీమంతుల ఇంట్లోనూ పెద్దమ్మాయి జగత్‌సింగ్ ఇంట్లోను పెద్దవాళ్లవుతారు. తెలియని జగత్‌సింగ్ ఆ యిద్దరు పిల్లలకోసమూ ఇంకా గాలిస్తూనే వుంటాడు. కష్ట పరంపరల్ని తాదుకుంటూ ఒక ఒడ్డుకు చేరిన వారిద్దరికీ చెంగోక చక్కని జోడీ లభిస్తుంది. మధ్యలో అక్కగారు చెల్లెల్ని పసిగట్టి ఆమెని ఆదుకోవడంకూడా జరుగుతుంది. అకస్మాత్తుగా కమాండర్ రావు రావడం, జగత్‌సింగ్ ఆశయం సిద్ధించడం — ఇవన్నీ ఒక్కసారిగా అవుతాయి. అంతా చూశాక— మనం రెండవ ప్రపంచ సంగ్రామ కాలం దాటి ముందుకు రాలేక పోయామేమా? అనిపించకపోదు!

జగత్‌సింగ్‌గా కాంతారావు చూపిన నటన బహుధా ప్రశంసనీయమైనది. అతని నటన ఆ పాత్రని సజీవం చెయ్యగల్గింది. కాంతా



'జీవితబంధం'లో కృష్ణకుమారి, త్యాగరాజు, రాజసులోచన.

రావు, రామకృష్ణ, శోభనబాబు, త్యాగరాజు, కృష్ణకుమారి, రాజసులోచన, సూర్యకాంతం, గీతాంజలి, తదితర ముఖ్య పాత్రలని ప్రతిభావంతంగా పోషించి చిత్రానికి ప్రాణంపోశారు.

సూర్యకాంతం సవతిపోరు, పిల్లల కష్టాలు అతిగా వున్నా— దర్శకత్వంలో నిలువ ఏ మాత్రమూ తగ్గకుండా చిత్రీకరణ సాగింది.

ఘంటసాల సంగీతం ప్రతిభావంతంగా వున్నది. నిదురపోవే చెల్లెలా జన బాహుళ్యంలో మెలుకువగా వుండే పాట. రాజశేఖర్ రచన చేసిన ఈ చిత్రానికి దర్శకుడు యమ్. యస్. గోపీనాథ్. నిర్మాత యస్. ఆర్ముగం.

—[illegible] రాజు

ఇబ్బందులను ఎదుర్కొన్న హిందీ చలన చిత్రపరిశ్రమ

హిందీ చిత్ర నిర్మాతలకూ పంపిణీదార్లకూ మధ్య వచ్చిన వివాదం మూలంగా బొంబాయిలో మార్చి 31 నుంచి మే14 వరకూ చిత్ర నిర్మాణం నిలిపి వేశారు నిర్మాతలు. ఇక్కడ నిర్మించబడే హిందీ చిత్రాల నిర్మాణం కూడా ఆపు చేశారు. దానితో బొంబాయి చలన చిత్ర పరిశ్రమలో ప్రతిష్టంభన మేర్పడ్డది. ఆరు వారాలపాటు పనుల్లేక స్టూడియోలో పని చేసే సిబ్బంది యావత్తూ ఎంతో ఇబ్బంది పడిపోయారు.

ఇండియన్ మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్‌వారు, ఫిలిమ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియావారు — తమ చిత్రాలకు 'అడ్వాన్సు' తీసుకొనిదే సెంట్రల్ సర్క్యూట్స్, ఈస్ట్ పంజాబ్ ప్రాంతాలకు చెందిన పంపిణీదార్లకు చిత్రాలను యివ్వవద్దని ఆ చిత్ర నిర్మాతల్ని కోరారు. ఈ నిర్ణయానికి నిర్మాతలంతా అంగీకరించారు. ఈ విషయంలో తాడో, పేడో తేల్చుకునేదాకా చిత్ర నిర్మాణం నిలుపు చేయటానికి వారు వెనుకాడలేదు.

హిందీ చిత్ర నిర్మాతల యీ నిర్ణయానికి గురి అయిన వాటిలో మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర ప్రాంతాలు (బొంబాయి నగరంతో కలిపి), రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హర్యానా, హిమాచల ప్రదేశ్, జమ్ము కాశ్మీర్ ఉన్నాయి. కనుక ఆ తేదీ నుంచి ఈ ప్రాంతాలలోని థియేటర్లలో కొత్త చిత్రాలు ప్రదర్శనకు యివ్వరన్న మాట!

పైన పేర్కొన్న ప్రాంతాలలోని పంపిణీదారులకు నిర్మాతలు — తమ చిత్రాలను 'అవుట్ రైట్ సేల్'తో గాని, 'అడ్వాన్సు' తీసుకొనిగాని లేక 'మినిమమ్ గ్యారంటీ' మీదయిస్తున్నారు. డిస్ట్రిబ్యూషన్ కాంట్రాక్ట్సు 'అవుట్ రైట్ సేల్' లేక 'అడ్వాన్సు' సిస్టములనుదాటి 'మినిమమ్ గ్యారంటీ' పద్ధతికివచ్చి రెండు దశాబ్దాలయింది. ఇంకోరకం డిస్ట్రిబ్యూషన్ కాంట్రాక్ట్సు ఎం.జి. (మినిమమ్ గ్యారంటీ) మీదే జరుగుతున్నాయి ఎక్కువగా. పూర్వం వివిధ ప్రాంతాల్లోని పంపిణీదారులు నిర్ణయింపబడిన కొంత మొత్తాన్ని 'అడ్వాన్సు'గా నిర్మాతలకు యిచ్చి — ఆ సర్క్యూట్‌లో వసూలుచేసిన మొత్తాలమీద ఇంత కమిషన్ తీసుకోవటంగాని లేక అవుట్ రైట్ సేల్‌తో చిత్రాలను కొనేసి—డబ్బంతా ఒకే సారి యివ్వటమో లేక దఫదఫాలుగా యివ్వటమో జరుగుతూవుండేది. ఈ విధానాల్లో మొదటిదానిలోని 'రిస్క్' అంతా నిర్మాతదే! అంటే చిత్రం విజయవంతమైనా, పరాజయం పొందినా నిర్మాతకే చెందుతుంది. రెండో పద్ధతి కాంట్రాక్ట్సులోని 'రిస్క్' అంతా పంపిణీదారునిది. బాక్సాఫీసు ఫలితాలు ఏవిధంగావున్నా అతనిదే బాధ్యత.

ఎం. జి. పేరుతో వ్యవహరింపబడే మూడోరకం కాంట్రాక్ట్సు వల్లనే నిర్మాతకూ డిస్ట్రిబ్యూటర్‌కూ మధ్య చిరాకులు, వివాదాలు తలయెత్తుతున్నవి. ఈ పద్ధతిలో నిర్మాత డిస్ట్రిబ్యూటర్ మీద ఆధారపడవలసి రావటమేగాక, చిత్రంమీద వచ్చే 'ఓవర్ ఫ్లో'— డిస్ట్రిబ్యూటర్ బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తే పోవచ్చును.

ఈ ఎం. జి. విధానంవల్లనే పరిశ్రమకు యిబ్బంది కలుగుతున్నదనే ఉద్దేశంతో 'అడ్వాన్సు' పద్ధతిని ప్రవేశపెట్టాలనే నిర్ణయానికి వచ్చారు బొంబాయి నిర్మాతలంతా.—ఆయా ప్రాంతాల్లోని థియేటర్లలో పాతచిత్రాలను పదేపదే ప్రదర్శిస్తే మాత్రం చూసేవాళ్లెవరుంటారు? అపాత చిత్రాల మీద హక్కుకూడా పంపిణీదారులకు పరిమిత కాలానికి వర్తించబడివుంటుంది కనుక అదీ ఆట్టేకాలం కొనసాగదు. అప్పుడు థియేటర్లు మూసివేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

ఆరు వారాలపాటు వివాదం జరిగాక— సెంట్రల్ సర్క్యూట్స్ పంపిణీదారులు సరి మార్గానికి వచ్చినందున మే 15 నుంచి బొంబాయిలోని అన్ని స్టూడియోల్లోను తిరిగి పని ప్రారంభించారు. కొత్త చిత్రాల నిర్మాణం జరుగుతున్నది. కొత్త చిత్రాలు విడుదల అవుతున్నవి. ఈస్ట్ పంజాబ్‌లోని పంపిణీదారులతో జూన్ 8 నుంచి ఒప్పందం కుదిరినట్లు యీమధ్య ఒకవార్త వెలువడింది. శుభం!

నిర్మాతలూ, పంపిణీదారులూ ఒకరి కష్టసుఖాలను మరొకరు తెలుసుకొని సహృద్భావంతో వ్యవహరించినపుడే చలన చిత్ర పరిశ్రమ సర్వతోముఖంగా విలసిల్లుతుంది.

—మోహన్ కుమార్



'బంగారుగాజులు'లో భారతి, నాగేశ్వరరావు

సినిమా

పాత్రల ప్రత్యేకతని వెల్లడించే సంభాషణ!

అనుకున్న ప్రకారం శ్రీ రాజ్ ఆర్ట్ పిక్చర్స్ తమ షూటింగును ఆగస్టు 1 వ తర్వాత స్టుడియోలో ప్రారంభించారు. పద్మశ్రీ రామారావు కెమెరాను స్విచ్ ఆన్ చెయ్యగా, ఉషాఫిలింస్ సత్యనారాయణ క్లాప్ కొట్టారు. మొదటి షాటు శ్రీమతి సావిత్రిగణేష్‌పై దర్శకుడు కె. ఎస్. గోపాలకృష్ణన్ చిత్రీకరించారు. ఈ చిత్రంలో సావిత్రి, రామారావులు ధరిస్తున్న పాత్రలు ప్రత్యేకమయినవని నిరూపించేందుకు ఈ క్రింది సంభాషణే నిదర్శనం.

రామారావు: ఏమే, వెంటబడ్డా నను కున్నావా?

సావిత్రి: అదికాదండి. మిమ్మల్ని ఎప్పుడయినా అలా అన్నానా? పట్నంలోని ఆడవాళ్ళందరూ మీ వెంట బడ్డారనే నా భయం.

రామారావు: ఆగు, ఆగు. ఏమే నీది ఒట్టి మట్టిబుర్ర. రోజు రోజుకి శరీరం పెరుగుతూ, తల చిన్నదౌతూ వుంది.

పై వేళాకోళం చేసే సన్నివేశాన్ని దర్శకుడి సలహామేరకు రామారావు, సావిత్రి సహజంగా నటించేసారు. ఆగస్టు 1 నుండి 15 వరకు కొనసాగే ఈ మొదటి షెడ్యూలులో శ్రీయుతులు రామారావు, కృష్ణ, శోభన్‌బాబు, రాజబాబు, నాగభూషణం, శ్రీమతులు సావిత్రి, విజయనిర్మల, షీలా, మీనాకుమారి, హేమలత, మాలతి పాల్గొంటారని, సెప్టెంబరు మొదటి వారంలో ఏర్కాడు ఔట్‌డోరు, ఆఖరివారంలో నాగార్జున సాగర్ ఔట్‌డోరు వెళ్ళి, అక్టోబరు 15కి షూటింగు కార్యక్రమాన్ని పూర్తిచేసి, నవంబరుకు విడుదల చెయ్యాలని, ప్రస్తుతానికి వేసుకున్న షెడ్యూలు ననుసరించి వూహిస్తున్నట్లు నిర్మాత సంకువల్లి వెల్లడించారు. శ్రీ సంపత్ ఛాయాగ్రహణం నిర్వహిస్తున్నారు.

* * *

కష్టించి వృద్ధిలోకి వచ్చినవాళ్ళలో శ్రీ గంగాధరరావు ఒకరు. స్టిల్ ఫొటోగ్రాఫరుగా పరిశ్రమలో ప్రవేశించి, స్నేహితుల సహకారంతో నవశక్తి బ్యానర్‌లో 'మాయింటి మహాలక్ష్మి' చిత్రాన్ని నిర్మించి ఆ పైన హైద్రాబాదు మూవీస్‌ద్వారా 'కీలుబొమ్మలు' చిత్రాన్ని రూపొందించి, 'అర్ధరాత్రి'ని కూడ షూటింగు ఘట్టాన్ని ముగించి పరిశ్రమలోని ప్రతివారిని తన మంచితనంతో మెప్పించినా ఇంతవరకు ఆయనకి ఒక నిరయిత హోదా ఏర్పడలేదనే భావం శ్రీ రామారావులో వుదయించి, ఆయన నవశక్తి ప్రొడక్షన్స్ స్థాపించి తమను నాయకుడిగ నటించమని కోరినప్పుడు, వెనువెంటనే నమ్మి తించి ఒక్కుమ్మడిగ 23 కాల్‌షీట్లు నిచ్చి తన పరోపకార పరాయణతను ప్రదర్శించారు. ఈ చిత్రానికి 'నిండు సంసారం' అని పేరు పెట్టారు. నాహినితో శ్రీ నారాయణరావు (జ్యోతి) స్విచ్ ఆన్‌చెయ్యగా, శ్రీ డి. వి. ఎస్. రాజు క్లాప్‌కొట్టగా నాయకుడు శ్రీ రామారావుపై దర్శకుడు శ్రీ సి. ఎస్. రావ్ మొదటి షాటును తీసారు. ఆ షాటును మీరూ చదవండి.



'ముహూర్తబలం'లో ఒక దృశ్యం.

మూడు మాటలలో మూడురసాలు

అమ్మా! నాన్నా, వదినా అంటూ రామారావు యింట్లోకి ప్రవేశిస్తారు. ఈ మూడు మాటల్లో మూడు విభిన్నమయిన రసాలను డైలాగు చెప్పేప్పుడు వివరించాలని దర్శకుడు చెప్పగా, తటాపటాయింపు లేకుండా అతి సహజంగా నటించారు రామారావు. ఈ చిత్రంలోని యితర ముఖ్య పాత్రలను కృష్ణకుమారి, ఎస్వరలక్ష్మి, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, హేమలత ధరిస్తున్నారు. వేణు సంగీతాన్ని, సత్యం కెమరాను, మూర్తి ఆర్టును, పినిసెట్టి సంభాషణలను, ఎడిటింగును వీరప్ప, నృత్యాన్ని చిన్ని సంపత్ నిర్వహిస్తున్నారు.

* * *

గోల్డెన్ స్టుడియోలో నటి రాజశ్రీకి ఒకేరోజున రెండు పెండ్లిండ్లు జరిగాయి. వివాహ మహోత్సవానికి వెండితెర ప్రముఖులయిన జయంతి, సత్యనారాయణ, మిక్కిలినేని, వచ్చి అక్షింతలు వేశారు. ఇంతకూ వరుడెవరని అడగరేం? ఇంకెవరు. మన జానపద హీరో కాంతారావే. ఒకేరోజు ఒకేసమయంలో ఒకే అమ్మాయికి రెండుసార్లు తాళికట్టిన భాగ్యం కాంతారావుకే దక్కింది. ఈ రెండు పెండ్లిండ్లు గౌరి ప్రొడక్షన్స్ చిత్రంలోనూ, నవభారత్ ఫిలింస్‌లోనూ జరిగాయి.

నిజజీవితంలో పెళ్ళి?

రాజశ్రీకి వివాహం జరిగిపోయింది. ఇక ఆ కబుర్లు వుండవని యింటికి ప్రయాణ



'భలేమొనగాడు'లో కృష్ణకుమారి.

మైంది. 'కులాసాగా వున్నారా' అని అడిగా. 'లేదండీ. చాలా నీరసంగా వున్నా. నిన్న రాత్రి వరకు సేలం మాడరన్ థియేటరుకు వర్కుచేసి కాస్త విశ్రాంతి తీసుకుందామనుకున్నా. అంతలోనే పిలుపు వచ్చింది మద్రాసునుండి వివాహానికి రమ్మని. మరి నా పెళ్ళికి నేను రాకపోతే ఎలా ? మంచి సమయానికి మీరూ వచ్చారు. చూసారుగా నా పెళ్ళిని.'అన్నది రాజశ్రీ. 'ఈ పెళ్ళిళ్ళు ప్రతి చిత్రంలో మామూలుగా జరిగేవే గదా. మీరసలు నిజజీవితంలో పెళ్ళి చేసుకోదల్చుకోలేదా ?' అని ప్రశ్నించా. 'చేసుకోక తప్పుతుందా — కానీ యిప్పుడు చేసుకుంటే ఏం జరుగుతుందో మీకు ఒక ఉదాహరణ చెప్తా వినండి.' అని రాగిణిని గురించి యిలా చెప్పింది ; ప్రముఖ నర్తకి, నటి రాగిణికి పెళ్ళయిన కొత్తల్లో బొంబాయికి ఒకసారి వెళ్ళిందట. అదే రోజున రాజశ్రీ అక్కడుందట. రాగిణి పట్టుచీర కట్టుకుని శరీరాన్నంతా వయ్యారంగా ఆ చీరెలో యిముడ్చుకుందట. 'అదేమే రాగీ అలా ముడుచుకున్నా'వని రాజశ్రీ అడిగిందట. 'బొంబాయిలో షేక్‌హాండ్ లివ్వుకోవడం అలవాటు. అలవాటు ప్రకారం భర్త సమక్షంలో పరాయి మగవాడు షేక్‌హాండ్ యిస్తే తన భర్త అనుమానిస్తాడనే భయంతో అలా పట్టుచీరెలో తన చేతులను ముడుచుకున్నా' నంది రాగిణి. అలాగే యిప్పుడు నేను పెళ్ళిచేసుకుంటే, మావారు ప్రతి చిన్న విషయానికి అనుమానించడం, కోపగించుకోవడం జరుగుతుందిగా' అన్నది నవ్వుతూ.

జానపదాలేకాదు సాంఘికాలు కూడా

భారతి మొండి ఘటం. మగవాళ్ళంటే పరమ అసహ్యం. ఎందుకో చిన్నతనంలోనే అలాంటి దురభిప్రాయాన్ని తనలో ఏర్పరచుకుంది. ఒకరోజున తమాషాగా రామారావుని కల్సుకుంది, ఇద్దరికీ మాటా మాట పెరిగింది. పంతం, పట్టింపు యింత దూరానికి వెళ్ళిందనుకున్నారు ? శ్రీ రామారావునే పెళ్ళి చేసుకునే స్థితికి వచ్చింది భారతి. 'నిన్నే పెళ్ళాడుతా' అని శపథం చేసింది. వీళ్ళు ఎలా కలుసుకున్నారు ? ఏమి మాట్లాడుకున్నారు ? వీరి ఘర్షణకు కారణమేమిటి ? వీరిద్దరికీ పెండ్లవుతుందా ? ఒకవేళ అయినట్టయితే సంసారం ఎలా సాగింది ? అన్న ప్రశ్నలకు సమాధానం ఒక్కటే. ప్రతి నిమిషం మీరు నవ్వుల్లో తేలియాడ్తారు. మీరు నవ్వేందుకు ఏ మందు వెయ్యాలో దర్శకుడికి బాగా తెలుసు. తెలుసని ఎందుకంటున్నానంటే, ఆయన యింకెవ్వరో కాదు—ప్రముఖ దర్శకుడయిన శ్రీ విఠలాచార్య కుమారుడే. ఈ చిత్రం చూస్తే ఆయన సత్తా మీకు అర్థమవుతుంది. 'అగ్గిదొర' లాంటి జానపద చిత్రాన్ని మాత్రమే కాదు — 'నిన్నే పెండ్లాడుతా' లాంటి హాస్యరస సాంఘిక చిత్రాన్ని కూడ ప్రేక్షక జనరంజకంగా తీస్తాడని వీరారే అంటారంటే అతిశయోక్తి లేదు.

బ్రహ్మానంద చిత్రపురికి

ఆంధ్రప్రభుత్వం అండ

భాగ్యనగరంలో సాంస్కృతిక రంగాన్ని

సినిమా డైరీ

● ప్రతిమా ఫిలింస్ యొక్క షూటింగు ఈవారం విజయ, వాసూ స్టూడియోల్లో జరిగింది. రాజబాబు, సంధ్యారాణికి సంబంధించిన సన్నివేశాలను శ్రీ ఎస్. డి. లాల్ చిత్రీకరించారు.

● శ్రీ పద్మనాభం దర్శకత్వంలో "శ్రీరామకథ" చిత్రం యొక్క షూటింగు వాహిని, ప్రసాద్ స్టుడియోల్లో జరిగింది. ఒక యూనిట్‌కు ఎం. ఎ. రహమాన్ కెమరాను కదిపితే, మరొక్క యూనిట్‌కు కమల్‌ఘోష్ వర్కు చేసారు. చిత్రంలోని నటీనటులందరూ పాల్గొన్నారు.

● నవశక్తి పిక్చర్స్ "నిండుసంసారం" షూటింగు శ్రీ సి. ఎస్. రావ్ దర్శకత్వంలో శరవేగంగా తయారవుతూంది. శ్రీ ఎన్. టి. ఆర్., ప్రభాకరరెడ్డి, కృష్ణకుమారి, ఎస్వరలక్ష్మి, రమణారెడ్డి, నాగయ్య యీ షెడ్యూలులో పాల్గొన్నరు. ఈ చిత్రంలో బయ్యక్రిష్ణకూడ వున్నాడు.

● శ్రీరాజ్ ఆర్టు పిక్చర్స్ శ్రీ కె. ఎస్. జి. నిర్దేశకత్వంలో నిర్మిస్తున్న సాంఘిక చిత్రం యొక్క షూటింగు 13 రోజులకు పదివేల అడుగులు తయారైంది. ముఖ్యపాత్రలను శ్రీ ఎన్. టి. ఆర్., కృష్ణ, శోభన్, నాగభూషణం, రాజబాబు, సావిత్రి, విజయనిర్మల, షీలా, విజయకుమారి, హేమలత, మాలతి, కె. వి. చలం పోషిస్తున్నారు.

● సారథి స్టుడియో స్వంత చిత్రం యొక్క మొదటి షెడ్యూలు ఆగస్టు 1 నుండి 10 వరకు హైదాబాదులో జరిగింది, శ్రీ వి. మధుసూదనరావు దర్శకత్వం వహించే యీ చిత్రంలో, వాణిశ్రీ, నాగేశ్వరరావు నాయికా, నాయకులు. శ్రీ డి. మధుసూదనరావు నిర్మించే యీ చిత్రానికి శ్రీ ఎస్. రాజేశ్వరరావు సంగీత దర్శకుడు



ఎడిటర్

రాజకీయ నాయకుడవుదామనుకున్నాడు. సినీ ఎడిటరయ్యాడు. శ్రీ సుంకరసత్యం ఆదరించి తిలక్‌కు పరిచయం చేస్తే, ఆయన ఎం. వి. రాజన్‌కు తోడు చేసాడు. ఆయన ద్వారా ఎడిటరు శోభి గురుత్వం లభించింది ఆయన వద్ద అసిస్టెంటు డైరెక్టరుగాను, సహాయ ఎడిటరుగాను 'పసుపు కుంకుమ' నుండి "రేచుక్క" వరకు పనిచేసాడు.

1956 లో జబ్బుచేసి యింటికెళ్లాడు. ఎలాగయినా యితడ్ని వృత్తిలోకి తీసుకు రావాలనే తలంపు శ్రీ జి. రమినీడు కుదయించింది. అంతే యింట్లోవాళ్లను ఒప్పించి, మద్రాసుకు రప్పించి "ఏకాయింటి మహాలక్ష్మి"కి శ్రీ సంజీవివద్ద సహాయకుడిగా నియమించాడు. శ్రద్ధాసక్తులతో వృత్తిలో నేర్పు చూపించి "చివరకు మిగిలేది" చిత్రానికి ఇన్‌ఛార్జి అయ్యాడు. అప్పటినుండి కుమారు పది చిత్రాలకు కూర్పుశాఖను నిర్వహిస్తూ వచ్చాడు ఇప్పుడు బాలా వారి "బంగారు సంకెళ్లు", "విజయ రముడు" చిత్రాలకు పని చేస్తున్నారు.

దర్శకుడు తీసిన షాట్లను క్రమంగా కూర్చి సెల్యులాయిడ్‌పై సక్రమంగా వుండేట్లు కన్పింప చేసేది ఎడిటరే. చిత్ర నిర్మాణం యొక్క అన్ని శాఖల్లో పరిచయం, ప్రవేశం కల్గివుంటేనేగాని అంతిమదశలో ఎడిటింగు పరిపక్వంగా సాగదంటాడు అంకిరెడ్డి.

సినిమా

సర్వతోముఖంగా ప్రకాశింప చెయ్యాలనే తలంపుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించి, 'బ్రహ్మానంద చిత్రపురి'కి వలసిన సదుపాయ, సౌకర్యాలను సమకూర్చడానికి సంసిద్ధతను వెల్లడించిందని యిటీవల మద్రాసులోని ఉడ్‌ల్యాండ్స్ హోటల్‌లో పాత్రికేయులకు శ్రీ. డి. వి. ఎస్. రాజా స్పష్టీకరించారు. అక్కడ స్టుడియో నిర్మాణమేగాక ఫిలింకాలనీ కట్టేందుకు కూడ మన ప్రభుత్వం స్థలాన్ని కేటాయించిందని, కార్యక్రమం సక్రమపంధాలో జరిగేందుకు తమ సంపూర్ణ సహకారాన్ని అందించడానికి మన ప్రభుత్వం సుముఖంగా వుందని, విదేశీ మారక ద్రవ్యం కూడ వలసినంత వచ్చేందుకు కేంద్రప్రభుత్వాన్ని కోరి రప్పించడానికి యేర్పాట్లు చేయిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, సినిమాటోగ్రాఫ్ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ హామి యిచ్చారని కూడ శ్రీ రాజా వెల్లడించారు.

హైదరాబాదులో బ్రహ్మానంద చిత్రపురి అభివృద్ధి చెందడానికై తాము ఒక కమిటీని యేర్పరచినట్లు, యీ సభ్యులు అప్రమత్తతో కార్యభారాన్ని నిర్వహించ గలరని, యీ సందర్భంగా విజ్ఞులయిన పాత్రికేయులు తమ అమూల్యాభిప్రాయాలను, సలహాలను యిచ్చి సహకరించాల్సిందిగ శ్రీ రాజా కోరారు. శ్రీయుతులు శ్రీ శ్రీరమరావు, రమేష్, విశ్వేశ్వరరావు, డి. వి. ఎస్. రాజా, డి. యల్. నారాయణ ను మద్రాసులోని నిర్మాతల తరఫున సభ్యులుగా యెన్నుకున్నట్లు శ్రీ రాజా తెలియచేసారు.

బలవత్తరమైన కారణం

'చుట్టరికాలు' చిత్రంలో జయంతి నాయిన్సుగూర్చి వచ్చిన ఆక్షేపణ సత్య దూరం కాదు. ఆమె నాయిన్ అలా అనిపించినందుకు బలవత్తరమయిన కారణముంది.

గత నాల్గు మాసాలుగ జయంతికి టాన్సిల్సు పెట్టే యిబ్బందికి ఆమె కాబట్టి యెలాగో సరిపెట్టుకుని నటిస్తుందే గాని, మరొకరయితేనా పిక్చరు సంగతి దేముడెరుగని అపరేషన్ చేయించుకునే వారు. ఈమధ్య తిరుమూర్తి వీధిలో గల ఆమె యింటికి వెళ్లా. 'మీతో చాలా విషయాలు ప్రస్తావింప దల్చుకున్నా, టాన్సిల్సువల్ల మాట్లాడలేక పోతున్నా' అన్నది దీనంగా ఆమె బాధను చూడలేక 'అపరేషన్ చేయించకో కూడదా' అని ప్రశ్నించా. 'చేసుకోవాలండీ, రెండు చిత్రాలు పూర్తయ్యే ఘట్టంలో వున్నాయి. అందుకని వాటిని ముగించి యిచ్చి ఆ పైన నర్సింగ్‌హోంకి వెళ్తా' నన్నది. ఆమె ముగించి యివ్వాల్సిన చిత్రాలు శ్రీ భావనారాయణ నిర్మించే జాన



'మన సంసారం'లో శోభన్‌బాబు, భారతి.

జనం (కన్నడం, తెలుగు). జెమినీవారి 'విదిర్ నీచ్చల్' ఈసత్యాన్ని తెలియని మీరు ఆమె వాయిస్‌ను అధిక్షేపించడంలో తప్పేమీ లేదు.

* * *

ఆంధ్ర ప్రేక్షకుల అభిమానాన్ని అపారంగా చూరగొన్న హాస్యనటుడు రాజబాబుకు యీమధ్య జరిగిన మహదానందమయిన సంఘటన ఒకటుంది. అదేమిటో తెలుసా? మిసమిసలాడే ముద్దుల పాపాయికి తండ్రి కావడం.

మొన్న 30వ తేదీన నాగార్జున నగర్‌లో పెద్ద పందిరి వేయించాడు మేళతాళాలను పెట్టించాడు. పురోహిత బ్రాహ్మణులను రప్పించాడు తన కుమారుని నామకరణోత్సవాన్ని వైభవోపేతంగా జరిపించాడు. ఈ శుభకార్యానికి శ్రీయుతులు రామారావు, కాంతారావు, రేలంగి, రాజనాల, భావనారాయణ, పి. ఎస్. రావ్, ఎస్. డి. లాల్‌లు విచ్చేసి పాపాయిని ఆశీర్వదించివెళ్లారు. ఇంత చెప్పి అసలు సంగతి మరచిపోతే ఎలా? అబ్బాయి పేరేమిటో తెలుసా? పుణ్యమూర్తుల వెంకటాచల నాగేంద్రబాబు.

రాజబాబు యింటినుండి వస్తుంటే దోవలో పేకేటి కన్పడ్డారు. 'రా బ్రదర్ మంచి సమయానికే వచ్చావ్' అన్నారు. 'ఏమిటీ విశేషం' అన్నా 'మరేం లేదు. ఈరోజే రెండు చిత్రాలకు దర్శకుడిగ అంగీకరించా. ఇవాళ మంచిరోజా అని అడ్వాన్సు యిచ్చారు అందుకే తిరుపతి ఏడు కొండలవాడ్ని చూసివద్దామని బయల్దేరుతున్నా' నన్నాడు ఆనిర్మాత లెవరో తెలుసా? ఒకరు గౌరీ ప్రొడక్షన్ భావనారాయణ; మరొకరు జెమినీ వాసన్. ఇప్పటికి పేకేటికి పరిశ్రమలో ఒక సముచితస్థానం యేర్పడింది. ఈయన జీవితం చాలా విచిత్రమయినది. 'అసలు జర్నలిస్టుగా మద్రాసుకు వచ్చానండీ; శ్రీ తాపీ ధర్మారావునాయుడే నన్ను యీ దర్శకత్వశాఖలో చేర్పించారు. ఆయన యెందుకలా చేసారన్నది ఈనాటికి అర్థమయింది' అన్నారు పేకేటి.

పేకేటివద్ద దాదాపు సలభై నిమిషాలయింది కొంతదూరం నడిచానో లేదో అంబాసడర్‌కారు టపీమని ఆగింది. 'కమ్యిన్ప్లీజ్' అన్న శబ్దంలో యీ లోకంలోకివచ్చా. యింకెవ్వరు. మన ప్రభా



పాత బొమ్మలు - కొత్త కబుర్లు

ఈ బొమ్మలో వున్నదెవరో ఖచ్చితంగా మీరు చెప్పలేరని నాకు తెలుసు ఇది ఏ చిత్రంలోదో కూడా తెలుసుకోలేనంతటి మరీ పాతది. సుమారు 30 ఏళ్ల క్రితం నిర్మించబడిన ఒక చిత్రం లోనిది. ఇప్పుడు జ్ఞాపకం వస్తుందేమో, యీ బొమ్మను సరిగ్గా చూసి చెప్పండి చూద్దాం! ... మరీ అంతసేపు ఆలోచిస్తే ఎలాగండీ, త్వరగా తెమల్చాలి.

పి. పుల్లయ్యగారు 1939లో తీసిన 'మోహినీ భస్మాసుర'లోదీ స్టిల్. ఇందులో వున్నది పుష్పవల్లి. మోహినిగా వేసింది ఈ ఫొటోకి సందర్భం అట్టే వుండదు కాబట్టి కొంచెమే చెప్పుకొని సరిపెట్టుకుందాం. మోహిని తన అందచందాలతో భస్మాసురుణ్ణి వలలో వేసుకుని, ఎలా వంచించాలా అని ఆలోచిస్తున్న దృశ్యం.

'మోహినీ భస్మాసుర తీసేప్పుడు నాకు పన్నెండేళ్లు. ఏమీ తెలీని వయసు. అప్పుడు ప్లేబాక్ సిస్టమ్స్ లేదు. ఎవరి పాటలు, పద్యాలు వాళ్లే పాడుకోవాలి. పుల్లయ్యగారు ఎలా ఆడమంటే అలా ఆడేదాన్ని, ఆయన ఎలా చెయ్యమంటే అలా చేసేదాన్ని. చిన్న పిల్లని.

'ఇప్పటిలా ఆర్టిస్టులకి — ఒక చిత్రంలో నటించినందుకు ఇంత మొత్తం యివ్వాలి అనేదేమీ లేదు. నెల జీతాల మీద పని చేసేవాళ్లం. అప్పుడు సినిమాలు కలకత్తాలోను, రాజమండ్రిలోను తదితర ప్రాంతాల్లోనూ తీసేవారు' అన్నారు పుష్పవల్లి.

బాల్యంలోనే కథా నాయికగా వేసిన శ్రీమతి పుష్పవల్లిలో నేటికీ ఆ అందమూ, హుందా ఉన్నవి.

—మోహన్‌కుమార్

* * *



'పెళ్ళిరోజు'లో హరనాథ్, జమున.

కారరెడ్డి దే ఆ పిలుపు. 'రండి పిక్చరు కెళ్దాం' అని కారును వహాంటురోడ్డులోని 'శాంతి'కి మళ్ళించారు. కానీ అక్కడ టిక్కెట్లు అయిపోయి అరగంటయిందని తెలిసింది. యిద్దరం బీచ్‌కేసి వెళ్ళాం. సంతోషంగా కాలక్షేపం చెయ్యడానికి ఇదే ఒక్కటి సంకేత స్థలం అంటాడు

సినిమా

ప్రభాకరరెడ్డి. ఇద్దరం కూర్చున్నాం. సముద్రపు కెరటాల సవ్వడిని వింటూ, వచ్చేపోయే జనసందోహాన్ని పరికిస్తున్న రెడ్డిని 'ఏమిటిసార్, ఎలావుంది మీ కెరియర్' అని అడిగా. 'బ్రహ్మాండంగా వుందండీ.

మీకు తెలుసా?

శ్రీ ఎస్. డి. లాల్ దర్శకత్వం వహించిన మొదటి చిత్రం మాడరన్ థియేటర్సువారి 'అపూర్వ చింతామణి.'

బి.ఎ.ఎస్. 'చెంచులక్ష్మి' చిత్రంలో నాయిక పాత్రను మొదట్లో శ్రీమతి భానుమతి ధరించారు. కొంతవరకు జరిగిన తర్వాత శ్రీమతి అంజలి నటించింది.

ఎ. వి. ఎం. వారి 'సదారమ'లో అక్కినేని నాగేశ్వరరావు దొంగ పాత్రను కొంతభాగం నటించిన పిదప కళ్యాణ్ కుమార్‌ను నియమించారు.

జూనియర్ నటుడు జి.ఎస్.రావుకు రెండు చేతులకు 2×6 వేళ్ళు, రెండు కాళ్ళకు 2×6 వేళ్ళు అంటే మొత్తం 24 వేళ్ళు వున్నాయి.

ప్రముఖ దర్శక, నిర్మాత శ్రీ ప్రత్యగాత్మ ఒకప్పుడు 'జ్వాల' అనేది పత్రికను నడిపేవారు.

ప్రసాద్ ఆర్ట్సు పిక్చర్స్ 'ఇల్లరికం' తాతినేని ప్రకాశరావు డైరెక్టుచేస్తే, 'భార్యాభర్తలు', 'కులగోత్రాలు'ను ఆయన శిష్యుడు ప్రత్యగాత్మ నిర్దేశించారు. ప్రత్యగాత్మకు సహకారిగ వున్న తాతినేని రామారావు 'నవరాత్రి', 'బ్రహ్మచారి' చిత్రాలను డైరెక్టు చేసారు. ఈ గురు, శిష్యుల సంబంధం 'పెంపుడుకొడుకు'ను డైరెక్టు చేసిన ఎల్. వి. ప్రసాద్‌నుండి ప్రారంభమైంది.

ఇప్పటికి నాకొక గుర్తింపు వచ్చింది. సుమారు 20 చిత్రాల్లో విభిన్నమయిన వేషాలను ధరిస్తున్నాను అన్నారు. డాక్టరు కావలసినవాడు; నటుడయ్యాడు: మొదటి చిత్రం 'చివరకు మిగిలేది' అప్పటినుండి 1966 వరకు రెడ్డికి ట్యాలెంటుకు తగ్గ క్యారెక్టర్సు రాలేదు. ఆసమయంలో రెడ్డి పడ్డ మనోవ్యధ యింతంతని చెప్పలేం. ఎన్ని అడ్డంకులు వచ్చినా, సహనంతో మంచిరోజు రాకపోతుందా అనుకున్నాడు.

ఒకరోజు కాలేవచ్చింది. 'అందరి అభిమానం సంపాదించాలంటే బాగా నటించి మెప్పించాలి. మరి మెప్పిస్తారా' అని ప్రశ్నించాడు. 'నా శాయశక్తులా ప్రయత్నిస్తానండీ' అన్నాడు.

ఔదార్యం-త్యాగనిరతి

రావి కొండలరావు ఒక పెద్ద ఫ్యాక్టరీకి యజమాని. అతనివద్ద మేనేజరుగా రాంమోహన్ పని చేస్తుంటాడు. తన నమ్మకమయిన నడతతో మంచివాడనిపించుకొంటాడు. ఒకరోజు 50 వేల రూపాయలు గల ఒక తోలుసంచితో బయల్దేరుతాడు. మార్గమధ్యంలో దుండగులు అతన్ని కొట్టి, ఆ సంచిని తీసుకెళ్లబోయే తరుణంలో బి. కాం. పరీక్షలు వ్రాసి రిక్షాలో ఇంటికి వస్తూ 'అమ్మా, అబ్బా' అనేడి శబ్దాన్ని విని ఆ రౌడీలను చితగ్గొట్టి ఆ డబ్బు సంచిని చేజిక్కించుకొని, రక్తసిక్తమయిన రాంమోహన్‌ను ప్రక్కనున్న శారదా నర్సింగ్‌హోంకు తీసుకెళ్తాడు— ఎవరు? శోభన్‌బాబు. అక్కడి డాక్టరు ఎం. ఎస్. రెడ్డి రాంమోహన్‌ను పరీక్షించి రక్తం చాలా అవసరం అంటాడు. ఆ సమయంలో ఆస్పత్రిలో రక్తం లేదు. వెంటనే శోభన్ తన రక్తాన్ని ఇచ్చేందుకు సంసిద్ధుడవుతాడు. డాక్టర్ రెడ్డి నర్సును పిలిచి 'టెస్ట్ ది బ్లడ్' అంటాడు. శోభన్ ఇచ్చిన రక్తంతో రాంమోహన్‌కు స్పృహ వస్తుంది. ఇంతలో రావి కొండలరావు పరుగు పరుగున అక్కడికి వస్తాడు. డాక్టర్ శోభన్ యొక్క ఔదార్యాన్ని వివరిస్తాడు. "వెరీ గుడ్ మై బాయ్. నిన్ను నేను ప్రేమిస్తున్నాను. నీ త్యాగ నిరతి ప్రశంసనీయం. నిన్ను నా దగ్గర వుంచుకుంటున్నా. నీ నెల జీతం యిప్పటినుండి 500 రూపాయలు" అని నిశ్చయిస్తాడు.

ఈ సన్నివేశం కౌముదీ ఫిలిమ్సు నిర్మిస్తున్న సాంఘికంలో మీరు కళ్లారా చూచినప్పుడుగానీ సందర్భం అర్థం గాదు. ఈ ఘట్టాన్ని పటుతరంగా వుండేట్లు కమలాకర కామేశ్వరరావు వీనస్ స్టూడియోలో చిత్రీకరించారు.

* * *

శోభన్‌బాబును కృష్ణుడుగా ఎక్స్‌పెరిమెంటు చేసేందుకని ఈ చిత్రంలో 'రాధామాధవం' స్వప్న దృశ్యాన్ని ప్రవేశపెడ్తున్నామన్నారు నిర్మాత ఎం. ఎస్. రెడ్డి. ఈ చిత్రంలో భారతి, వాణిశ్రీ, రాంమోహన్, రేలంగి, రావి కొండలరావు, హేమలత, మీనాకుమారి, మాలతి, గుంటూరు వెంకటేష్ ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు. 'ఏమండీ రెడ్డిగారూ, వెంకటేష్ నటన ఎలా వుంది?' అని అడిగినదానికి 'చాలా ప్రామిసింగ్‌గానే వుందండీ' అంటూ 'నే నొక్కడ్నే ప్రోత్సహించినంత మాత్రాన సరిపోగలదా? మరెవ్వరయినా కొన్ని పెద్ద పాత్ర నిచ్చి అభివృద్ధిలోకి తీసుకొస్తే బాగుంటుందండీ' అని ముగించారు.

వాన వచ్చినా ఆట ఆగదు!

వీనస్‌నుండి వెంకటేశ్వరా సినిటోన్‌కు వెళ్లేటప్పటికి సరిగ్గా మూడు గంటల ఇరవై నిమిషాలయింది. అప్పుడే హాస్య నటుడు చలం పోలీసు దుస్తుల్లో షాట్‌కు రెడీ అయ్యాడు. దర్శకుడు కె. బాలచందర్, కెమరామెన్ బాలుకు యాంగిల్స్‌ను సూచించి 'మిస్టర్ చలం రెడీయ్యా, నాన్ యాక్షన్ సొల్లుంబోళుదు వందా



'దుష్టరికాలు'లో విజయశ్రీ



'నిన్నే పెళ్లాడుతా' లో విజయలలిత.

సినిమా

పోదాం' అన్నాడు. ఏం జరుగుతుందో అని కళ్ళప్పగించి చూసే సమయంలో హఠాత్తుగా ఒక తెరలేచింది. ఇదేమిటబ్బా ఈ రోజు షూటింగు జరుగుతుందా లేక నాటకం పడబోతుందా అనే సందేహం కల్గింది. ఇంతలో నిర్మాత ప్రసాద్ వచ్చాడు; ఈ రోజు ఏడుకొండల నాట్యమండలివారు



'శ్రీరామకథ' లో జయలలిత, గీతాంజలి.

సమర్పించు కోసం కోలయ్య నాటకాన్ని చూచిపోండి అన్నాడు. మరీ మబ్బు మబ్బుగా వుంటే. చినుకులువస్తే ఎలా అన్నా. మరేం భయంలేదు. వానవచ్చినను ఆట ఆగదు అన్నాడు. ఈ హాస్యరస భరితమయిన సన్నివేశం 'సత్తెకాలపు సత్తెయ్య' లోది. ఈ సెట్టు పూర్తయితే ఔట్‌డోర్ అయి నట్లే. 'మరి ఆ మధ్య యే వో పాటలను రికార్డు చేసారే. వాటి చిత్రీకరణ జరిగిందా' అని ప్రసాద్‌ను ప్రశ్నించా. 'లేదయ్యా ఈ 11 న రాజశ్రీ కాల్‌షీటు యిచ్చింది. పిక్నిక్ సాంగ్‌ను పిక్చరైజు చెయ్యదల్చుకున్నాం' అన్నాడు.

భువిలో దివి

నగరానికి చాల దూరాన వెంకటేశ్వరా హిల్‌టోన్ వుండటం మూలాన అక్కడినుంచి వచ్చేసరికి రాత్రి ఎనిమిది అయింది. ఆ రోజు నా కార్యక్రమాన్ని అంతటితో ముగించుకున్నా. మరుదినం ఉదయాన్నే తొమ్మిదింటికి ప్రవేశిస్తుండగా ఫ్లోర్ స్టూడియో అంతా సుగంధద్రవ్యాల గుబాళింపుతో నిండిపోయింది. సెట్టులోకి వెళ్లానో లేదో నా కళ్లని నేనే నమ్మలేకపోయాను. ఎందుకో తెలుసా? ఇది భువియా లేక స్వర్గమా అనిపించే రీతిలో సెట్టును ఆర్టు డైరెక్టరు గోఖలే సృష్టించినందుకు. ఈ సెట్టు ఏ చిత్రంలోదని అడగరేం? మీ అభిమాన హాస్యనటాగ్రేసరుడయిన పద్మనాభం దర్శకత్వంలో నిర్మితమయే 'శ్రీరామకథ' లోనిదే. ఈ సెట్టుయొక్క అందాన్ని అనుభవించిన వాళ్లెవరో తెలుసా? మరెవ్వరో కాదు. గీతాంజలి, చంద్రమోహన్‌లే. 'శ్రీరామకథ'లో వీళ్లు ధరించే పాత్రలు రతి, మన్మధులు. ఈ సుకుమార శరీరులు శరత్కాల చంద్రబింబపు వెన్నెలకాంతుల్లో వెల్లివిరిసే ప్రకృతి సౌందర్యాన్ని తమ మనస్సుల్లో నింపుకుని, తన్మయత్వంలో పరవశులౌతారు. ఈ రసవత్తరమయిన సన్నివేశాన్ని రసజ్ఞులయిన మీకు రుచించే రీతిగా పద్మనాభం, కెమెరా సత్యం సహాయంతో చిత్రించారు. 'ఈ షెడ్యూలుతో షూటింగు పూర్తయినట్లే. ఇక మిగిలివుండే ప్యాచ్ వర్కు సెప్టెంబరులో పూర్తి చెయ్యదల్చుకున్నా'నని ముగించారు దర్శకుడు పద్మనాభం.

—శ్రీనివాస్ ●

ఆ పి - యు పి...

నాటకోత్సవాలు

ఉత్తర లల్లాగూడా సవుత్ సెంట్రల్ రైల్వే యిన్‌స్టిట్యూట్ ఆధ్వర్యాన జరిగిన నాటకోత్సవానికి నటుడు అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు.

జూన్ 8 నుంచి 11 వరకూ జరిగిన ఈ ఉత్సవంలో మొదటి రోజున ద. మ. రై. వర్క్సు మేనేజర్ శ్రీ పూరీ స్వాగతోపన్యాసం చేశారు. డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ సుందరరాజన్ ఈ నాటకోత్సవాల ఆవశ్యకతని వివరిస్తూ ప్రతి ఏడాది యిలాంటివి నిర్వహించాలని అన్నారు. లల్లాగూడా ఉమాకళా నిలయం వారి 'తస్మాత్ జాగ్రత్త' నాటకాన్ని ప్రదర్శించారు.

రెండవ రోజున శ్రీ అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు, శ్రీ బి. భానుప్రకాశ్ ప్రధాన అతిథులుగా విచ్చేశారు. పీతాఫల్‌మండి కాస్మస్ కల్చరల్ క్లబ్‌వారు "విశ్వాలయం" నాటకాన్ని ప్రదర్శించారు. తర్వాత వాలేర్ హిస్టారియానిక్ క్లబ్ వారు 'మాట తప్పకు' నాటకాన్ని ప్రదర్శించారు.

మూడవ రోజున సభకు శ్రీ కొండారెడ్డి అధ్యక్షత వహించారు. డి. బి. కె. ఉద్యోగుల సాహిత్య లలిత కళల సమాఖ్య వారు 'అరణి' నాటకాన్ని ప్రదర్శించారు.

ఆఖరి రోజు సమావేశానికి అధ్యక్షత వహించిన జనరల్ మేనేజర్ శ్రీ నారాయణన్ ఈ ఉత్సవాల నిర్వహణకు తమ సంతోషాన్ని వెల్లడించారు.

సినీనటుడు నాగభూషణం రైల్వే అధికార బృందాన్ని, యిలాంటి నాటకోత్సవం ఏర్పాటు చేసినందుకు, అభినందించారు. ఒక శాశ్వత నాటకశాలను నిర్మించవలసిందిగా కూడా వారిని కోరారు. రాజమండ్రి, ద. మ. రై. డ్రమెటిక్ క్లబ్ వారు 'చిల్లర కొట్టు చిట్టెమ్మ' నాటకాన్ని ప్రదర్శించారు.

ఉత్తమ నాటకంగా 'మాట తప్పకు', ద్వితీయ ఉత్తమ నాటకంగా 'అరణి', ఉత్తమ నటుడుగా ఉత్తమ దర్శకుడుగా 'మాట తప్పకు'లో శంకరశాస్త్రి పాత్రకి శ్రీ కె. భాస్కరరావు, ఉత్తమ నటి కుమారి ఉమ, రెండవ ఉత్తమ నటునిగా శ్రీ పి. జగన్నాధరావు, రెండవ ఉత్తమ నటిగా శ్రీమతి ప్రభావతి, ఉత్తమ హాస్య నటునిగా శ్రీ ఎం. వి. సత్యనారాయణ, ఉత్తమసహాయ నటునిగా శ్రీ జి. ఎస్. మూర్తి, ఉత్తమ రచనగా 'చిల్లరకొట్టు చిట్టెమ్మ'. ఉత్తమ బృందంగా విశాల హృదయాలు బృందానికి లభించాయి. కన్సొలేషన్ బహుమతులు శ్రీయుతులు ఎం. వి. శర్మ, సునీల్ కుమార్, ఎం. వి. కృష్ణారావులకి లభించాయి.

విజేతలకు శ్రీ నారాయణన్ బహుమతి ప్రదానం చేశారు. శ్రీ పూరీ వందన సమర్పణ చేశారు.

(ఆ. పి.)

నాటక రచన పోటీ ఫలితాలు

ఇటీవల మ్యాఢిల్లీ దక్షిణ భారత నటీనట సమాఖ్యవారు నాటక రచన పోటీని నిర్వహించారు. పోటీకి వచ్చిన ఏ ఒక్క రచన కూడా సమాఖ్య ఆశించిన స్థాయిని చేరుకోలేదు. అయినప్పటికీ నాటక రచనా ప్రక్రియలో కొత్తవారిని ప్రోత్సహించాలన్న దృక్పథంతో పోటీకి వచ్చిన రచనలన్నింటిలోనూ మెరుగ్గా ఉన్న ఈ క్రింది నాటకానికి రు. 150 బహుమతి ఇవ్వ నిర్ణయించబడినది.

నాటకం:— "మారీ మారని మనుషులు".

రచయిత:— శ్రీ భీశెట్టి లక్ష్మణరావు.

ఈ పోటీకి శ్రీ పి. ఎస్. రామారావు మరియు శ్రీ ఎమ్. సుబ్బారావుగారలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

నెహ్రూ అవార్డులు

భారత సోవియట్ మైత్రికి పునాది వేసిన కీర్తిశేషులైన జవహర్‌లాల్ నెహ్రూ జ్ఞాపకార్థం స్థాపింపబడిన సోవియట్ లాండ్ నెహ్రూ అవార్డు కమిటీ గత మూడు సంవత్సరాలుగా ప్రతి ఏడాదీ రచయితలకి, పత్రికా రచయితలకి, పిల్లలకి నిర్వహిస్తున్న పోటీలో పాల్గొన్న వారిలో ఉత్తములని ఎన్నిక చేసి అవార్డులని యిస్తున్నది. ఈసారి నిర్వహించే పోటీలలో విజేతలకి ఈ క్రింది బహుమతులు యివ్వబడతాయి.

1) సాహిత్య సంబంధమైన కృషికి రూ. 8000 వంతున నాలుగు బహుమతులు, సోవియట్ యూనియన్‌లో 2 వారాల పర్యటనకి ఉచిత సదుపాయాలు. అదనపు బహుమతులుగా యివ్వబడే పది బహుమతులు ఒక్కొక్కటి రు. 1000. ఈ బహుమతితోపాటు యోగ్యతా పత్రాలని బహూకరిస్తారు.

2) ఒక్కొక్కటి రు. 2500 వంతున పత్రికా రచనకి నాలుగు బహుమతులు, సోవియట్ యూనియన్‌లో 2 వారాల పర్యటనకి ఉచిత సదుపాయాలు. ఇవి కాక పది అదనపు బహుమతులు ఒక్కొక్కటి రు 800. ఈ బహుమతులు పొందిన ప్రతిఒక్కరికీ యోగ్యతా పత్రాలనిబహూకరిస్తారు.

3) 10 నుంచి 13 సంవత్సరాల లోపువయస్సుగల బాలబాలికలకు 'ఒక భారతీయ పర్యటనాన సోవియట్ మిత్రులతో' అన్న విషయంపై ఏర్పాటు చేసే పెయింటింగ్ పోటీలలో గెలుపొందిన అయిదుగురికి నెల రోజులు ఆర్టెక్‌లో గడపటానికి అక్కడ జరిగే బాలల సమావేశంలో పాల్గొనడానికి ఉచితసదుపాయాలు కల్పించబడ్డాయి.

ఈ పోటీలు అఖిల భారత స్థాయిలో నిర్వహించ బడ్డాయి. యితర వివరాలకి సోవియట్ లాండ్ నెహ్రూ అవార్డు కమిటీ, సదరన్ రీజియనల్ ఎడ్వయిజరీ బోర్డు, 44, త్యాగరాయనగర్, మద్రాసు—17 కు వ్రాసి పొందవచ్చు.

[illegible]
తేలు వగలుగ వెలిగి దీపము
తమురు వాలక పన్నగిలి చ
ల్లార పి కన్నులార గంటివి."

ఈ తీరుని నడిచిన ఈ అనువాద కావ్యం పాఠ కుల హృదయాలను కరగించి 'కన్నీరు' పేరు సార్థకం చేస్తుంది.

—శివకుమారి

వ్యాధుల స్వరూప స్వభావములు

శ్రీ కోవెలమూడి బసవయ్య విరచితమైన వ్యాధుల స్వరూప— స్వభావములు' మా కార్యాలయం చేరింది. 60 పేజీల ఈ పుస్తకం 'వ్యాధుల స్వరూప — స్వభావములు' పుస్తకం కొన్న వారికి ఉచితంగా యివ్వడానికి ఉద్దేశించబడింది. ప్రకాశకులు: కోవెలమూడి సీతా మహాలక్ష్మి, 'శ్రీ వెంకట రమణ భవన్' మధిర, ఖమ్మంజిల్లా.

రాజాజీ భగవద్గీత

శ్రీ భగవద్గీతకు రాజాజీ శ్లోకార్థము, వివరణములతో చక్కని అచ్చుతోను, చిత్రాలతోను ముద్రించబడింది. ప్రతి యింటిలోనూ వుండదగిన గ్రంథము. అనువాదం శ్రీ కీళాత్తూరు శ్రీనివాసాచార్యులు గారు. గటి బైండులో 190 పేజీల పుస్తకం వెల కూడా చూపలేదు. ప్రకాశకులు: ది లిటిల్ ఫ్లవర్ కంపెనీ, 8, రంగనాథం వీధి, త్యాగరాయ నగరు, మద్రాసు— 17.

శ్రీమద్రామాయణ పారాయణము

సకల కార్యసిద్ధికి శ్రీ మద్రామాయణ పారాయణము ఈ గ్రంథంలో శ్రీ వెంకటేశాష్టోత్తర శతనామ స్తోత్రం, శతనామావళి మొదలైన ప్రార్థనలు అనేకం వున్నాయి. ఏయే కార్య సిద్ధికి ఏయే స్తోత్రాలు పఠించాలో అన్నీ వివరంగా తెలియ పరిచారు. అందరి ఇళ్లలోను తప్పక ఉండవలసిన ఈ పుస్తకం ముద్రణ, గెటప్ బాగున్నది. 250 పేజీల పుస్తకం వెల రు 3—50 పైసలు. ప్రకాశకులు. ది లిటిల్ ఫ్లవర్ కంపెనీ, 8, రంగనాథం వీధి, త్యాగరాయ నగరు, మదరాసు — 17.

ఆటలు

ఆటగాళ్ల ఎన్నికలలో ప్రభుత్వం జోక్యం కూడదు

[ఈ వ్యాసం రాసిన తర్వాత ప్రభుత్వం వారు హాకీ ఆటగాళ్ల ఖర్చులు మొత్తం ఇవ్వటానికి వప్పుకున్నారనే వార్త వెలువడింది — కె. ఎస్. ఎన్.]



మెక్సికోలో ఒలింపిక్స్ మొదల వటానికింకా పది వారాలు కూడా లేవు. భారత దేశం పంప బోయే బృందం విషయమయి ఇంకా ఎన్నో సందేహాలున్నాయి.

హాకీ బిరుదు రక్షణ భారతదేశం ప్రథమ కర్తవ్యం అనవచ్చు. రోమ్‌లో పోయిన ఈ బిరుదుని మళ్లీ టోక్యోలో గెలుచుకుంది భారతదేశం. దీనిని కాపాడు కోవటం మనకి ఎంతయినా ముఖ్యం.

మన అధికారులు ఎన్నుకున్న జట్టులో ఉండవలసిన పెద్ద ఆటగాళ్లున్నారు. ప్రపంచానికంతా భారత దేశపు హాకీ జట్టే మంచిదనే అభిప్రాయాన్ని వారు అన్ని విధాలా గట్టి పరిచేందుకు సిద్ధంగా ఉన్నారు. అటువంటప్పుడు భారత ప్రభుత్వం వారి ప్రయాణం ఖర్చులని గురించి పేచీ లేవదీసింది. ఇంతకుముందే రయిల్వేబోర్డు ఆ శాఖనుంచి ఎన్నుకోబడిన ఆటగాళ్ల ఖర్చుల విషయంలో కొంత బిగిసింది. డబ్బుకోసం ఇబ్బంది పడి ఆటగాళ్లు ఒలింపిక్స్‌కి వెళ్లలేక పోయారంటే అది మన దురదృష్టం. దీనిని నివారించేందుకు జాతీయ క్రీడా సంస్థలు తగిన కృషి చెయ్యాలి.

ఇంతేకాదు, రాజా భలీంద్రసింగ్ (ఇండియన్ ఒలింపిక్స్ వసోసియేషన్ అధ్యక్షుడు) చెప్పినట్లు ఆటగాళ్ల ఎన్నిక విషయంలో ప్రభుత్వం వారు కలగచేసుకోవటం ఏమాత్రం పనికాదు. ధనసహాయంచేస్తున్నంతమాత్రాన జాతీయ క్రీడా సమితి నిర్ణయాలని పూర్తిగా తోసివేసే హక్కు ప్రభుత్వాధికారులకి ఉండదు. ఆటల వ్యవహారాలలో 'స్పోర్టింగ్' ప్రవర్తించే సహృదయం, విశాల దృక్పథం ప్రభుత్వం వారు అలవరచుకోవాలి. జమాబందీల విషయంలో అప్రమత్తత అవసరమే కాని పిడివాదం, నియంతృత్వం పనికిరావు. ఇప్పుడు ఎన్నో దినుసుల దుబారా ఖర్చులు జరుగుతున్నాయి. హఠాత్తుగా క్రీడా రంగంలో మాత్రం అనవసరమయిన పొదుపు కావాలనటం గర్హనీయం...

— కె. ఎస్. నరసింహన్

హత్యానిపుణులు

(14 వ పేజీ తరువాయి)

బుల్గానిన్, కగనోవిచ్‌లు దోషులని ఒక పెద్దమనిషి ఆరోపించాడు. వారందరూ పింఛన్లు పుచ్చుకుని బతుకుతున్నారు......

కాలువు—పోటు

'తన రాజకీయ నాయకులని రక్షించుకోలేని దేశం మార్గదర్శి ఎలా అవుతుంది?' అని ప్రశ్నవేసింది. 'వార.జెజోమ్' అనే పత్రిక. సోవియట్ పద్ధతి ప్రకారం అధికార పర్గాన్ని విదిరించినవారు 'రాజకీయ నాయకులు' అసలే కాలేరు. అమెరికాలో కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయి — మావో పార్టీలుకూడా! రష్యాలో ఈ రకం ప్రతిపక్ష ధోరణి అసాధ్యం.

ట్రాట్స్కీని బహిష్కరించిన తర్వాత కూడా మెక్సికోకి వెళ్లి హత్యచేశారు. తుపాకి వాడలేదు నిజమే. పొడిచి చంపారు. కాని, తుపాకితో కాల్పులు సోవియట్ అధికారులకి తెలియని సంగతికాదు...

టూకీగా చెప్పాలంటే, విప్లవం (1917)తర్వాత చనిపోయిన 33 పోలిట్ బ్యూరో ప్రెసీడియమ్ సభ్యులలో 11 మంది మాత్రమే సహజంగా మరణించా రన వచ్చు. (ఇందులో మళ్లీ అయిదుగురి చావులు అనుమానాస్పదమయినవి); తక్కిన 22 మందిని హత్యచేశారు, లేదా మరణ శిక్షకి లోనయేట్లు ఏర్పాట్లు చేయించారు. లేదా ఆత్మహత్య చెయించారు!

(శ్రో. ప. శి.)

Editor, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

పుస్తకాలు

ఆధునికాంధ్ర కవిత్వము

రచయిత: డాక్టరు సి. నారాయణరెడ్డి, రాయల్ సైజు 714 పుటలు. వెల రూ 20. ప్రతులకు 'ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, సికింద్రాబాదు' అని వ్రాయాలి.

డాక్టరు నారాయణరెడ్డిగారు సుప్రసిద్ధాంధ్ర విద్వత్కవి విమర్శకులు. ఆయన డాక్టరేటు సంపాదించడానికి తయారు చేసిన థీసీసు ఈ బృహద్గ్రంథం. ఇందులో ఎనిమిది ప్రకరణాలున్నాయి. ప్రతి ప్రకరణమూ ఒక్కొక్క ప్రధాన విషయ ప్రతిపాదనకై ప్రత్యేకించ బడినది. మొదటి ప్రకరణంలో సంప్రదాయ, ప్రయోగాల స్వరూపాలూ, వాటి సమన్వయమూ వివరించబడినవి. రెండవ ప్రకరణంలో కవిత్వాన్ని గురించి సంస్కృత లాక్షణికుల యొక్కయూ, పాశ్చాత్య లాక్షణికుల యొక్కయూ సిద్ధాంతాలను గురించీ, కవిత్వహేతు, ప్రయోజనాలను గురించీ ఉన్నది. తృతీయ ప్రకరణంలో ప్రాచీనాంధ్ర కవిత్వంలోని నవీన రీతులు వివరించబడి ఉన్నవి. నాల్గవ ప్రకరణంలో నవ్య కవిత్వం ఉదయించడానికి హేతువులూ, దాని లక్షణాలూ ముప్పగునవి వివరించబడినవి. అయిదవ ప్రకరణంలో గురజాడ అప్పారావు, రాయప్రోలు సుబ్బారావుల యుగ కర్తృత్వం నిరూపించబడింది. షష్ఠ ప్రకరణం భావ కవిత్వానికి ప్రత్యేకించ బడింది. అందులో దాని శాఖలయిన ప్రణయ కవిత్వ, దేశభక్తి కవిత్వాలను గురించీ, ప్రకృతి, సంఘ సంస్కరణ, భక్తి కవిత్వాలను గురించీ, స్మృతి కావ్యాలను గురించి సమగ్రంగా ఉన్నది. సప్తమ ప్రకరణంలో అభ్యుదయ కవిత్వాన్నిగురించీ చివరి ప్రకరణంలో అతినవ్య కవితా ధోరణులను గురించీ విపులంగా చెప్పబడింది. గ్రంథం చివర అనుబంధాలూ, ముఖ్య పదానుక్రమణికా, గ్రంథ రచనలో ఉపకరించిన పుస్తకాల పటికా చేర్చ బడినవి. ఈ పంయి విషయ సూచికను బట్టే ఇందులోని విషయాలు ఏవో తెలుస్తున్నది. ఇది ప్రధానంగా నవీన కవిత్వ పరిశీలనకు ఉద్దేశించబడినా, యిందులో సమగ్రాంధ్ర కవితా రీతులను గురించీ, సంస్కృతాంధ్ర కవితా పద్ధతులను గురించి కూడ చెప్పబడినది.

సాధారణంగా డాక్టర్ డిగ్రీకి సంబంధించిన పరిశోధన వ్యాసం చిన్నదిగా ఉంటుంది. దాని ఉపయోగం కూడా పరిశోధనలో ఆసక్తిగల కొంత మందికి మాత్రమే! ఇది మాత్రం ఆ పద్ధతిలో కాక అందరికీ ఉపయోగించే రీతిని సమగ్ర కవిత్వ తత్త్వ ప్రతిపాదకమయి ఉన్నది. ఇటి పరిశోధన గ్రంథం సరళమైన గ్రాంథిక భాషలో ఉండడం కూడా ప్రశంసనీయం.

నవ్యకవితా పద్ధతులకు చెందిన భావకవిత్వ అభ్యుదయ కవిత్వ, అతినవ్య, అధివాస్తవిక కవిత్వాలను గురించి చాలా మంది ప్రసంగిస్తారే కాని, వాటి స్వరూపాన్ని ఇదమిత్థమని గ్రహించినవారూ, చెప్పేవారూ చాలా అరుదు. శ్రీ రెడ్డిగారు పరిశీలించి వాటి తత్త్వాన్ని గురించి చక్కని నిర్వచనాలివ్వడం మెచ్చదగింది. భారతీయ కవిత్వ పద్ధతులతో పాటు ప్రపంచంలోని ప్రధాన భాషల కవితా రీతులు కూడా ఇందులో వివరించబడ్డాయి. భావ, నవ్య, అభ్యుదయ కవితలకు పాశ్చాత్య వాఙ్మయం దోహద మిచ్చిందని చక్కగా నిరూపించబడినది. 'ప్రకృతికిన్ భాష్యప్రణేతల్ కవుల్' అయితే నవ్య కవిత్వానికి నారాయణరెడ్డిగారు భాష్యకారులైనారు.

గ్రంథం తప్పులు లేకుండా చాలా జాగ్రత్తగా చక్కగా ముద్రితమైంది. ఆకర్షణీయంగా ఉంది. ఇది పునర్ముద్రణ పొందే అవకాశంవున్నది. అప్పుడు క్రింది విషయాలు కొన్ని గమనించవలసి ఉన్నది.

18 వ పుటలో శాకుంతలంలోని షష్ఠాంకంలో జాలరి చెప్పినదానిలో '...... పశుమారణ కర్మ దారుణోఽ, ప్యనుకంపామృదురేవ బ్రాహ్మణః' అని ఉదాహరించబడింది. శాకుంతలంలో 'శ్రోత్రియః' అనే ఉన్నది. "బ్రాహ్మణః' అని లేదు. యాగ విషయాన్ని గురించి చెప్పినప్పుడు 'శ్రోత్రియః' అని వుండడమే ఉచితం.

58— వ పుటలో భామహుని గురించి చెప్పినపుడు, అతడు చెప్పిన వక్రోక్తిని వివరిస్తూ 'వక్రముగా పలికినప్పుడే ఆనందము కలుగునని వ్యక్తపరిచెను' అని ఉన్నది. వక్రోక్తి అంటే ఆ కాలంలో అతిశయోక్తి. వక్రంగా పలకడమంటే ఉన్నదానికంటె అతిశయంగా చెప్పడం. ఈ సంగతిని వివరించడడం మేలు.

211 వ పుటలో— గురజాడ— అప్పారావుగా బుధశతకం వ్రాసినట్లున్నది. అప్పారావుగారు వ్రాసింది సత్యవ్రతి శతకం. ఒకప్పుడు విజయనగర ప్రభువైన ఆనంద గజపతి మహారాజాగారు 'సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్" అని సభలో సమస్యనిచ్చి, అది చతుర్థ చరణంగా ఉండేటట్లు శతకం వ్రాయాలని విద్వత్కవులనుకోరారు. ఉత్తమ శతకాలకు బహుమానం యివ్వడానికి నిర్ణయించారు. చాలా మంది శతకాలు వ్రాశారు. ఈ విషయం 1964 వ సం. లో ముద్రితమైన 'గజపతి రాజుల తెలుగు సాహిత్య పోషణము'లో తెలుపబడింది. అప్పారావుగారు ప్రయోగించిన 'ఇభపతి' పదానికి 'గజపతి' అనే అర్థం గ్రహించడమే ఉచితం.

235 వ పుటలో నీలగిరి పాటలను గురించిన 'తమ మనస్సుల నాకర్షించిన వూటీపై కృతజ్ఞతతో వ్రాసిన పాటలివి. ప్రయోగ దృష్టితో వ్రాసినవి కావు.' అని వున్నది. అప్పారావుగారు నీలగిరి. పాటలను ఆనంద గజపతి మహారాజాగారి సోదరి అప్పలకొండయాంబ గారి అనుజ్ఞను రచించారు. ఆమె పేరుకూడా మొదటి పాట చివర ఉన్నది. 'చిత్రరుచిని చూడో' అనే పాటలో ఆనంద గజపతి' ప్రభువు పేరు ఉన్నది. ఆ ప్రభువుకే యివి అంకితం.

289 వ పుటలో వత్సల రసాదుల చర్చ ఉన్నది. భక్తి, వాత్సల్యాదులు రతిభేదాలే అనీ, అవి భావాలని జగన్నాథ పండితరాజు "రతిర్దేవాది విషయా వ్యభిచారీ తథాంజితః, భావః ప్రోక్తః" అని చెప్పి కారణాలు వివరించాడు. భావమని పేరున్నంతమాత్రాన తక్కువగా తలచ నక్కరలేదు.

ఎంతో సూక్ష్మంగా పరిశీలిస్తే యిలాంటివి స్వల్పంగా కానవస్తాయి ఇటి ఉద్గ్రంథాన్ని వ్రాయడం ఎంత కష్టమో, ప్రకటించడం అంతకంటె కష్టం! పెద్ద పెద్ద సంస్థల ఆర్థిక సహాయం లేనిదీ సాధారణ స్థితిలో వున్న ఆంధ్రోపన్యాసకుడు ప్రకటించడం అసాధ్యం. దీని ప్రకటనకై సాహిత్య ప్రియులైన ఆంధ్రప్రదేశ మంత్రులలో ముఖ్యులు మిక్కిలి తోడ్పడి, శ్రీ నారాయణ రెడ్డిగారి కృతజ్ఞతకే కాకుండా యావదాంధ్రుల కృతజ్ఞతకూ పాత్రులైనారు.

ఆంధ్ర వాఙ్మయం పైని అభిమానం కల వారందరూ చదవ వలసిన ఆధునిక గ్రంథాలలో, ఇది ముఖ్యమైనది.

—బు. వేం. శ.

కన్నీరు (కవిత)

మూలం: జయశంకర్ ప్రసాద్. అనువాదం: శ్రీ ఇలపావులూరి పాండురంగరావు. పాకెట్ సైజు 80 పేజీలు. ప్రతులకు : దేశి బుక్ డిస్ట్రిబ్యూటర్సు, శరత్ బిల్డింగ్స్, విజయవాడ—2.

హిందీ సాహిత్యానికి యుగ నిర్మాతగా ప్రసిద్ధికెక్కిన ప్రముఖులలో ఒకరు కీ. శే. జయశంకర ప్రసాద్. 'కామాయని' వంటి పద్యకావ్యాలతో, కావ్యాలతో, నాటకాలతో, నవలలతో, కథానికలతో, వ్యాసరాజాలతో హిందీ సాహిత్యానికే గాక విశ్వసాహితికే ఒక నూతన శోభను చేకూర్చారు, ఈ అమరజీవి. అయితే— శ్రీ జయశంకరులను అర్థం చేసుకోవాలంటే మనకు అనువాదాలే ఆధారం.


ఇప్పుడు— ఆ అమరకవి లేఖిని నుంచి వెలువడిన, 'ఆ నూ' అనే ముక్త కావ్యానికి అనువాదం ఈ 'కన్నీరు'.

పరిచయ వాక్యాల్లో అనుకర్త చెప్పినట్లు— భోగము నధిగమించి త్యాగ తపస్సుల నిసర్గ మాధుర్యాన్ని ఆస్వాదించ గలిగినప్పుడే జీవితం జీవిత మనిపించు కుంటుంది. సుఖదుఃఖాలు, వెలుగు నీడలు పరస్పరమూ విరుద్ధమైనవి. అయితే, ఈ జంటలకు సామరస్యం కూర్చటమే మన ధ్యేయం. ఈ ధ్యేయం అందుకోటానికీ, దాన్ని అర్థం చేసుకుందుకీ 'హృదయం', ఆ హృదయం పొందటానికి ఈ 'కన్నీరు' అవసరమని అనుకర్త వూహ.

'కన్నీరు' నించి రెండు బిందువులు—

"ఎండిపోయిన ఏటి యొడ్డున
ధరణి చెప్పిన కరుణ గాథలు
ఆ తటినె లయమగుట గని హృదయే
శ్వరిని సమవించ లేదా!—

'అమూల్లోని అమూల్యమైన విటమినులు ఎందుకో చెప్పగలరా?" అన్నాది బుల్లిపాప.




"ఓ, చెప్పగలం"
అన్నాయి బుల్లి
స్నేహితులు



అమూల్ దుగ్ధాహారము

మీ పాపకు కావలసిన 7 విటమినులు గలవు.




cali-cloth®
కేలి-క్లాత్ ఫుల్ వాయిల్ చీర
అన్ని కేలి-క్లాత్
దుకాణములలోను లభిస్తోంది